
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

★★★★★★

20 అమరావతి కృష్ణా

సోమవారం 21 ఆగస్టు 2017





కీసర వంతెన వద్ద మునేటిలో నీటి ప్రవాహం

దిగువకు కృష్ణమ్మ

మూడు కాల్వలకు 12,300 క్యూసెక్కుల నీరు

- 11 అడుగులకు చేరిన నీటి మట్టం
- మున్నేరు నుంచి బ్యారేజ్‌లోకి 8,300 క్యూసెక్కులు
- మరింత ముమ్మరం కానున్న నాట్లు

కృష్ణమ్మ కదిలొస్తోంది. ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయాలు కళకళలాడుతున్నాయి. వాగులు పొంగి కిందికి ప్రవహిస్తున్నాయి. దీంతో బ్యారేజ్ నీటిమట్టం 11 అడుగులకు చేరింది. మున్నేరు నుంచి 8,300 క్యూసెక్కులు నీరు వస్తుండగా, కీసర వాగు నుంచి మరో 7,500 క్యూసెక్కుల నీరు బ్యారేజ్‌లోకి చేరింది. దీంతో బ్యారేజ్ నుంచి కేఈబీ కాలువ, బందరు కాలువ, రైవస్ కాలువలకు అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నీటితో నాట్లు మరింత ముమ్మరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

8 లో



బ్యారేజి నుంచి కాలువలకు వదిలిన నీరు

రైతు బజారు గుడివాడ

19 లో



అరాచకం

- పాతుకుపోయిన సంఘాలు
- గడువు తీరినా వదలని వైనం
- గుడివాడ రైతుబజారులో కొత్త వారికి నో చాన్స్

గుడివాడ రైతు బజారులో ప్రభుత్వ జీవోలు, ఆదేశాలు ఏమాత్రం పనిచేయడం లేదు. మూడేళ్లకోసారి చేతులు మారాల్సిన స్టాళ్లను ఏళ్ల తరబడి వదలిపెట్టడం లేదు. ఖాళీ చేయాల్సిన కొందరు రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తూ, రౌడీలతో రైతులను, ఎస్టేట్ అధికారులను బెదిరిస్తూ పాతుకుపోయారు. వినియోగదారులకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన రైతు బజార్లలో తిష్ఠవేసిన వీరి అరాచకం అంతా ఇంతా కాదు. వినియోగదారులను సైతం దుర్భాషలాడుతూ దందా చేస్తున్నారు. కొత్తవారి ఉపాధికి అవకాశం ఇవ్వకుండా పాతుకుపోయిన దళారీలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తునికిపాడులో వైద్య శిబిరం

3

అక్కడ స్వైన్ ఫ్లూ.. ఇక్కడ అప్రమత్తం

8

కృష్ణానదిలో స్నానానికి దిగి

విద్యార్థి మృతి



14

మోపిదేవి వార్పు వద్ద కృష్ణానది నుంచి హరిప్రసాద్ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొస్తున్న జాలర్లు

పంట కనుమరుగు

గతంలో తొలకరి జల్లులు పడితే వ్యవసాయం చేయాలన్న ఉత్సాహంతో నాగలి పట్టే రైతన్నలు... ఎటు చూసినా పచ్చని పంట పొలాలు... కళ్లు జిగిల్ మనే వరి కంకులు.. అలాంటిది ఇప్పుడు ఎక్కడా ఆ దృశ్యాలు కనిపించడం లేదు. ఒక వైపు నీటి ఎద్దడి, మరో వైపు పెరిగిన ఖర్చులతో నష్టాల ఊబిలోకి నెడుతున్న వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపడం లేదు. తులమో... ఫలామో చేతికి వస్తుందన్న ఆశతో చేపల చెరువులకే మొగ్గు చూపుతున్నారు. దీనితో గ్రామాలకు గ్రామాలే చేపల చెరువులుగా మారిపోతున్నాయి.

- కైకలూరు మండలంలో తగ్గిన సాగు
- గతంలో 25 వేల ఎకరాల్లో వరి
- మూడు వేల ఎకరాలకు పరిమితం
- చెరువుల తవ్వకానికి మొగ్గు
- రైతుకు ప్రోత్సాహం అవసరం

19 లో



కైకలూరు మండలంలో చేపల చెరువుల తవ్వకాలు

'సీపీఎస్' వద్దు

- కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్
- సెప్టెంబరు 1న విజయవాడలో భారీ ర్యాలీ

కంచికచర్ల : కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్)ను ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటో తేదీన విజయవాడలో మిలీనియం మార్చ్ పేరుతో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి. సీపీఎస్ వల్ల తాము తీవ్రంగా నష్టపోతామని ఉద్యోగులు వాపోతున్నారు. పాత విధానంలో 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి రిటైరు అయిన తర్వాత, ఆ సమయంలో పొందే జీతంలో సగం మొత్తం ప్రతినెలా పెన్షన్‌గా అందిస్తారు. 33 సంవత్సరాల లోపు రిటైరు అయిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ నిర్ధారించేవారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ప్రకటించే కరువుభత్యం (డీఏ) పెన్షన్‌కు కలుస్తుంది. రెగ్యులర్ ఉద్యోగికి వర్తించే పీఆర్‌సీ, హెల్త్‌కార్డులు, ఇతరత్రా అన్ని సదుపాయాలు పెన్షనర్లకు కూడా వర్తిస్తాయి. 2004 జనవరి ఒకటి నుంచి కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షన్ విధానం సీపీఎస్ పేరుతో అమల్లోకి వచ్చింది. అదే ఏడాది సెప్టెంబర్ ఒకటి నుంచి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయ ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందుతున్న ఉద్యోగులు, అటామనస్ పరిధిలోని ఉద్యోగులకు ఈ సీపీఎస్‌ను వర్తింప చేశారు. 2004 సెప్టెంబర్ ముందు సర్వీసులో చేరిన వారికి పాత పెన్షన్ విధానం కొనసాగుతుంది. వీరికి ప్రతి నెల పెన్షన్ వస్తుంది. 2004 సెప్టెంబర్ తర్వాత నియామకం పొందిన వారికి సీపీఎస్ వర్తిస్తుంది. వీరికి రిటైరు సమయంలో పెద్ద మొత్తంలో సొమ్ము వస్తుంది తప్పితే ప్రతి నెల పెన్షన్ రాదు.

సీపీఎస్‌లో చేరిన ఉద్యోగులు ప్రతి నెలా తమ మూలవేతనం, కరవుభత్యంలో 10 శాతం సీపీఎస్ చందాగా చెల్లించాలి. దీనికి అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా జమ చేస్తుంది. చందాదారులుగా చేరిన ప్రతి ఉద్యోగికి పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్ కేటాయిస్తారు. ఈ పథకానికి సంబంధించిన రికార్డులను నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ నిర్వహిస్తున్నది. కూడబెట్టిన సొమ్ములో 60 శాతాన్ని రిటైరుమెంట్ సమయంలో చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ప్రతి నెల పెన్షన్ కోసం వివిధ సంస్థల్లో పెట్టుబడి పెడతారు. నెల నెలా కొంత మొత్తం అందచేస్తారు. ఈ విధానాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కొద్ది నెలలుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించటం లేదు. ఈ నేపథ్యంలో వచ్చే నెల ఒకటో తేదీన విజయవాడ మిలీనియం మార్చ్ పేరుతో భారీ ర్యాలీకి ఉద్యోగసంఘాలు పిలుపునిచ్చాయి. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వీఆర్‌ఓల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాటకొండ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెబాట

- ఉద్యోగుల సమస్యలు, ఖాతాదారుల ప్రయోజనాలు పరిరక్షించాలని 17 డిమాండ్లు
- 22న అన్ని బ్యాంకులు మూత
- ఐసీఐసీఐ, కోటక్ మహీంద్ర బ్యాంకులు సమ్మెకు దూరం

● ఉద్యోగ పర్వం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
బ్యాంకు ఉద్యోగులు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోరుతూ, ఖాతాదారుల ప్రయోజనాలను కూడా కాపాడాలని డిమాండ్ చేస్తూ 22 వతేదీన బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలోని దాదాపు అన్ని సంఘాలు సమ్మెకు మద్దతు ఇచ్చాయి, దేశవ్యాప్తంగా ఒక మిలియన్ ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొంటున్నారు. కోటక్ మహీంద్ర, ఐసీఐసీఐ బ్యాంక్‌లు మినహా మిగిలిన అన్ని బ్యాంకుల శాఖలు మూత పడతాయని యూనియన్ నాయకులు చెబుతున్నారు. కృష్ణాజిల్లాలో దాదాపు 5000 మంది బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సహా అన్ని బ్యాంకుల శాఖల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారు. ఇప్పటికే సమ్మె జయప్రదం కావడం కోసం సన్నాహక సమావేశాలు, భోజన విరామ సమయం ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి.

సాధారణంగా బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటారు. కానీ ఈసారి ఖాతాదారుల ప్రయోజనాలను కాపాడాలని, ఇటీవల పెంచిన సర్వీస్ చార్జీలను తగ్గించాలన్న డిమాండ్‌ను కూడా పెట్టారు. ప్రధానంగా కార్పొరేట్ వర్గాలకు చెందిన నాన్ పర్ పార్మింగ్ ఎసెట్స్ (ఎన్‌పీఏ)లను రద్దు చేయడంపై బ్యాంకు ఉద్యోగ సంఘాలు విరుచుకుపడుతున్నాయి. ఇది చాలా దారుణమని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఒక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ గ్రూపు బ్రాంచ్‌లు అన్నింటా కలిపి ఐదు సంవత్సరాల కాలంలో రూ.93,041 కోట్ల మేరకు రైటాఫ్ చేశారని మండి పడుతున్నాయి. మరోవైపు జీఎస్టీ పేరుతో అదనంగా బ్యాంకులు ఇటీవల ఖాతాదారుల నుంచి సేవల పన్నులు అదనంగా వసూలు చేయడం, స్టేట్‌బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఇటీవల పొదుపుఖాతాలపై వడ్డీని తగ్గించడాన్ని కూడా ఉద్యోగవర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. వడ్డీలను తగ్గించడం ద్వారా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక్కదానికే ఏడాదికి 4,400 కోట్లు ఆదాయం వస్తుందని, ఆ బ్యాంక్ నివేదికే తెలియచేస్తున్నదని చెబుతున్నారు. బడా కార్పొరేట్ శక్తులకు చెందిన ఎన్‌పీఏలను రైటాఫ్ చేయడం ఏమిటి? పొదుపు ఖాతాలపై వడ్డీని తగ్గించడం ద్వారా ఎన్‌పీఏల ద్వారా నష్టపోయిన సొమ్మును భర్తీ చేసుకోవడానికి ప్రయత్నించడం ఏమటని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కావాలని బ్యాంకు రుణాలు ఎగ్గొట్టేవారిపై (విల్‌ఫుల్ డిఫాల్టర్లు) కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాంటి సమస్యలతో పాటు మొత్తం 17 డిమాండ్లతో 22న బ్యాంక్‌ల సమ్మె జరుగుతోంది. బ్యాంకుల సమ్మె కారణంగా ఒక్కరోజులోనే కృష్ణాజిల్లాలో దాదాపు 200 నుంచి 250 కోట్ల లావాదేవీలు నిలిచిపోతాయని అంచనా..పైగా రైతుల రుణాలకు ఆటంకం కలిగే అవకాశం కూడా ఉంది.

సమ్మెకు మద్దతు ఇస్తున్న సంఘాలు

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సమ్మె జయప్రదం చేయడానికి ఇప్పటికే అన్ని సన్నాహాలు చేసింది. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు అందరూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెలో పాల్గొంటున్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్ల కాన్ఫడరేషన్, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ నేషన్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్, నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్, ఇండియన్ నేషన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ తదితర సంఘాలు సమ్మెకు మద్దతు పలుకుతున్నాయి



డిమాండ్లు ఇవీ..


- పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌లను ప్రైవేటీకరించొద్దు
- కన్సాలిడేషన్, మెర్జర్ల వంటి ప్రక్రియలను నిలుపుదల చేయాలి
- కార్పొరేట్ నాన్‌ఫర్‌పార్మింగ్ ఎసెట్లను రద్దు చేయకూడదు
- విల్‌ఫుల్ డిఫాల్టర్లను క్రిమినల్ అఫెన్సుగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- ఎన్‌పీఏల రికవరీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులను అమలు చేయాలి
- బ్యాడ్ లోన్ల విషయంలో టాప్ మేనేజ్‌మెంట్, సంబంధిత ఎగ్జిక్యూటివ్ అధికారులను బాధ్యులుగా చేయాలి
- ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలి
- జీఎస్టీ పేరుతో సర్వీస్ చార్జీలను వసూలు చేయడాన్ని ఉపసంహరించాలి
- డిమానిటైజేషన్, గవర్నమెంట్ స్కీమ్‌ల కోసం బ్యాంకు వ్యయం చేసిన డబ్బును ప్రభుత్వం రీ యింబర్స్‌మెంట్ చేయాలి.
- ఆర్‌బీఐ, సెంట్రల్ గవర్నమెంట్ తరహాలో బ్యాంక్ ఉద్యోగులకు కూడా పెన్షన్ అమలు చేయాలి.
- అన్ని కేడర్లలో ఖాళాలను భర్తీ చేయాలి. కారుణ్యనియమకాలను చేపట్టాలి.
- గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తి వేయాలి

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...
ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.
కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.
ఆర్జితం : అక్టోబర్ 20వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను సోమవారంజారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.
గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.
● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

వైద్య సేవలు ముమ్మరం

- మహిళ మృతితో అధికారుల్లో కదలిక
- 195 మందికి వైద్య పరీక్షలు
- ఎన్‌ఎస్1 పాజిటివ్ కేసులు ఐదు నమోదు
- అందుబాటులో అంబులెన్స్, ఏడుగురి తరలింపు

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకలో ఆదివారం వైద్య సేవలను ముమ్మరం చేశారు. శనివారం పాముల నాగరత్నం(56) మృతితో జ్వరం బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. తహసీల్దార్ జి. భద్రు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సీతమ్మ, జిల్లా మలేరియా ఆఫీసర్ ఆదినారాయణ, ఈవోపీఆర్డీ అరుణ కుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుబ్బారావు, కార్యదర్శి అశోక్, ఇతర అధికారులు తరలి వచ్చి రోగులకు వైద్య సేవల కోసం చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు ప్రక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోను, బయట షామియానా కింద రోగులకు చికిత్సలు అందించారు. నీరసించిపోయిన బాధితులకు సెలైన్ ఎక్కించేందుకు ఇళ్ళవద్ద మంచాలు, బల్లలను తీసుకు వచ్చి ఏర్పాట్లు చేశారు. ఒకవైపు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ గోపాలనాయక్, డాక్టర్ విజయరత్నకుమార్, మరొకవైపు ఎన్‌టిఆర్ ట్రస్టు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజి డాక్టర్ సిద్దేశ్వరి, విజయ ఎమర్జెన్సీ ఆస్పత్రి డాక్టర్ రాజేష్, ఉయ్యూరు డాక్టర్ కలమ్‌రాజ్, చల్లపల్లి డాక్టర్ జంపాన జయప్రసాద్, చిన ఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి డాక్టర్ మరీదు కల్పసాయి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత మూడు రోజులతో పోలిస్తే ఆదివారం జ్వరాలు పడగ విప్పటంతో రోగులు బారులు తీరారు. ప్రతి ఇంటినుంచి జ్వరం బాధితులు వచ్చి వైద్య సేవలు పొందారు. మొత్తం 195 మంది జ్వరాలు, ఒళ్లు నొప్పులు, ఇతర బాధలతో వచ్చి చికిత్స పొందారని డాక్టర్ గోపాల నాయక్ చెప్పారు. జ్వరాలు సోకిన వారు నడవలేనంతగా నీరసించిపోవటంతో ఇతరుల సహాయంతో చికిత్స పొందేందుకు రావలసి వచ్చింది. ప్రత్యేక వైద్య శిబిరంలోనే రక్త పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ పరీక్షలు చేయగా ఐదుగురికి ఎన్‌ఎస్1 పాజిటివ్ వచ్చిందని నాయక్ తెలిపారు.



షామియానా కింద మంచాలపై చికిత్స పొందుతున్న రోగులు

ఏడుగురి రోగుల తరలింపు

సీరియస్‌గా ఉన్న ఏడుగురిని విజయవాడ, ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రులకు తరలించారు. 108 అంబులెన్స్‌లో ఎన్‌ఎస్1 పాజిటీవ్ తేలిన నలుగురిని విజయవాడ, మరో ముగ్గురిని ఉయ్యూరు పంపించామని డాక్టర్ నాయక్ తెలిపారు. అక్కడ ఇంకా మెరుగైన చికిత్స అందిస్తారని చెప్పారు.

ఎమ్మెల్యే కల్పన పరామర్శ

పాములలంకలో జ్వరం బాధితులను ఆదివారం ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పరామర్శించారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ధైర్యం చెప్పారు. డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం ఇక్కడే అందించేందుకు చర్యలు తీసుకోవటంలో వెనుకాడవద్దని సూచించారు. భయపడవద్దన్నారు. డాక్టర్లు సూచించినట్టుగా ఎక్కువగా మంచినీరు, పండ్లరసాలు తాగితే జ్వరం బాధల నుంచి కోలుకుంటారని అన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉపాధి హామి మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, సర్పంచ్ పాముల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు మూడే శివశంకర్, నాయకులు బండి శ్రీమన్నారాయణ, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు ఉన్నారు.



జ్వరం బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కల్పన





చికిత్స పొందుతున్న రోగులు



మందులు తీసుకుంటున్న బంధువులు

తునికిపాడు పంచాయతీ కార్యాలయంలో

ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఆషా, తదితరులు

తునికిపాడు - గంపలగూడెం: తునికి పాడు గ్రామంలో విషజ్వరాలు విజృంభించడంతో ఉటుకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో తునికిపాడు పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఉటుకూరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది గ్రామంలో గల 670 ఇళ్లకు వెళ్లి వాకబుచేసి, 101 మంది జ్వరపీడితులుగా గుర్తించి వారికి వైద్యసేవలు అందిస్తున్నారు. 11 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఈనెల 22 వరకు కొనసాగించనున్నారు. ఈనెల 21న టాటా ట్రస్టు నిర్వాహకులు గ్రామంలో సర్వే నిర్వహించి అవసరమైన రోగులకు వైద్యసహాయం అందించనున్నారు. తునికిపాడు గ్రామపంచాయతీ, ఉటుకూరు పీహెచ్‌సీ సంయుక్తంగా గ్రామంలోని వాటర్‌ట్యాంక్‌లు క్లోరినేషన్ గావించి మురికికాల్వలు, బురదగుంటలపై మలాథీన్, ఎసిఫేట్‌లతో స్ప్రే చేయించి బ్లీచింగ్ చల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గత 20 రోజులుగా విషజ్వరాలు ఎదుర్కొంటున్న తునికిపాడు గ్రామస్తులు ఇప్పటికే సమీపంలో గల మధిర పట్టణంలోని వివిధప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్నారు.

నాయకుల పరామర్శ

సీపీఎం నాయకులు గువ్వల సీతారామిరెడ్డి, మల్లవరపు కుటుంబరావు తునికిపాడు దళితవాడలో జ్వర బాధితులను పరామర్శించి వైద్యసహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆషా వైద్యశిబిరాన్ని పరిశీలించి జ్వరపీడితులను ప్రశ్నించారు. బాధితులకు వైద్యసహాయం ఏర్పాటుపై పంచాయతీ కార్యాలయం వైద్యశిబిరంలో తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు, ఎంపీపీ కోటగిరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు, ఎన్‌ఎస్‌పి ఎడమకాలువ కమిటీ ఛైర్మన్ పుల్లయ్యచౌదరి, మండల టీడీపీ అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, ఉటుకూరు మెడికల్ ఆఫీసర్ వై. పల్లవితో చర్చించారు. వారి వెంట ఎంపీడీఓ కుర్రా ప్రభాకరరావు, సర్పంచ్ చావా కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి నాగమణి, జన్మభూమి కమిటీ సభ్యులు కర్నాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్యసహాయంపై ప్రజాప్రతినిధులకు వివరణ ఇస్తున్న మెడికల్ ఆఫీసర్ పల్లవి

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో...

పాములలంక (తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకలో జ్వర బాధితుల కోసం ఆదివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సిద్ధేశ్వరి, డాక్టర్ రాజేష్, డాక్టర్ కలమ్‌రాజ్, డాక్టర్ జంపాన జయప్రసాద్, డాక్టర్ మరీదు కల్పసాయి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు వందమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. టీడీపీ నాయకుల సహకారంతో హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్టు నుంచి రూ. 50 వేల విలువైన మందులను తీసుకువచ్చి జ్వరాల బాధితులకు అందించామని ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, సర్పంచ్ పాముల శ్రీనివాసరావు తెలిపారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

దండమూడి దంపతులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

గుడివాడ టౌన్: పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందిస్తున్న దండమూడి సీతారామస్వామి-జయలక్ష్మి దంపతులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ అన్నారు. స్థానిక కిన్నెర కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో గన్నవరం వికెఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ కామర్స్ హెడ్ దండమూడి సీతారామస్వామి, ఆయన సతీమణి అఖిల భారతీయ స్త్రీల సమైక్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, రిటైర్డ్ కెటిఆర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, మాంటిస్సోరి మహిళా సంఘం కార్యదర్శి దండమూడి జయలక్ష్మి దంపతులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ లైఫ్ ఎచీవ్‌మెంట్ అవార్డు అప్రూవల్ లెటర్ కమిషనర్ చేతుల మీదుగా నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్య, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో విశేష సేవలు అందించిన దండమూడి దంపతులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అవార్డ్స్ అందించడం అభినందనీయ మన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన ఎన్జీఓ హోమ్‌లో జరిగే కార్య క్రమంలో అవార్డును అందజేస్తామని చెప్పారు. అవార్డు అందుకున్న దండమూడి దంపతులకు సేవా కార్యక్రమాలతో మరింత బాధ్యతలు పెరుగుతాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు గర్వించే విధంగా పలు సేవలందించిన వారికి ఈ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జీవిత సాఫల్య పురస్కారాలు అందజేస్తుందన్నారు. అనంతరం దండమూడి దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, కౌన్సిలర్ పద్మావతి, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దండమూడి దంపతులను సత్కరిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ దింట్యాల పద్మావతి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సిఈవో శ్రీనివాసరెడ్డి తదితరులు

సినిమాలు

చల్లపల్లి: సాగర్: ఆనందో బ్రహ్మ, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 23 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 22న

(ఆగస్టు 21వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

తలగడదీవి రహదారి అధ్వానం

● అడుగడుగునా గోతులమయం ● రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

నాగాయలంక : తలగడదీవి - సొర్లగొంది మధ్యనున్న ప్రధాన రహ దారిని పునర్నిర్మించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. అడుగడుగునా గోతులమయంగా ఉన్న ఈ రోడ్డులో వాహనాలు నడపాలంటే భయమేస్తోందని వాహన దారులు వాపోతున్నారు. మండలంలోని రేమాల వారిపాలెం నుంచి సొర్లగొంది వరకు 12 కిలోమీటర్ల ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. రెండు నెలల క్రితం ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్‌డీఎఫ్ నిధులతో రేమాలవారిపాలెం నుంచి తలగడదీవి వరకు నాలుగు కిలోమీటర్ల పొడవునా రోడ్డును నిర్మించారు. నిధుల కొరతతో మిగిలిన ఎనిమిది కిలోమీటర్ల పొడవు రోడ్డును నిర్మించలేదు. ఈరహదారిపై తలగడ దీవి నుంచి సొర్లగొంది వెళ్ళే వాహనదారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు.

రేమాలవారిపాలెం నుంచి సొర్లగొంది ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సులతో పాటు వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. తలగడదీవి, గణపేశ్వరం, దిండి గ్రామాల మధ్యలో ఉన్న రహదారి కుంగి, పెద్ద పెద్ద గోతులు పడటంతో వాహనదారులకు తీవ్ర ఆటంకంగా మారింది. ఈ వర్షాకాలంలో ఈ రహదారి మరీ అధ్వానంగా మారిందని వారు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఈ రహదారికి నిధులు మంజూరు చేసి పునర్నిర్మించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



తలగడదీవి ప్రధాన రహదారి దుస్థితి

వాహనాలు తరచూ పాడవుతున్నాయి
తానంకి పోతురాజు, ఆటో డ్రైవర్



అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై ఆటోలు వెళ్ళాలంటే తలప్రాణం తోకకు వస్తోంది. గోతులు పడిన ఈ రోడ్డులో వాహనాలు నడపటం వల్ల వాహనాలు తరచూ రిపేరుకు గురవుతున్నాయి. రహదారికి నిధులు మంజూరు చేసి పునర్నిర్మించాలి.

తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలి
తోట శ్రీనివాసరావు, రైతు



ఈ ప్రాంతంలో వ్యవసాయ భూములు ఎక్కువగా ఉన్నాయి. రైతులు వ్యవసాయ పనుల కోసం ఈ ప్రధాన రహదారిపైకి రావాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం
టి.సంగీత, ఆర్అండ్‌బీ ఏఈ

నిధులు లేమితో తలగడదీవి నుంచి సొర్లగొంది వరకు ప్రధాన రహదారిని నిర్మించలేకపోయాం. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యేంత వరకు తాత్కాలిక మరమ్మతుల కోసం ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపాం.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు 23, 24న

నాగాయలంక : మండలంలో పలు కార్పొరేషన్ రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వివిధ సామాజికవర్గాలకు ఈ నెల 23, 24 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంక్ అధికారులు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె. ప్రసాద్ తెలిపారు. కాపులకు 240 యూనిట్లు కేటాయించగా 430 దరఖాస్తులు, ఎస్సీలకు 47 యూనిట్లకు 176 దరఖాస్తులు, ఎస్టీలకు 4 యూనిట్లకు 23, బీసీలకు 95 యూనిట్లకు 1515 దరఖాస్తులు వచ్చాయన్నారు. 23వ తేదీన కాపు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, 24వ తేదీన బీసీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే లబ్ధిదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

సూర్యనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

అవనిగడ్డ రూరల్: మండల పరిధిలోని వేకనూరులో ఉన్న సూర్యనారాయణస్వామికి పలువురు భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. దీవి నరసింహమూర్తి అర్చకత్వంలో స్వామికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త తుంగల వీరవసంతరావు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



డ్రైనేజీ పూడిక తీస్తున్న వార్డు సభ్యురాలు పసుపులేటి ధనలక్ష్మి, స్వచ్ఛ కార్యకర్తలు

వర్షంలోనూ స్వచ్ఛ కార్యకర్తల సేవ

● డ్రైనేజీల్లో పూడికతీత

చల్లపల్లి : స్ఫూర్తివంతమైన స్వచ్ఛ కార్యకర్తల సేవ వర్షంలోనూ కొనసాగుతోంది. ఆదివారం స్వచ్ఛ చల్లపల్లి 1013వ రోజుకు చేరగా, కార్యకర్తలు డ్రైనేజీలు శుభ్రపరిచారు. బందరు రోడ్డు, మసీదు రోడ్డు, రాజ్యలక్ష్మి బజారు డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేశారు. వర్షంలోనూ వెనుకడుగు వేయక 23 మంది స్వచ్ఛ కార్యకర్తలు ఆదివారం సేవల్లో పాల్గొన్నారు. మురుగునీటి పారుదలకు అవరోధంగా ఉన్న వ్యర్థాలను తొలగించి డ్రైనేజీల పూడికతీసి శుభ్రపరిచారు. స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి, వార్డు సభ్యురాలు పసుపులేటి ధనలక్ష్మి, మాలెంపాటి అంజియ్య, సజ్జా ప్రసాద్, డాక్టర్ గోపాలకృష్ణయ్య, రాయపాటి రాధాకృష్ణ, భారతి, మెండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో రక్తమిస్తున్న దాతలు

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

నాగాయలంక : రక్తదాన దాతలు ప్రాణదాతలు కావాలని తహసీల్దార్ ఎస్.నరసింహారావు అన్నారు. ఆదివారం కె.పాలెం ప్రాథమిక పాఠశాలలో మండల ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన తహసీల్దార్ మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ప్రాణపాయ స్థితిలో ఉన్న బాధితులకు కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చునన్నారు. ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ.బి.కోటేశ్వరరావు, సభ్యులు వి.రాధాకృష్ణ, దోనే రాధాకృష్ణ, సబ్బినేని సురేష్, డి.ఎస్.ఎస్.భట్టార్, తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.



మొక్క నాటుతున్న సర్పంచ్ పద్మావతి, డాక్టర్ సాంబశివరావు

మొక్కలు నాటిన మెగా అభిమానులు

చల్లపల్లి : పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మెగా అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చల్లపల్లి చిరంజీవి..పవన్ కళ్యాణ్ యువత ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా ప్రభుత్వ ఆసుపత్రిలో 62 మొక్కలు నాటారు. సర్పంచ్ కట్టా పద్మావతి, పిల్లల వైద్యులు డాక్టర్ సాంబశివరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. రాష్ట్ర చిరంజీవి యువత ప్రతినిధి సోమిశెట్టి శివనాగేశ్వరరావు (శివ), పట్టణ అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాసరావు, ఎం.నాంచారయ్య, జాఫర్, జి.వీరబాబు, ఎన్.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీఉన్నత పాఠశాల స్థలదాత మృతి

అవనిగడ్డ రూరల్ : మండల పరిధిలోని వేకనూరుకు చెందిన విశ్వనాథుని అన్నపూర్ణ (85) ఆదివారం మృతి చెందారు. గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అన్నపూర్ణ ఎంతగానో పాటుపడ్డారు. తమకున్న పొలంలో 50 సెంట్ల భూమి జడ్పీ ఉన్నత పాఠశాల కోసం రాసి ఇచ్చారు. అన్నపూర్ణ మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమెకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.



అన్నపూర్ణ (పాతచిత్రం)

రాజీవ్‌గాంధీకి ఘననివాళి

అవనిగడ్డ : దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు పలువురికి ఆదర్శనీయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మత్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇందిరాచౌక్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేందుకు ధీటుగా తీర్చిదిద్దిన రాజీవ్‌గాంధీ, ఆధునిక భారత నిర్మాతగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో దిండ్ల వీరరాఘవులు, శ్రీమన్నారాయణ, అవనిగడ్డ రజనీకాంత్, సిద్ధినేని గోపిచంద్, నలుకుర్తి బాబు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

భక్తులతో పోటెత్తిన సుబ్బారాయుడి ఆలయం



పుట్టలో పాలుపోస్తున్న భక్తులు

మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రత్యేకత కావటంతో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం బారులుతీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో ఎం.శారదా కుమారి ఆధ్వర్యంలో ఆలయ సహాయకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సాగరసంగమంలో పర్యాటకుల సందడి

హంసలదీవి గ్రామసమీపంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కృష్ణా సాగరసంగమంలో యాత్రికుల సందడి నెలకొంది. సెలవు దినాలు కావటంతో సుదూర ప్రాంతాల నుంచి వివిధ కళాశాలల విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పుణ్యక్షేత్రంలో స్నానాలు ఆచరించి హంసలదీవి గ్రామంలోని వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. - **కోడూరు**



శిథిలావస్థలో పీఏసీఎస్ భవనాలు

- భయాందోళనలో కార్యాలయ సిబ్బంది
- తడిసిన ఎరువే రైతులకు దిక్కు

కోడూరు : మండల పరిధిలోని పీఏసీఎస్ కార్యాలయాల్లో కొన్ని పెచ్చులూడి దర్శనమిస్తున్నాయి. ఏడు పీఏసీఎస్ కార్యాలయాలు ఉండగా, లింగారెడ్డిపాలెం, వి.కొత్తపాలెం, సాలెంపాలెం, బడేవారిపాలెం పీఏసీఎస్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరి ఏ సమయంలో కూలతాయోన్నట్లుగా దర్శనమిస్తున్నాయి. దీనికితోడు పల్లపు ప్రదేశాల్లో ఈ కార్యాలయాలు ఉండటంతో చిన్నపాటి వర్షాలకు కూడా మురుగు నిల్వ ఉండటంతో రైతాంగానికి సబ్సిడీపై అందించే ఎరువులు తడిసిపోతున్నాయి. తప్పనిసరై ఈఎరువునే తీసుకెళ్లి రైతులు తమ భూములకు వినియోగించుకుంటున్నారు. ఈ కార్యాలయాలు 1995వ సంవత్సరంలో నిర్మాణం చేపట్టారు. ఈ కార్యాలయ భవనాలు, గోడౌన్ పెచ్చులూడి పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావటంతో ఈ ఏడాది ప్రభుత్వం అందించే ఎరువులను తడవకుండా సంబంధిత శాఖాధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతాంగం కోరుతుంది. శిథిలావస్థలో వున్న కార్యాలయ, గోడౌన్‌లను తొలగించి నూతన భవనాల నిర్మాణాలు చేపట్టాలని రైతులు, కౌలు రైతులు కోరుతున్నారు.



శ్లాబు పెచ్చులూడిన వి.కొత్తపాలెం పీఏసీఎస్ కార్యాలయం



లింగారెడ్డిపాలెం పీఏసీఎస్ కార్యాలయంలోని దుస్థితి

ఎరువులు తడిసిపోతున్నాయి

సీహెచ్.బాలకృష్ణ, వేణుగోపాలపురం



సాలెంపాలెం గ్రామంలో ఉన్న పీఏసీఎస్ కార్యాలయం శిథిలావస్థకు చేరి రహదారుల కన్నా పల్లపు ప్రాంతంలో ఉంది. ఈ ప్రభావంతో ఎరువులు తడిసి ముద్దవుతున్నాయి. దీని వల్ల రైతులకు నష్టం చేకూరుతుంది.

కార్యాలయం పూర్తిగా శిథిలమైంది

అప్పికట్ల పోతురాజు, నక్కవానిదారి



లింగారెడ్డిపాలెం పీఏసీఎస్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బ్యాంక్ సిబ్బంది అందించే ఎరువులు కూడా నీటిలో తడిసినవే అందిస్తున్నారు. దీంతో నష్టాల బారిన పడుతున్నాం.

పెన్షనర్ల పీఆర్‌సీ, డీఆర్ బకాయిలు విడుదల చేయాలి

అవనిగడ్డ : పెన్షనర్లకు రావాల్సిన 2015 పీఆర్‌సీ బకాయిలు, 2017 డీఆర్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ దివి యూనిట్ డిమాండ్ చేసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశానికి దివి యూనిట్ అధ్యక్షుడు ఎం.రామ కృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2015 పీఆర్‌సీ అగర్వాల్ కమిటీ సిఫార్సు మేరకు పెన్షనర్లకు 70, 75 సంవత్సరాలు నిండిన వారం దరికీ క్వాంటమ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, ఫుల్ పెన్షన్‌ను రిటైర్ అయిన తర్వాత 15 సంవత్స రాలకు కాకుండా 10 సంవత్సరాలకే ఇవ్వాలని, పెన్షనర్స్ అందరికీ ఫెస్టివల్ అడ్వాన్స్‌ను రూ.10 వేలు ఇవ్వాలని, 5 లక్షల వరకు ఆదాయం వచ్చే పెన్షనర్‌కు ఇన్‌కం టాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. దివి యూనిట్‌లో సభ్యత్వం తీసుకున్న వారికి, సభ్యత్వం చేర్పించుటకు సహకరించిన కె.సుధాకర్, అడపా గుర వయ్యలతోపాటు ఇతరులను, అన్నివిధాలుగా దివి యూనిట్‌కు సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా సంఘ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత సంతాప తీర్మానాలను ఆమోదించి ఆర్థిక నివేదికలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు.

నూతన కమిటీ

నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎం.వి.ఎస్.రామకృష్ణ, గౌరవాధ్యక్షుడిగా పి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎస్.ధర్మరాజు, అన్నపూర్ణ, పి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఎం.వి.శ్రీమన్నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.సుధాకర్, సహాయ కార్యదర్శులుగా మత్తి ముక్తేశ్వరరావు, బలే వెంకటస్వామి, యు.జోసఫ్, కోశాధికారిగా ఆర్.నాగేశ్వరరావుతోపాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జి.రామస్వామి, కార్యదర్శి ఎం.ఏ.గఫార్, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బొప్పన వెంకట సుబ్బారావు, ఎం.డి.సిలార్, ఎ.సుబ్రహ్మణ్యం, వి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఘంటసాల : పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘోటకంలో ఉన్న కమ్యూనిటీ హాల్ వద్ద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు సమకూర్చిన నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను 70 మంది విద్యార్థులకు ఎంపీపీ అందె సూర్యభవాని అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘ మండల కో-ఆర్డినేటర్ డి.వి.సుబ్బారావు, సర్పంచ్ కౌతవరపు నాగరత్నం, పోతన వెంకటేశ్వరరావు, అందె జగదీష్, కౌతవరపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



పుష్కరఘాట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సాంబశివారెడ్డి, తహసీల్దార్ నరసింహారావు

ఉత్సవాలకు చలువ పందిరి సిద్ధం

నాగాయలంక : ఈ నెల 25న నాగాయలంకలో ఉన్న ప్రసన్న గణపతి స్వామి ఆలయంలో 60వ వినాయక చవితి వార్షికోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రసన్న గణపతి ఉత్సవాల నిర్వహణకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేస్తున్న విశాలమైన చలువ పందిరి నిర్మాణ పనులు పూర్తయింది. లోపలి భాగంలో డెకరేటింగ్ పనులు, సభావేదిక పనులు మిగిలిఉన్నాయి. వినాయక చవితి దగ్గర పడటంతో పనులను త్వరగా చేసేందుకు ఉత్సవ కమిటీ నిమగ్నమైంది.





వైద్య ఖర్చులకు శ్యామ్‌కిషోర్ సాయం

వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్‌కిషోర్‌నాయుడు ఆర్థిక సాయమందించారు. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి చెందిన కన్నా ప్రమీలకు ఇటీవల పక్షవాతం వచ్చి వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడటంతో ప్రమీల బంధువులు శ్యామ్‌కిషోర్ నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన ఆదివారం ప్రమీల గృహానికి వెళ్లి పరామర్శించి రూ.3 వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కనగాల గంగయ్య, మైనేని శివరామకృష్ణ ప్రసాద్, సర్పంచ్ భార్య చంద్రలంక, సొసైటీ సభ్యులు ఎం.వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. - **అవనిగడ్డ రూరల్**

జలక్రీడల అకాడమీ నిర్మాణానికి స్థల పరిశీలన

నాగాయలంక : కొద్దిరోజుల్లో నాగాయలంకకు తాత్కాలిక జలక్రీడల అకాడమీని స్థాపించి ఒక ఈవెంట్‌ను ప్రారంభిస్తామని కైటింగ్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివారెడ్డి చెప్పారు. ఆదివారం పుష్కరఘాట్ సమీపంలోని జలక్రీడల అకాడమీ నిర్మాణానికి అనువైన 70 సెంట్ల స్థలాన్ని సాంబశివారెడ్డి పరిశీలించారు. జలక్రీడలకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, గ్రామ ప్రముఖులు మండవ బాలవర్ధిరావు తదితరులతో జలక్రీడల స్థాపన గురించి చర్చించారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. పరిహారంపై రైతులు పట్టు పట్టడం.. బృందాలను అడ్డగిస్తుండడంతో అధికార యంత్రాంగం తాత్కాలికంగా సర్వే నిలిపివేసింది. మరోవైపు భూ సేకరణ ఏ చట్టానికి లోబడి చేయాలో స్పష్టత లేకపోవడంతో కేంద్ర నిర్ణయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది.

- నిలిచిన ఎక్స్‌ప్రెస్ వే సర్వే
- బృందాలను అడ్డగిస్తున్న రైతులు
- 91 కిలోమీటర్లలో 34.5 సర్వే పూర్తి
- నష్టపరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరుతోన్న రైతులు
- భూసేకరణకు ఎన్‌హెచ్ చట్టమా... 2013 చట్టమా?
- స్పష్టత కోసం ఎదురు చూస్తున్న జిల్లా యంత్రాంగం

పరిహారంపై పట్టు!

ఆంధ్రజ్యోతి, గుంటూరు: అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో ప్రాథమిక ప్రక్రియ అయిన సర్వే పనులు గుంటూరు జిల్లాలో నిలిచిపోయాయి. సర్వేకు వెళుతున్న బృందాలను రైతులు అడ్డగిస్తూ నష్టపరిహారం తేల్చాల్సిందిగా కోరుతుండటంతో అధికార యంత్రాంగం తాత్కాలికంగా సర్వే నిలిపేసింది. మరోవైపు భూసేకరణ నేషనల్ హైవే యాక్టు ప్రకారం చేపట్టాలా లేక 2013 భూసేకరణ చట్టం కింద సేకరించాలనే దానిపై స్పష్టత లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తోంది. జిల్లాలో సుమారు 91 కిలోమీటర్ల పొడవున ఎక్స్‌ప్రెస్ హైవే కోసం భూములను సేకరించాల్సి ఉండగా ఇప్పటివరకు 34.5 కిలోమీటర్ల పొడవునా సర్వే పూర్తి అయింది. మరో 56 కిలోమీటర్ల మేరకు పెగ్ మార్కింగ్ చేసిన భూములను సర్వే చేయాల్సి ఉంది. ప్రధానంగా ఈ భూములు తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో ఎక్కువగా ఉన్నట్లు సర్వే విభాగం అధికారులు తెలిపారు.

హైవే రూపం ఇదీ..

రాయలసీమ ప్రాంతాన్ని అమరావతి రాజధాని నగరంతో అనుసంధానం చేసేందుకు 598.78 కిలోమీటర్ల పొడవునా నాలుగు, ఆరువరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. ఇందుకోసం రూ.27,635 కోట్ల నిధులు అవసరమౌతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. 120 కిలోమీటర్ల మేరకు వాహనాల వేగాన్ని తట్టుకొనేలా డిజైన్‌లు రూపొందించారు. అనంతపురం నుంచి అమరావతి వరకు నేరుగా ఈ రోడ్డు ఉంటుంది. కర్నూలు, కడప జిల్లాలకు కూడా కనెక్టివిటీని కల్పించేందుకు నాలుగు వరసల రహదారులను నిర్మిస్తారు. గిద్దలూరు వద్ద నుంచి అమరావతి వరకు ఈ రోడ్డు ఆరు వరసలుగా ఉంటుంది. జిల్లాలో నూజెండ్ల, వినుకొండ, చిలకలూరిపేట, నాదెండ్ల, మేడికొండూరు, ఫిరంగిపురం, తాడికొండ, తుళ్లూరు మండలాల మీదగా రోడ్డు నిర్మాణం ఎలైన్‌మెంట్ చేశారు. డిజైన్ ప్రకారం పెగ్ మార్కింగ్ పూర్తి చేసిన రెవెన్యూ శాఖ ఆ వెంటనే భూముల సర్వే ప్రారంభించింది. నూజెండ్ల, వినుకొండ, నాదెండ్ల మండలాల్లో సర్వేని పూర్తి చేశారు. మొత్తం 1,500 ఎకరాల్లో సర్వే జరిగినట్లు జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. సర్వే సమయంలో నష్టపరిహారం గురించి రైతులు ప్రశ్నిస్తోన్నందున తాడికొండ నుంచి చిలకలూరిపేట వరకు సర్వేని నిలిపేశారు.

నష్ట పరిహారంపై ...

ప్రధానంగా తాడికొండ, మేడికొండూరు, ఫిరంగిపురం, చిలకలూరిపేటల్లో భూముల ధరలు అధికంగా ఉన్నాయి. కొన్ని చోట్ల ఎకరం రూ.కోటికి పైగానే ఉన్నది. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం ఎంతో చెప్పాల్సిందిగా ఏ పట్టుబడుతున్నారు. తాడికొండ మండలంలోని అన్ని పార్టీల రైతులు ఏకమై నిరసన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సహజంగా భూముల రిజిస్ట్రేషన్ విలువకు మూడు రెట్లకు తగ్గకుండా నష్టపరిహారం అందుతుంది. అయితే రైతులు రాజధాని ప్యాకేజ్‌ని కోరుతూ ఆందోళనలను నిర్వహిస్తోండటంతో సర్వేని నిలిపేశారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి ఇంకా నోటిఫికేషన్ కూడా రాని కారణంగా ఈ నిర్ణయాన్ని తీసుకొన్నట్లు అధికారులు తెలిపారు. భూములను ఏ చట్టం కింద సేకరించాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. జాతీయ రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేకంగా యాక్టు ఉన్నది. అలానే 2013లో యూపీయే ప్రభుత్వం మరో భూసేకరణ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ రెండింటిలో ఏ చట్టాన్ని అమలు చేయాలో తెలియక కేంద్ర నిర్ణయం కోసం అధికారులు లేఖలు రాశారు. కేంద్రం నుంచి స్పష్టత వచ్చాకే ముందుకు వెళతామని జిల్లా అధికారులు తెలిపారు.

భూ సేకరణ పునరావాస కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ ప్రభుత్వ ఆతిథి గృహ ప్రాంగణంలో ఆదివారం భూ సేకరణ పునరావాస కార్యాలయాన్ని ప్రారంభించారు. కలెక్టర్ లక్ష్మీకాంతం, సంస్థ ప్రిసైడింగ్ అధికారి, రిటైర్డ్ జడ్జి జగన్నాథం, విజయవాడ ఆర్డీవో ఎన్ హరీష్, అర్బన్ తహసీల్దార్ ఆర్.శివరావు, డిప్యూటీ కలెక్టర్ శారద, ఆర్ అండ్ బి ఈఈ ఏఎల్ మాధవస్వరూప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో భూ సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం మేరకు అవార్డులు పాస్ అయిన తరువాత సివిల్ కోర్టులకు అధికారాలు ఉండవని స్పష్టం చేశారు. టైటిల్, పరిహారం చెల్లింపు తదితర విషయాలలో ఏవైనా వివాదాలు ఉన్నట్టయితే వాటిని ఈ కార్యాలయం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవడానికి వీలుంటుందని తెలిపారు. సంస్థ ప్రిసైడింగ్ అధికారి అటు ప్రభుత్వానికి, ఇటు రైతులకు అనుసంధానంగా వ్యవహరిస్తారని, భూములు, భవన యజమానులకు నష్టం వాటిల్లకుండా చట్టం మేరకు తీర్పులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాలలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కొత్త రోడ్ల నిర్మాణం, రహదారుల విస్తరణ ఇంకా పలు పనులను చేపట్టడానికి భూమి అవసరం ఉందని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఈ సంస్థ చక్కటి పరిష్కార వేదికగా నిలుస్తుందని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి చక్కని సూచనలు, సలహాలు కూడా ఇవ్వనున్నారని తెలిపారు.

సకాలంలో గుర్తిస్తే చిన్నపిల్లల్లో గుండెజబ్బుల నివారణ

డాక్టర్ ఎన్.శ్రీనాథ్‌రెడ్డి



ప్రంగిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి



సదస్సుకు హాజరైన చిన్నపిల్లల వైద్య నిపుణులు

విజయవాడ (లబ్బీపేట) : చిన్నపిల్లల్లో గుండె సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ప్రముఖ చిన్నపిల్లల గుండె వైద్య నిపుణుడు ఎన్.శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. డాక్టర్ రమేష్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హోటల్ గేట్‌వేలో ఆదివారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణులతో చిన్న పిల్లల గుండె సమస్యలపై అవగాహన సదస్సు (కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్) జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డితో పాటు కొచ్చికి చెందిన వైద్యులు మహేష్, ఎడ్విన్, ముంబాయికి చెందిన శ్రీనివాస్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు ముందే గుర్తిస్తే ప్రస్తుతం సరికొత్త వైద్య విధానాల ద్వారా పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. భారతదేశంలో లక్షల మంది చిన్నారులు గుండె సమస్యల బారిన పడుతున్నారని ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం పది వేల మంది చిన్నారులు గుండె సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని, వారిలో కేవలం 2500 మందికి మాత్రమే ఆపరేషన్‌లు చేస్తున్నా మిగిలిన వారిని సరైన సమయంలో గుర్తించలేకపోవడం జరుగుతోందన్నారు. చిన్నారుల్లో ఆయాసం, పాలు సరిగ్గా తాగకపోవడం, బరువు పెరగటం, నీలంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. గర్భిణీ సమయంలో స్కానింగ్ పరిక్షల్లో శిశువుకు గుండె సంబంధిత వ్యాధులను కూడా గుర్తిస్తే ముందుగా వైద్యం అందించటం ద్వారా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం రమేష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి నుంచి తమ ఆసుపత్రిలో దాదాపు వెయ్యి వరకు చిన్న పిల్లలకు వివిధ గుండె సమస్యలపై చికిత్స అందించటం జరిగిందని, వీటిలో 80 శాతం కేసులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించినట్టు తెలిపారు. ముందుగానే తల్లిదండ్రులు, డాక్టర్స్ చిన్నారులలో సంభవించే గుండె సమస్యలను గుర్తించినట్లయితే ఎంత క్లిష్టమైన జబ్బునైనా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ సదస్సులో నాలుగు జిల్లాల డాక్టర్లు పాల్గొన్నారు.

సాంకేతికతపై పట్టు తప్పనిసరి

- డాక్టర్ సుబ్బారావు సూచన
- ముగిసిన ఏపీ ఎపికాన్ వార్షిక సదస్సు
- క్విజ్‌లో జీఎంసీకి ద్వితీయ స్థానం
- పోస్టర్ ప్రజెంటేషన్‌లో కేజీహెచ్ విజేత
- వచ్చే ఏడాది కడపలో రాష్ట్ర సదస్సు



బహుమతులు అందజేస్తున్న ప్రొఫెసర్లు సుబ్బారావు, భాస్కరావు, త్రిమూర్తిరావు

గుంటూరు (మెడికల్): వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న నూతన శస్త్రచికిత్స పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య నిపుణులు అవగాహన పెంచుకోవాలని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు సూచించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరుగుతున్న భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సదస్సులో ఆదివారం జరిగిన ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. మూడు రోజుల సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వైద్యనిపుణులు హాజరయ్యారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన సర్జన్లు ఈ సదస్సులో వివరించిన అంశాలు, నేర్పిన శస్త్రచికిత్సలు పీజీ విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలిగిస్తుందని డాక్టర్ సుబ్బారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సదస్సు నిర్వాహణ కమిటీ సభ్యులు డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, డాక్టర్ టి.వాసుకిషోర్, డాక్టర్ అత్తోట సతీష్‌బాబు, డాక్టర్ ఉమాశంకర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గన్నీ భాస్కరరావు తదితరులు ప్రసంగించారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా త్రిమూర్తిరావు..

భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ నూతన అధ్యక్షుడుగా డాక్టర్ ఏ త్రిమూర్తిరావు ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రస్తుత ఏపీ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ జి.భాస్కరరావు పదవీకాలం ముగిసింది. డాక్టర్ కేఆర్‌సీ నాయుడు ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎంపికయ్యారు. భారతీయ శస్త్రచికిత్స వైద్యనిపుణుల సంఘం ఏపీ శాఖ 41వ వార్షిక సదస్సు వచ్చే ఏడాది కడపలో జరుగుతుందని ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సుబ్బారావు ప్రకటించారు.

క్విజ్‌లో జీఎంసీకి ద్వితీయ స్థానం..

పీజీ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) టీమ్స్ విన్నర్స్‌గా నిలిచింది. గుంటూరు వైద్య కళాశాల రన్నర్స్‌గా రెండో స్థానంలో నిలిచింది. పీజీ పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో మొత్తం 80 పేపర్లు రాగా, ఇందులో ఆంధ్ర మెడికల్ కాలేజ్ (విశాఖపట్నం)కు చెందిన డాక్టర్ దీపిక సమర్పించిన పోస్టర్ బెస్ట్ పోస్టర్‌గా ఎంపికైంది. ఎన్నారై మెడికల్ కాలేజీ (గుంటూరు)కు చెందిన పీజీ డాక్టర్ హుస్సేన్ సమర్పించిన పోస్టర్ ద్వితీయ బహుమతికి ఎంపికైంది. వ్యాఘ్రేశ్వరుడు బెస్ట్ పేపర్ అవార్డుకు స్విమ్స్ (తిరుపతి)కి చెందిన డాక్టర్ నితీష్ ఎంపికయ్యారు. ఏఎస్ఐ రాష్ట్ర విభాగంలో ఉత్తమ శాఖగా కర్నూలు ఎంపికైంది. ఆ శాఖ తరపున డాక్టర్ రామ్మోహన్ అవార్డు అందుకున్నారు.

ఆసక్తికరంగా లైవ్ వర్క్‌షాప్..

చివరి రోజు ఆదివారం లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ హైలైట్‌గా నిలిచింది. ప్రభుత్వాస్పత్రిలో నిర్వహించిన పలు శస్త్రచికిత్సలను వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో భారీ స్క్రీన్‌లపై ప్రత్యక్ష ప్రసారం చేశారు. ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్యనిపుణులు.. ఆపరేషన్ చేస్తూనే ఆడిటోరియంలో వాటిని తిలకిస్తూ వైద్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొలిసిస్టెక్టమీ, పాంక్రియాటిక్ సర్జరీ, రొమ్ము కేన్సర్, పైల్స్ ఆపరేషన్, బేరియాట్రిక్ సర్జరీ వంటి పలు రకాల శస్త్రచికిత్సలు నిర్వహించారు. జింకానా ఆడిటోరియంలో డాక్టర్ ఉమాశంకర్ సంధానకర్తగా వ్యవహరించారు. సాంకేతిక సమస్యలతో స్క్రీన్‌పై ఆపరేషన్ దృశ్యాలు కొద్ది సేపు కనిపించకపోవడంతో తిలకిస్తున్న వైద్యులు అసౌకర్యానికి గురయ్యారు.



ఆడిటోరియంలో ఆపరేషన్ ప్రత్యక్ష ప్రసారం

పనిభారం తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీడీ ప్రసాద్

పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్

మంగళగిరి: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులపై పనిభారం తగ్గించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీడీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళగిరిలోని హోటల్ సరిగమలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ప్రసాద్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, బయోమెట్రిక్ విధానం సరికాదని, పలు అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇక నుంచి రాష్ట్ర పంచాయతీలలో కార్యదర్శులుగా పనిచేస్తున్న అన్ని క్యాడర్లు, సంఘాలకు సంబంధించి ఒకే యూనియన్‌గా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కార్యదర్శుల సంఘంగా ఏర్పాటు కావాలని సమావేశంలో నిర్ణయించారు. సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.జనార్ధనరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కే శ్రీనివాసరావు, నేతలు జీటీవీ రమణ, గల్లా అమరేష్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు

- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

గుంటూరు(విద్య): రాష్ట్రంలో పంచాయితీరాజ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా కృషి చేస్తామని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం రెవెన్యూ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెడ్‌ఆఫ్‌ది డిపార్టుమెంట్ పదోన్నతులు, బదిలీలు 121/2 కోటా కింద సబార్డినేట్ ఆఫీసుల నుంచి పదోన్నతులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి హక్కుల కోసం పోరాటాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎ.వెంకటస్వామి(ప్రకాశం), కార్యదర్శిగా ఎస్‌కె నబి అహ్మద్(పశ్చిమగోదావరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె భీమాలింగేశ్వరరావు(కర్నూలు), కె శ్రీనివాసరావు(గుంటూరు) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికను ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఫణివీర్రాజు పర్యవేక్షించారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. సెప్టెంబరు ఒకటిన తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఏపీజే ఏసీ అమరావతి సంఘం నాయకులు జయధీర్, శ్రీరాములు, కేశవనాయుడు, సంగీతరావు, బ్రహ్మయ్య, రమేష్, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అక్షయపాత్ర సేవలు అభినందనీయం

హైదరాబాద్ ఐటీ ఉద్యోగులు

తుళ్లూరు: అక్షయపాత్ర సేవలు ప్రశంసనీయమని హైద్రాబాద్‌కు చెందిన ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకంతో ప్రభుత్వ పాఠశాలలకు, ఎన్టీఆర్ క్యాంటీన్లకు రాజధానిలో ఆహార పదార్థాలను సేవా దృక్పథంతో పంపిణీ చేస్తున్న అక్షయపాత్ర పౌండేషన్ వారిని కొనియాడారు. లింగాయపాలెం చీరల కంపెనీలో ఏర్పాటు చేసిన అక్షయపాత్ర వంటశాలను ఆదివారం వారు సందర్శించారు. అందులో కూరగాయలు కడగటం, కోయటం, పాత్రలు కడగటం వంటి పనులను నిర్వహించారు. అత్యాదునికమైన పద్ధతులు అవలంబిస్తూ ఆహారపదార్థాలు రుచికరంగా వండి అందిస్తున్న అక్షయపాత్రను అభినందించారు. కార్యక్రమంలో అక్షయపాత్ర హైద్రాబాద్ ఈవెంటు కోఆర్డినేటర్ లీలాసుజిత, సెక్రటరీ రాఘవేంద్రరావు, లింగాయాలెం అక్షయపాత్ర కోఆర్డినేటర్ ప్రతీప్, పాల్గొన్నారు.



వంట శాలలో కూరగాయాలు కడుగుతున్న ఐటీ ఉద్యోగులు

ప్రశంసలు అందుకున్న పరిశోధన పత్రం

గుంటూరు (మెడికల్): టైఫాయిడ్ జ్వరాల చికిత్సకు వినియోగించే యాంటీబయోటిక్ మందులు రోగులపై అంతగా ప్రభావం చూపలే కపోతున్నట్లు ఇన్‌ఫెక్షన్స్ వ్యాధుల వైద్య నిపుణులు కే కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. ఆగస్టు 15 నుంచి 17 వరకు మలేషి యా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన అంతర్జాతీయ ఇన్‌ఫెక్షన్ల సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సదస్సులో ఇన్‌ఫెక్షన్లపై తాను చేసిన అధ్యయనంపై పరిశోధన పత్రం ఆయన సమర్పించారు. ఇది వైద్యనిపుణుల ప్రశంసలు అందుకుంది. సదస్సు ముగించుకొని నగరానికి వచ్చిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తన పరిశోధన పత్రం విశేషాలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో నాలుగేళ్ల కిందట 15-20 శాతం వరకు టైఫాయిడ్‌కు యాంటీబయోటిక్ రెస్టిస్టెన్స్ (నిరోధకత) ఉందని, ఇప్పుడు అది 40-50 శాతానికి పెరిగిందని ఆయన చెప్పారు. కొన్నిరకాల యాంటీబయోటిక్ మందుల సంపూర్ణంగా పని చేయకపోవచ్చని తమ విస్తృత పరిశోధనలో తేలిందన్నారు. సరైన పద్ధతిలో వ్యాధి నిర్ధారణ చేయకపోవడం, యాంటీబయోటిక్ నిరోధక శక్తిని అంచనా వేసే ప్రక్రియను సరిగా పాటించకపోవడం కూడా ఇందుకు ముఖ్య కారణమని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆయా ప్రాంతాలకు సంబంధించిన యాంటీ బయోటిక్ మందుల నిరోధకశక్తిని అంచనా వేసే 'యాంటీ బయోగ్రామ్' ప్రక్రియను ప్రారంభించాలని కౌలాలంపూర్ సదస్సు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలకు వ్యాపించే ఇన్‌ఫెక్షన్లకు ఏ మందులు పని చేస్తున్నాయో తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.



డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

అక్కడ స్వైన్ ఫ్లూ.. ఇక్కడ అప్రమత్తం

● హైదరాబాద్‌కు-విజయవాడకు రాకపోకలే కారణం
● గమనిస్తున్నామన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ
● పాముల్లంక, పినికిపాడులలో వైరల్ జ్వరాలు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: హైదరాబాద్‌లో స్వైన్ ఫ్లూ బాధితులు ఎక్కువగా ఉన్నట్టు వస్తున్న సమాచారంతో విజయవాడతోపాటు జిల్లాలో అప్రమత్త మయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కూడా ఆస్పత్రుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తోంది. హైదరాబాద్‌లో గత మూడు వారాలుగా స్వైన్ ఫ్లూ లక్షణాలతో ఆస్పత్రులలో చేరేవారి సంఖ్య పెరుగుతోంది. వీరి నుంచి శాంపిల్స్ సేకరించి లేబొరేటరికీ పంపించారు. ఇంత పెద్ద సంఖ్యలో రోగులు రావడం ఆందోళన కలిగిస్తోందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. స్వైన్ ఫ్లూ గాలి ద్వారా ఇతరులకు సోకుతుంది. హైదరాబాద్- విజయవాడల మధ్య నిత్యం అనేక వేల మంది ప్రయాణిస్తుంటారు. దీంతో స్వైన్ ఫ్లూ ఉన్న వ్యక్తులు దగ్గినా, తుమ్మినా వైరస్ ఎదుటి వారికి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టివిఎస్ఎన్ శాస్త్రి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో స్వైన్‌ఫ్లూ ఎక్కువగా ఉందన్న సమాచారం తమ వద్ద కూడా ఉందని తెలిపారు. అయితే చలి బాగా ఉన్న సమయంలో ఈ వైరస్ బాగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అయినా హైదరాబాద్- విజయవాడల మధ్య రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఎక్కడైనా స్వైన్ ఫ్లూ లక్షణాలతో ఎవరైనా చేరినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఉత్తర్వులు ఇచ్చామని స్పష్టం చేశారు. దగ్గు, జ్వరం, గొంతు నొప్పి, ముద్దుబారిన ముక్కు, ఒళ్ళునొప్పులు, చలి, జ్వరం, వణుకు, తలనొప్పిలతో ఆస్పత్రులకు వచ్చే రోగులను నిశితంగా పరిశీలించాల్సి ఉందని తెలిపారు.

తోట్ల వల్లూరు మండలం పాముల్లంకలో ఎక్కువమందికి జ్వరాలు సోకాయి.



వీరిలో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. గంపలగూడెం వద్ద పినికిపాడులో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. జ్వరాల పరిస్థితిపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.

పీఆర్సీ అరియర్స్ చెల్లించాలి

● యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్

విజయవాడ సెంట్రల్: స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి ఉన్న 10 నెలల పీఆర్సీ ఆరియర్స్ వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు అదనపు పెన్షన్ మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం గవర్నర్‌పేటలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు ఐ. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి.బాబురెడ్డి మాట్లాడుతూ 2018 జూలై నుంచి 11వ పీఆర్సీ అమలు చేయాల్సిన నేపథ్యంలో 10వ పీఆర్సీ అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన జరగనున్న మిలియన్ మార్చ్‌ని జయప్రదం చేయాలని కోరారు. మధ్యంతర కౌన్సిల్ కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు చర్చించి ఆమోదించారు.





యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి. హాజరైన ఉపాధ్యాయులు, సభ్యులు

విద్యా ముసాయిదా చట్టం-2017 వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని, ఎస్‌టీఎఫ్‌ల పిలుపుమేరకు మహిళలు వినియోగించే నాప్‌కిన్స్‌పై వేసిన జీఎస్‌టి పన్ను రద్దు చేయాలని కోరుతూ మహిళలు, బాలికలు ఆగస్టు 31న జిల్లా, డివిజన్ కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని కౌన్సిల్ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వై. శ్రీనివాసరెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు ఎన్.నర్సింహుడు, సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, కోశాధికారి కె. సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్‌కె.సాబ్జీ, జిలానీ, ఎస్. జయప్రభ, గొంటి గిరిధర్, లక్ష్మీరాజా, బి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

‘టికెట్’ పంచాయితీ..!

● ఈవో వర్సెస్ పాలక మండలి ● ముదురుతున్న అభిప్రాయ భేదాలు
● మంత్రి వద్దకు ధరల తగ్గింపు వ్యవహారం ● ప్రతిపాదనను వ్యతికేరిస్తున్న ఈవో
● మంత్రి మాటతో మెట్టు దిగిన అధికారి ● దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శితో నేడు సమావేశం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

దుర్గమ్మ దర్శనానికి అంతరాలయం టికెట్ ధర తగ్గించే విషయంలో పాలకమండలి, ఈవో మధ్య సయోధ్య కుదరక పోవడంతో మంత్రి దేవినేని ఉమా వద్దకు పంచాయితీ చేరింది. మంత్రి కూడా పాలకమండలి నిర్ణయానికే మద్దతు పలకడంతో అధికారి మెట్టు దిగక తప్పలేదు.

దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారిగా సూర్యకుమారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్ణయాలు ఏకపక్షంగా జరిగాయి. ఇటీవలే ప్రభుత్వం పాలక మండలిని నియమించింది. ఇప్పటి వరకు జరిగిన నిర్ణయాలకు, పాలక మండలి ప్రతిపాదనలకు మధ్య ఇప్పుడు సయోధ్య కుదరడం లేదు. ఫలితంగా అటు పాలక మండలి, ఇటు ఈవో మధ్య ఎడబాటు పెరుగుతోంది. చివరికి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముందుకు పంచాయితీ వెళ్లింది. పాలక మండలి ఏర్పడిన తర్వాత ఇటీవలే మొదటి సమావేశం నిర్వహిం చారు. 18 అంశాలతో అజెండా రూపొందించినప్పటికీ సభ్యులు మాత్రం టికెట్ ధరల విషయాన్ని ప్రస్తావించారు. అంతరాలయం దర్శనం టికెట్ ధరను రూ.300ల నుంచి రూ.150లు చేయాలని ప్రతిపాదించారు. దీనికి ఈవో సూర్యకుమారి అనేక కారణాలను వివరించినప్పటికీ వచ్చే సమావేశంలో తీర్మానం చేసి ఇస్తే పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమాధానం పాలక మండలికి రుచించలేదు. పైగా దసరా ఉత్సవాలకు సమయం దగ్గరపడుతోంది. దీనికి పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసినా దాంట్లో ఉత్సవాల నిర్వహణపైనే చర్చించడానికి సమయం సరిపోతుంది. ఫలితంగా టికెట్ ధర తగ్గింపు అంశం కాగితాలకే పరిమిత మయ్యే అవకాశాలు ఉన్నాయి. దసరా ఉత్సవాల నాటికి టికెట్ ధరలను తగ్గించాలన్న ఉద్దేశంతో పాలక మండలి ఉన్నది. ఇప్పటి వరకు ఈవో దీనిపై నిర్ణయం తీసుకోకపోవడంతో పాలక మండలి సభ్యులు ఇక ‘పెద్దల’ దగ్గరే పంచాయితీ పెట్టాలనుకున్నారు. చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, సభ్యులు పద్మాశంకర్, ధర్మారావు, వెలగపూడి శంకర్, ఈవో సూర్యకుమారిలు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వద్దకు వెళ్లారు. మరోమాట లేకుండా నేరుగా అసలు విషయాన్ని చెప్పేశారు. “అంతరాలయం దర్శనం టికెట్ ఇప్పుడు రూ.300 ఉంది. దీనివల్ల ఆలయానికి ఆదాయం తగ్గిపోయింది. భక్తులూ పెద్దగా రావడం లేదు. దీన్ని రూ.150కు తగ్గించాలి” అని పాలక మండలి మంత్రికి చెప్పింది. తాను బాధ్యతలు స్వీకరించక ముందు రూ.500లు ఉండేదని, దాన్ని రూ.300కు తగ్గించానని ఈవో సూర్యకుమారి వివరించారు. అంతా విన్నాక మంత్రి... పాలక మండలి మాటకే మద్దతు పలికారు. సభ్యులు చెప్పినట్టు చేయాలని సూచించారు. దీనిపై ప్రతిపాదనలు ఇస్తే పరిశీలిస్తానని సూర్యకుమారి చెప్పారు. “పరిశీలించడం కాదు. ధరను తగ్గించాల్సిందే” అని ఖరాఖండీగా చెప్పారు.

కొత్త సంస్కృతి ఇప్పుడెందుకు?

దసరా ఉత్సవాలు ముగిసిన తర్వాత భవానీదీక్షల విరమణ జరుగుతుంది. ఈ ఏడాది కొత్తగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహించాలని ఈవో సూర్యకుమారి సంకల్పిస్తున్నారు. దీనిపైనా మంత్రి వద్ద చర్చలు జరిగాయి. భవానీదీక్షలతోపాటు అమ్మవారి ఉత్సవాలను నిర్వహించాలన్నది ఈవో భావన. దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని, అటువంటి ప్రయత్నా లను విరమించుకోవాలని ఉమా సూచించారు. యథావిధిగా భవానీదీక్షల విమరణనే నిర్వహించాలని చెప్పారు.

గోశాలలకు బదులు వసతి ఏర్పాటుచేయాలి

గొల్లపూడి వద్ద సుమారు రూ.7కోట్లతో గోశాలను నిర్మిస్తున్నారు. దీనిపైనా మంత్రి వద్ద స్వల్ప స్థాయిలో చర్చ జరిగింది. “ఇక్కడ గోశాల అవసరమా?” అని ఈవోను ప్రశ్నించారు. దీనికి బదులుగా ఇక్కడ భక్తులకు వసతి సముదాయం నిర్మిస్తే బాగుంటుందని ఉమా, పాలక మండలి సభ్యులు అభిప్రాయపడ్డారు. దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయం గొల్లపూడిలోనే ఉన్నందున, ఈ సముదాయం నిర్మించడమే మేలన్నది వారి భావన. అనంతరం ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం కావడంతో మంత్రి ఉమా ఆయా కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. కొద్దిరోజులపాటు ట్రాఫిక్‌ను మళ్లిస్తే పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని కాంట్రాక్టర్ చెప్పారు. ఈ విషయాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని పశ్చిమ మండల సహాయ కమిషనర్ జి.రామకృష్ణను మంత్రి దేవినేని ఆదేశించారు.

దిగువకు ‘కృష్ణమ్మ’

● మూడు కాలువలకు 12,300 క్యూసెక్కుల నీరు
● 11 అడుగులకు చేరిన నీటిమట్టం
● మున్నేరు నుంచి బ్యారేజ్‌లోకి 8,300 క్యూసెక్కులు
● మరింత ముమ్మరం కానున్న నాట్లు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

కృష్ణమ్మ కదిలొస్తున్నది. ఖరీఫ్‌ను ఆదుకుంటాననంటోంది. ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయాలు కళకళలాడుతున్నాయి. వాగులు పొంగి కిందికి ప్రవహిస్తున్నాయి. దీంతో బ్యారేజ్ నీటిమట్టం 11 అడుగులకు చేరింది. మున్నేరువాగు నుంచి 8,300 క్యూసెక్కులు నీరు వస్తుండగా, కీసర వాగు నుంచి మరో 7,500 క్యూసెక్కుల నీరు బ్యారేజ్‌లోకి చేరింది. ఎగువ వాగుల నుంచి నీరు వస్తుండడంతో ప్రస్తుతానికి పట్టిసీమలో పంపింగ్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. బ్యారేజ్ నుంచి కేఈబీ (కృష్ణా తూర్పు కాలువ)కు 1200, బందరు కాలువకు 1200, రైవస్ కాలువకు 3000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పశ్చిమ కాలువకు మరో 5500 క్యూసెక్కుల నీటిని వదిలారు. తూర్పు డెల్టాలో ఇప్పటి వరకు 6.45లక్షల ఎకరాలు, పశ్చిమలో 2.5లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఎగువ నుంచి నీరు రావడం వల్ల నాట్లు మరింత ముమ్మరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇలా నీరు రావడం రైతులకు ఒక శుభసూచికమని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు నెలఖారు నాటికి మొత్తం నాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు, వ్యవసాయాధికారులకు సూచించారు.

వినాయకుడి పూజ పేరుతో కాలుష్యం చేయొద్దు

● పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: వినాయకుడి పూజ పేరిట కాలుష్య కారకులు కావద్దని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులు, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను ప్రజలు వినియోగించుకుని నీటి వనరులలో కలపవద్దని కాలుష్య నియంత్రణ మండలి సూచనలు చేస్తోంది. ప్లాస్టిక్ కవర్లకు బదులు నార, క్లాత్ సంచీలను వాడాలని సూచిస్తోంది. చవితి పందిర్ల డెకరేషన్, ఇతరత్రా ప్యాకింగ్‌లకు ఉపయోగించే ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని సూచిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ సిమెంట్ కన్నా కూడా ఎక్కువగా సెట్ అవుతుందన్న ఉద్దేశంతో వినాయక విగ్రహాలను వాటితో తయారు చేస్తున్నారు. ఈ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినపుడు అవి కరిగి నీటి కాలుష్యం జరుగుతోంది. ఈ నీటిని వినియోగించిన వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయి. మట్టి వినాయకుడి విగ్రహాలే అన్నిటికి శ్రేష్టమని, వినాయక పందిర్లలో ధ్వనికాలుష్యాన్ని కూడా నివారించాలని సూచిస్తున్నారు.

దేవరపల్లిలో ఇసుక మేటల తొలగింపు అనుమతి రద్దు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: తోట్లవల్లూరు మండలం దేవరపల్లిలో ఇసుక మేటల తొలగింపు అనుమతిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రకటించారు. అక్కడ 3.50 ఎకరాలలో మేటలు తొలగించేందుకు అనుమతులు గతంలో ఇవ్వడమైనదని, అధికారులు విచారణ జరిపి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

గాంధీనగర్ : బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్దత కల్పించాలని బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొప్పవరపు వెంకట బలరామకృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమాన్‌పేటలో మారుతీ ప్రసన్న కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు గతంలో కేటాయించిన రూ.500 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత వలన పేద బ్రాహ్మణులకు అందాల్సిన స హాయం అందడం లేదని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తున్న బ్రాహ్మణ సమాఖ్య సేవలను కార్పొరేషన్ వినియోగించుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్‌లోకి విలీనం చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. తమ సమాఖ్య త్వరలో రాష్ట్ర, జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సమాఖ్య కార్యవర్గ సభ్యులు ఎం.శివకృష్ణప్రసాద్, కె.అజయ్‌కుమార్, జి.శ్రీనివాసరావు, జి.వాసుదేవరావు, శ్రీనివాసశాస్త్రి పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్ర గాండ్ల తెలికుల యువజన సంఘం డిమాండ్



గాండ్ల తెలికుల సామాజిక వర్గ యువజన విభాగం సమావేశంలో సమైక్యతను చాటుతున్న వివిధ జిల్లాల నేతలు

విజయవాడ సెంట్రల్ : గాండ్ల తెలికుల సామాజిక వర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ గాండ్ల వెంకటసుబ్బయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అఖిల గాండ్ల తెలకుల కులస్తుల రాష్ట్ర సమావేశం గవర్నర్‌పేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం జరిగింది. 13 జిల్లాల నుంచి తెలికుల పెద్దలు, యువజన నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గాండ్ల తెలికుల భవిష్యత్తు కార్యాచరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా గాండ్ల తెలికుల కులస్తుల, ఆర్థిక, సామాజిక, రాజకీయస్థితుల్లో మార్పు రాలేదన్నారు. చట్టపరంగా పొందాల్సిన రాయితీలు పొందలేకపోతున్నారని, అందుకు నిరక్షరాస్యతే కారణమన్నారు. 2014 ఎన్నికల్లో గాండ్ల తెలికుల కులస్తులు టీడీపీకి ఓట్లు వేశారని, కానీ ప్రభుత్వం తమపై చిన్నచూపు చూస్తోందన్నారు. సమస్యలు విన్నవించుకునేందుకు ముఖ్యమంత్రి వద్దకు వెళితే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గాండ్ల తెలికులను బీసీ (బి) నుంచి బీసీ (ఏ)లో చేర్చాలని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ ప్రత్యేక వసతి గృహాలు నిర్మించాలని, గ్రామీణ యువతకు రుణసదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న దేవాలయాలకు నూనె సరఫరా చేసే అవకాశం కల్పించాలని కోరారు.

రుద్ర గోపి, ఓరుగొండ సురేష్, ముత్యాలపాటి రాంబాబు, చంద్రశేఖర్, వంశీకృష్ణ, పారేపల్లి రమేష్, గార్లదిన్నె రాజబాబు, జయదేవ్ పాల్గొన్నారు.

అమిత్ షా పర్యటన ఏర్పాట్లకు 12 సబ్ కమిటీలు

అంతర్గత సమావేశంలో బీజేపీ నేతలు



(ఆంధ్రజ్యోతి , విజయవాడ) బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు నగరంలో పర్యటించనున్నారు. సుమారు 12 కార్యక్రమాలలో ఆయన పాల్గొంటునున్నందున 12 కమిటీలను ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన అగ్రనేతల సమావేశంలో ఈ కమిటీలను నియమించారు. ఇవి ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తాయి. జన సమీకరణ, సమావేశ వేదికల నిర్ణయం, అక్కడ ఏర్పాట్లు, షెడ్యూల్ మేరకు సమయానుసారం కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను ఈ కమిటీలు చూసుకుంటాయి. అమిత్‌షా గన్నవరం విమానా శ్రయంలో దిగిన తరువాత విజయవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. గన్నవరం సమీపంలోని ఎస్సీ కాలనీకి వెళ్ళి అక్కడ సహపంక్తి భోజనం చేస్తారు. అక్కడే ఆయన ఒక బూత్ స్థాయి కమిటీతో కూడా ఇంటరాక్ట్ అవనున్నారు. ప్రకాశం బ్యారేజీ అవల కరకట్టపై ఉన్న గోకరాజు గంగరాజు గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు.పదాధికారులు, ఎస్సీ, ఎస్టీలు, వివిధ మోర్చాలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల 25 వతేదీన మరోసారి సమావేశమై అమిత్‌షా పర్యటనకు సంబంధించి తుది నిర్ణయాలు తీసుకోనున్నారు.

కోర్టుల్లో సీసీ కెమెరాలు

● సుప్రీం నిర్ణయం హర్షణీయం ● రికార్డు అయిన ఆడియో, వీడియో ఫుటేజీలను మూడు నెలలు భద్రపరచాలి ● వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగదు ● న్యాయవాదుల హర్షం

కృష్ణలంక : దేశంలోని అన్ని కింది కోర్టులు, ట్రిబ్యునల్స్‌లో సీసీ కెమెరాలను దశలవారీగా అమర్చి కోర్టు ప్రొసీడింగ్స్ ఆడియో, వీడియో రికార్డు అయ్యేటట్లు చూడాలని సుప్రీం ఆదేశాలపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రద్యుమన్ బిషత్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు సందర్భంగా ఈ నెల 14న సుప్రీం కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది. సీసీ కెమెరాల ద్వారా రికార్డు అయిన వీడియో ఫుటేజీలను మూడు నెలల పాటు భద్రపరచాలని, కోర్టు ప్రొసీడింగ్స్ సీసీ కెమెరాలో రికార్డు చేయడం వల్ల జ్యుడీషియల్ అధికారుల వ్యక్తిగత స్వేచ్ఛకు ఎటువంటి భంగం కలగదని సుప్రీం అభిప్రాయపడింది.

కోర్టులపై నమ్మకం పెరుగుతుంది



కోర్టుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ప్రజలకు కోర్టులపై నమ్మకం, విశ్వాసం బలపడుతుంది. విదేశాల్లో కొన్ని సంచలనాత్మక, ముఖ్యమైన కేసుల విచారణలో ప్రత్యక్ష ప్రసారాలకు అనుమతిస్తున్నారని, మనదేశంలో కూడాఅవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత నమ్మకం బలపడుతుంది

బైరా రామకోటేశ్వరరావు, జాయింట్ డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్



పారదర్శకతను పెంచుతుంది



సీసీ టీవీ కెమెరాలు అమర్చడం, దృశ్యాలను, మాటలను కూడా రికార్డు చేయడం న్యాయవ్యవస్థ పారదర్శకతను మరింత పెంచుతుంది. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు న్యాయస్థానాలలోప్రవర్తన ఏ విధంగా వుంటుంది, ఏ భాష ఉపయోగించి ప్రవర్తిస్తున్నారనే విషయం రికార్డు కావడంతో అందరూ వారి వారి ప్రవర్తనను సక్రమమార్గంలో వుంచుకొనేందుకు ఉపయోగపడుతుంది.

సుంకర రాజేంద్రప్రసాద్, బార్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యుడు

పనితీరు పరిశీలనకు దోహదపడుతుంది



కోర్టుల్లో న్యాయవాదులు, కక్షిదారుల పనితీరు పరిశీలనకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతగానో దోహదపడతాయి. సాక్షులను క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నప్పుడు కొన్ని కొన్ని సందర్భాలలో సాక్షి చెప్పిన కచ్చితమైన వాంగ్మూలం నమోదు కావడం లేదు. దీనివల్ల కొన్ని సందర్భాల్లో కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో ఆడియో రికార్డింగ్ కూడా వుండటం వల్ల ఇటువంటి పొరపాట్లను సవరించడానికి, సరిచేసుకోవడానికి అవకాశం వుంటుంది. న్యాయవ్యవస్థ పనితీరు సక్రమంగా వుండేందుకు అవకాశం కలుగుతుంది.

సోము కృష్ణమూర్తి, (బెజవాడ బార్ అధ్యక్షుడు)

మాకు రక్షణ కల్పించండి

● ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నచిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ నిర్వాహకులు

● నిరసనగా ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ నాయకులు

గుణదల : చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని అసోసియేషన్ అధ్యక్షుడు పి.కె.సాంబశివరావు డిమాండ్ చేశారు. కర్నూలులో ఆత్మహత్య చేసుకున్న ఓ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని తల్లిదండ్రులను ఓదార్చేందుకు వెళ్ళిన ఏపీ ప్రైవేట్ పాఠశాలల కార్యదర్శి పుల్లయ్య, కర్నూలు జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలపై ఆదివారం విద్యార్థి సంఘాల నాయకులు దాడికి పాల్పడటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ సర్వసభ్యసమావేశం విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడులోగల వివేకానంద కాన్‌సెప్ట్ స్కూల్‌లో ఆదివారం జరిగింది. సర్వసభ్యసమావేశంలో పాల్గొనేందుకు హాజరైన నాయకులకు కర్నూలులో జరిగిన ఘటన విషయం తెలిసింది. దీంతో ఆగ్రహానికి గురైన అసోసియేషన్ నాయకులంతా నల్లబాడ్జీలు ధరించి జాతీయరహదారిపై ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం తమకు రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పి.కె.సాంబశివరావు మాట్లాడుతూ...ఎంతో ఓర్పుతో పిల్లలకు విద్యను బోధిస్తున్న తమకు ఇటువంటి అనుభవాలు ఎదురైనప్పుడల్లా ఆందోళన చెందాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఎండి హబీబుల్లా, కోశాధికారి బీమిశెట్టి గణేష్‌బాబు, వివేకానంద కాన్సప్ట్ స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణ పాల్గొన్నారు.

అథ్లెటిక్ క్రీడాకారులకు సత్కారం



పతకాలు సాధించిన క్రీడాకారులతో జాయింట్ కమిషనర్ రమణకుమార్, అసోసియేషన్ సభ్యులు

లబ్బీపేట స్పోర్ట్స్ : మలేషియాలో జూలై 22 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులను సత్కరించారు. వీరికి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలోని అసోసియేషన్ హాల్‌లో ఆదివారం అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నగర జాయింట్ పోలీసు కమిషనర్ బి.వి.రమణకుమార్ మాట్లాడుతూ రాష్ట్రం తరఫున అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించటం గర్వకారణమన్నారు. పతకాలు సాధించిన పార్థసారథి (5కె రన్‌లో బంగారం, 1500 మీటర్ల విభాగంలో రజతం), ఎ.వి.సుబ్బలక్ష్మి (400 మీటర్ల విభాగంలో బంగారు పతకం 200 మీటర్ల జావలిన్‌త్రోలో రజతం), పి.వి.పద్మజ (ట్రిపుల్ జంప్ 4 ఇంటూ 400 రిలేలో కాంస్య పతకం), ఎస్‌కె.నబీ (అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో బెస్ట్ ఆల్ రౌండర్, ఫైరింగ్‌లో మొదటి స్థానం) ఘనంగా సన్మానించారు. ఏపీ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వి.రావు, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎస్.ప్రసాద్, సోహైల్‌ఖాన్ సంయుక్త కార్యదర్శులు ఎం.వి.భాస్కరరావు, కె.పి, కార్యనిర్వహణ కార్యదర్శి వి.వ.సుబ్బారావు, అధ్యక్షుడు ముసునూరు రవి తదితరులు పాల్గొన్నారు.

పట్టుకుంటే పంచ్



దాడుల నుంచి తప్పించుకునే క్రమంలో హ్యాండ్‌లాక్ చేయడంపై శిక్షణ ఇస్తున్న నిపుణురాలు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్)

బస్‌స్టాప్‌లో నిలబడితే వెనుక నుంచి వెకిలి చేష్టలు... రోడ్డుపై నడుస్తుంటే మెడలో ఉన్న గొలుసు లాక్కుపోతారు. ప్రేమను తిరస్కరిస్తే దాడులు చేస్తారు ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అమ్మాయి తిరిగొచ్చే వరకు ఇంట్లో వారికి మనస్సు కుదురు ఉండదు. సమాజంలో అమ్మాయిలకు భద్రత ఎంత అంటే.. జవాబు లేని ప్రశ్న. ఆకతాయిలు వెంట పడినా, ప్రేమ అంటూ పిచ్చిపిచ్చి వేషాలు వేసినా, మెడలో బంగారం గొలుసు బాగుందని చేయి వేసినా యువతులు భయంతో కుమిలిపోకుండా, స్వీయరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) అంశాల్లో వారికి శిక్షణ ఇస్తున్నారు. గన్నవరం మండలం చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమాలు ఆదివారం ముగిశాయి. రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కరాటే కోచ్‌లు వి.రవి, ఎన్.లక్ష్మి విద్యార్థినులకు మెళకువలు నేర్పించారు. ముందుగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. వీరితో పాటు పోలీసుశాఖలోని మహిళా సిబ్బందికీ ఈ మెళకువలు నేర్పుతున్నారు. మొత్తం పది అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. వారంతా ఆయా సంస్థల్లో మిగిలిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో నైపుణ్యం సాధించిన పోలీసులు పలు విద్యాసంస్థల్లో అమ్మాయిలకు అవగాహన కల్పిస్తారు. 'హైదరాబాద్‌లో 15లక్షల మంది శిక్షణ ఇచ్చాం. ఆంధ్రప్రదేశంలో రాబోయే రోజుల్లో మొత్తం 15లక్షల మందికి శిక్షణ ఇవ్వాలనుకుంటున్నాం. అని చెప్పారు కోచ్‌లు రవి, లక్ష్మి.

- ● విద్యార్థినులకు స్వీయరక్షణలో శిక్షణ
- ● టెన్ టెక్నిక్స్‌పై అవగాహన
- ● ఆకతాయిలుకు, ఉన్మాదులకు చేత్తో సమాధానం
- ● అన్ని విద్యాసంస్థల్లోనూ శిక్షణ
- ● మహిళా పోలీసులకూ 'స్వీయ' పాఠాలు
- ● తొలివిడతలో ముగిసిన శిక్షణ

హగ్ బ్లాక్ అండ్ రిలీజ్

కొంతమంది అమ్మాయిలను బలవంతంగా కౌగిలించుకుంటారు. ముందుగా వారి చేతుల నుంచి విడుదల కావాలి. తర్వాత జుట్టు పట్టుకుని తల కిందికి వంచి మోకాలితో ముఖంపై తన్నితే అవతలి వ్యక్తి క్షణాల్లో కిందపడతాడు. వెనుక నుంచి వచ్చి అమ్మాయిల్ని చేతులతో బంధించినప్పుడు కింది ఒంగిపోవాలి. తర్వాత అతడి కాళ్లు పట్టుకుని లాగితే కిందపడతాడు.

బ్యాక్ చైన్‌స్నాచింగ్

అమ్మాయిలు నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు వెనుక నుంచి వచ్చి మెడలో గొలుసులు లాక్కుపోతుంటారు కొందరు. మెడపై చేయి పడగానే దాన్ని గట్టిగా లాక్ చేసి, మడత పెడితే గొలుసును వదిలేస్తారు. లేకపోతే బైక్ పైనుంచి కింద పడతారు.



స్వీయరక్షణ శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు

ఫ్రంట్ చైన్‌స్నాచింగ్

ముందు నుంచి గొలుసులను లాక్కుపోయే ప్రయత్నం చేస్తే స్నాచర్ మడమ చేతిని గట్టిగా పట్టుకుని మెలి తిప్పి, మోచేయితో కొడితే దిమ్మ తిరిగిపోతోంది.

నైఫ్ ఎటాక్

కత్తి, చాకులతో అమ్మాయిలపై ఎవరైనా దాడులు చేసేందుకు వస్తే ముందుగా అవతలి వ్యక్తి చేతులను బ్లాక్ చేస్తే ఆయుధాన్ని వదిలేస్తారు.

నెక్ టైట్

కొంతమంది ఆయుధాలతో కాకుండా చేతులతో పీక నొక్కి చంపడానికి ప్రయత్నిస్తారు. ఆ సమయంలో చేతులు లాక్ చేసి, మోచేయితో పంచ్ కొట్టాలి

కిడ్నాప్ చేసేటప్పుడు

కిడ్నాపర్లు చేతులతో నోరు మూసిన వెంటనే బొటన వేలిని వేరిచేస్తే చేతులు తీసేస్తారు. వెంటనే ఆ చేతులను గట్టిగా పట్టుకుని మోచేయితో బలంగా కొట్టాలి.

కత్తితో ఛాతీపై దాడికి ప్రయత్నిస్తే..

కత్తులతో ఎదురుగా వచ్చి ఛాతీపై పొడుస్తారు కొందరు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు అమ్మాయిలు వాళ్ల చేతులను బంధించి మడమ వద్ద ఉండే నరాలను రెండు వేళ్లతో బలంగా నొక్కాలి. దీంతో ఆయుధాన్ని కింద పడేస్తారు.

ఈ శిక్షణ మాకొక ఆయుధం



అమ్మాయిలకు స్వీయరక్షణ మంచి ఆయుధం. మొత్తం పది అంశాల్లో శిక్షణ ఇచ్చారు. వాటిలో నాలుగైదు టిప్స్ మాకు ఎంతో ఉపయోగం. వీటిని కాలేజీలో మిగిలిన విద్యార్థినులకు శిక్షణ ఇస్తాం. దాడులు, కిడ్నాప్‌ల నుంచి ఎలా తప్పించుకోవాలో మాకు ఒక అవగాహన వచ్చింది.

- వై.మధువినిత, మారిస్‌స్టెల్లా కళాశాల

ఈ శిక్షణ చాలా అవసరం



ఈ శిక్షణ తీసుకున్న తర్వాత నాలో ధైర్యం పెరిగింది. ఆకతాయియిలు వెంటపడినా, దాడులు చేయడానికి ప్రయత్నించినా ఎలా గుణపాఠం చెప్పాలో తెలుసుకున్నాను. అమ్మాయిలు ఎదురుతిరగడం మొదలుపెడితే ఆకతాయి కన్నెత్తి చూడడానికి భయపడతాడు.

-: కె.సాయినాథలక్ష్మి, నర్సింగ్ విద్యార్థిని, గుంటూరు

ఆకతాయిలతో ఇబ్బంది పడ్డాను



నేను ఆకతాయిలతో ఇబ్బంది పడ్డాను. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తి వెళ్లాను. క్యూలో మావాళ్ల నుంచి వేరైపోయాను. నేను ఒక్క దాన్నే వేరుగా లైన్‌లో ఉన్నాను. ఆ సమయంలో ఉత్తరాది యువకులు అయిదు గురు నాపట్ల చాలా దారుణంగా వ్యవహరించారు. అప్పుడు ఏం చేయాలో నాకు తెలియదు.

- జాస్మిని, సెయింట్ జాన్సన్స్ దంతవైద్య కళాశాల

సకల శుభాలకు నవ గణపతుల పూజ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)


దేవతాపూజలో తొలిపూజ అందుకునేది గణనాథుడే. ఆయనను చిత్రకారులు, శిల్పులు ఎన్ని రకాలుగా రూపొందిస్తారో లెక్కగట్టలేం. గణనాయకుడు భాద్రపద శుద్ధ చవితి నాడు జన్మించినందున ఆ రోజున ఆబాల గోపాలం ఆయనకు పూజలు చేస్తుంటారు. వినాయక చవితి తరువాత వరుసగా అన్ని పండుగలూ వస్తాయి. సాధారణ పూజల్లో కూడా ముందుగా అవిఘ్నాలు కలగకుండా గణపతిని పూజించడం సంప్రదాయం. ప్రత్యేకించి కొందరు నవ విధ గణపతులను ఆరాధిస్తారు. ఇది మంచిదని కొందరి విశ్వాసం.

● ఊర్ధ్వగణపతి



ఈయన శరీరం బంగారు వర్ణంతో ఉంటుంది. ఊర్ధ్వ గణపతికి ఎడమవైపు తొడపైన శక్తిని కూర్చుని ఉంటుంది. ఈయనకు ఎనిమిది చేతులు ఉంటాయి. ఈయనను పూజించడం వల్ల తెలియక చేసిన పాపాలు పోతాయని నమ్మిక.

● నృత్యగణపతి



ఈయన వర్ణం కూడా బంగారమే. ఎడమకాలు వంగి ఉండడం వల్ల నాట్య గణపతి అంటారు. ఈయనకు నాలుగు చేతులు. ఈయనను పూజించడం వల్ల సంతృప్తితో పాటు మనస్సు శాంతిగా ఉంటుందని నమ్మిక.

● విజయ గణపతి




ఈయన శరీరం ఎర్రని కాంతితో ఉంటుంది. మూషిక వాహనుడు. ఈయనకు నాలుగు చేతులు, విజయ గణపతిని పూజిస్తే వృత్తి, విద్య, ఉద్యోగం, వ్యాపారం అన్నింటా విజయం ప్రాప్తిస్తుందని నమ్మిక.

● మహాగణపతి



ఈయన శరీరం కూడా ఎర్రని కాంతితో ఉంటుంది, ఎడమ తొడపై శక్తి ఉంటుంది. మూడు కన్నులు ఉంటాయి, తలపై నెలవంక ఉంటుంది. ఈయనను పూజించడం వల్ల శని ప్రభావం తగ్గుతుందని, ఆటంకాలు తొలగుతాయని నమ్మిక.

● హేరంబ గణపతి



ఈయన శరీరం తెల్లగా ఉంటుంది. సింహ వాహనం. పంచముఖుడు. పది చేతులు ఉంటాయి. ఈయనను పూజించడం వల్ల ప్రయాణాలలో ప్రమాదాలు కలగవని నమ్మిక.

● క్షిప్ర గణపతి




ఈయన శరీరం మందార పుష్పం రంగులో ఉంటుంది. ఆరుచేతులు ఉంటాయి. తొండంలో రత్నఖచిత కలశం కూడా ఉంటుంది. ఈయనను పూజించడం వల్ల కోరిన కోరికలు నెరువేరుతాయని నమ్మిక.

● సిద్ధగణపతి



బంగారు రంగు వర్ణం కలిగి ఉంటాడు. నాలుగు చేతులు ఉంటాయి. ఈయనను ఆరాధించడం వల్ల మంత్ర సిద్ధి విద్యాబుద్ధి కలుగుతాయని నమ్మిక.

● ఉచ్ఛిష్ట గణపతి



నల్లని శరీరంతో ఉంటాడు. నాలుగు చేతులుంటాయి. ఈయనను పూజించడం వల్ల వ్యాపారంలో ఎదురయ్యే నష్టాలు పోతాయని నమ్మిక.

● ద్విజ గణపతి..



తెల్లని శరీర కాంతితో ఉంటాడు. నాలుగు చేతులతో ఉంటాడు. ఈయనను పూజించడం వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందని నమ్మిక. చదువులో ప్రతిభా పాటవాలు చూపిస్తారట..



బందరు హుస్సేన్‌పాలెంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు

తరతరాలుగా...

● వినాయక విగ్రహాల తయారీ ● వృత్తి వీడని మొవ్వ, శ్రీకాకుళపు, నిమ్మలూరు వంశస్థులు
● వలందపాలెం ప్రసిద్ధి ● మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ● భక్తుల అభిరుచి మేరకే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్

మచిలీపట్నం-కల్చరల్ : జిల్లాలో వినాయక విగ్రహాల తయారీకి ప్రసిద్ధి జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని వలందపాలెం. నాలుగు తరాలుగా ఇక్కడ వినాయక ప్రతిమలు తయారు చేస్తున్నారు. ఒకప్పుడు మట్టి వినాయక విగ్రహాలకు పేరు ప్రఖ్యాతులు పొందిన ఈ ప్రాంతం ఇప్పుడు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు కూడలి అయింది. శతాబ్దం పైగా మొవ్వ, శ్రీకాకుళపు, నిమ్మలూరు ఇంటిపేర్లు ఉన్న కళాకారుల కుటుంబాలు వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చిన రోజునే గాంధీ విగ్రహం తయారు చేసిన మొవ్వ శేషారావును ఇప్పటికీ మరచి పోలేరు. ఆయన తయారు చేసిన విగ్రహం ఇప్పటికీ వలందపాలెంలో రోడ్డు పక్కన ఏర్పాటు చేయగా, ఆ ప్రాంతం ఇప్పుడు గాంధీబొమ్మ సెంటర్‌గా పేరొందింది. భక్తుల అభిరుచులకు అనుగుణంగా వివిధ ఆకృతుల్లో అన్ని సైజుల్లో విగ్రహాలను తయారు చేయడం ఇక్కడి ప్రత్యేకత.



విగ్రహాలను తయారుచేస్తున్న కళాకారులు

ఆకట్టుకుంటున్న విగ్రహాలు

మూషిక వాహనం, నందికేశ్వరుడు, హంస, గరుత్మంతుడు తదితర వాహనాలపై వినాయక విగ్రహాలు, ఏనుగు అంబారీపై ఉన్న నిలువెత్తు విగ్రహం అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. రంగుల ధరలు పెరగడంతో విగ్రహాల రేట్లు కూడా పెరిగాయంటున్నారు. వలందపాలెంలోనే కాకుండా సమీపంలోని హుస్సేన్ పాలెంలో వినాయక విగ్రహాలు తయారు చేసి అమ్ముతున్నారు.






ఆచారాన్ని వదలిపెట్టలేదు



నాలుగు తరాలుగా మట్టి వినాయక ప్రతిమలు చేస్తున్నాం. వాతావరణ పరిరక్షణే లక్ష్యంగా మా తాతల కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని మేము వదిలిపెట్టలేదు. గిట్టుబాటు అయినా కాక పోయినా సేవలందిస్తున్నాం. ఇదే వృత్తిగా జీవిస్తున్నాం.

- శ్రీకాకుళపు శ్రీనివాసరావు, వలందపాలెం

నిలువెత్తు విగ్రహాలు తయారు చేస్తున్నాం



నిలువెత్తు విగ్రహాలను ఇక్కడ తయారు చేసి అమ్ముతున్నాం. ఈ ఏడాది గిట్టుబాటుధర లభించేటట్టు లేదు. అయినప్పటికీ తరతరాలుగా వస్తున్న మా ఆచారాన్ని వదులుకోలేక పోతున్నాం.


- వేములమడ వెంకట వీరరాఘవయ్య, శిల్పి, హుస్సేన్‌పాలెం

భక్తుల అభిరుచి మేరకే...





మా తాత ముత్తాతల నుంచి వినాయక ప్రతిమలు తయారు చేసి అమ్ముతున్నారు. దీనిని వృత్తిగా చేసుకుని జీవిస్తున్నాం. భక్తులు అభిరుచి మేరకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మలు విగ్రహాలనే అమ్మాల్సి వస్తోంది.

- నిమ్మలూరి నాగవరప్రసాద్, వలందపాలెం




వలందపాలెంలో






హుస్సేన్‌పాలెంలో సిద్ధి, బుద్ధి సమేత వినాయకుడు, తలమీద శివలింగం



నాగేంద్రస్వామి పాన్పుపై ఐదు తలల వినాయకుడు



హుస్సేన్‌పాలెంలో ఏనుగుల అంబారీపై వినాయకుడు


విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో

విద్యార్థి మృతిపై ఆర్డీవో విచారణ

అవనిగడ్డ: మోపిదేవివార్పు వద్ద కృష్ణానదిలో మృతి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి హరిప్రసాద్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన వివరాలను తెలుసుకునేందుకు మచిలీపట్నం ఆర్డీవో సాయిబాబు ఆసుపత్రి వద్దకు వెళ్లి మృతునితోపాటు ఉన్న ముగ్గురు విద్యార్థుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని తల్లిదండ్రులకు సమాచారం అందించాలని, మృతదేహాన్ని వారి స్వగ్రామంకు తీసుకెళ్లేందుకు, అంత్యక్రియలు నిర్వహించేందుకు కళాశాల యాజమాన్యం, వసతిగృహ అధికారి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. ఆయన వెంట వీఆర్వో శేషుబాబు ఉన్నారు.

మునేటికి జల కళ

కంచికచర్ల: మునేరుకు స్వల్పంగా వరద వచ్చింది. ఎగువ ప్రాంతం ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడటంతో మునేరుకు వరద వచ్చింది. మునేటి నుంచి సుమారుగా 15 వేల క్యూసెక్కుల వరద కృష్ణా నదిలో కలుస్తున్నట్టుగా అధికారులు చెపుతున్నారు. మునేటి తీర గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాలకు సాగునీరు అందనుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారు. ఎత్తిపోతల పథకాల ఆయకట్టులో వరినాట్లు పడనున్నాయి. వైరా యేరు నిండుగా ప్రవహిస్తుంది. వీరులపాడు మండలం పల్లెంపల్లి కాజ్‌వేపై వరద నీరు పొంగుతుంది. పల్లెంపల్లి - కూడలి మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.


పల్లెంపల్లి వద్ద కాజ్‌వేపై పొంగుతున్న వైరాయేరు


చీపురుగూడెం వద్ద తమ్మిలేరులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు

తమ్మిలేరుకు భారీగా వరద

చాట్రాయి: తెలంగాణాలో కురిసిన భారీ వర్షాలకు తమ్మిలేరుకు వరద పోటెత్తింది. చిన్నంపేట, కోటపాడు, చీపురుగూడెం, పోలవరం గ్రామాల వద్ద తమ్మిలేరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రెండు జిల్లాల మధ్య రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. తమ్మిలేరుకు భారీగా వరద వస్తుం డటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు ఏఈ పరమానందం మాట్లాడుతూ తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు 334 అడుగుల నీరు చేరిందని, 340 అడుగులకు చేరిన తరువాత లాకులు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తామన్నారు. ఇప్పటికే తమ్మిలేరు ప్రాజెక్టు ఆయకట్టులో దాదాపు నాట్లు పూర్తి కాగా ప్రాజెక్టుకు నీరు రావడంతో ఖరీఫ్‌కు ఢోకాలేదని రైతులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

వసతి గృహాలు ఆహ్లాదకర వాతావరణంలో ఉండాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం

అజిత్‌సింగ్‌నగర్: వసతి గృహాలు ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గుణదల గంగిరెద్దుల దిబ్బలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులపై ఆరా తీశారు. వసతి గృహ ఆవరణలో చెత్త ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ 4 రోజుల వ్యవధిలో మళ్లీ వస్తానని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించిన కలెక్టర్ సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

సబ్సిడీ రుణాలు.. యువతకు భరోసా

- కార్పొరేషన్ల ద్వారా మూడేళ్లలో రూ.3.22 కోట్లు అందజేత
- సబ్సిడీ రుణాలకు మంచి స్పందన
- డిపాజిట్ విషయంలో నిరుద్యోగుల పెదవిరుపు
- డిఫాల్టర్స్ లేకుండా చూసేందుకే అంటున్న బ్యాంకర్లు

జి.కొండూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాల ద్వారా నిరుద్యోగ యువతకు తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం కల్పిస్తోంది. సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని పలువురు నిరుద్యోగులు యూనిట్లు స్థాపించి స్వశక్తితో జీవితంలో ఎదగడానికి కృషి చేస్తున్నారు. మండలంలోని మూడేళ్లలో సుమారు 252 మంది లబ్ధిదారులకు రూ.3.22 కోట్ల సబ్సిడీ రుణాలు మంజూరయ్యాయి. ఎస్సీ కార్పొరేషన్ కింద మొత్తం 140 మందికి రూ.168.70 లక్షలు, ఎస్టీలకు 34 మందికి రూ.29.90 లక్షలు, బీసీలకు 60 మందికి రూ.1.80 కోట్లు, కాపులకు 16 మందికి రూ.19 లక్షలు, మైనార్టీలకు ఇద్దరికి రూ.4 లక్షలు రుణాలు అందాయి. మండలంలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (జి.కొండూరు, గంగినేనిపాలెం బ్రాంచ్‌లు), సప్తగిరి గ్రామీణ బ్యాంకు (జి.కొండూరు, వెల్లటూరు, కవులూరు బ్రాంచ్‌లు), ఆంధ్రా బ్యాంక్ కోడూరు, కేడీసీసీ బ్యాంకు జి.కొండూరు, యూనియన్ బ్యాంకు వెలగలేరు రుణాలను అందించాయి. కొన్నిచోట్ల బ్యాంకర్లు నిరుద్యోగ యువత నుంచి రుణ మొత్తంలోని సగం వారి బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయాలని పట్టుపడుతున్నారు. అంటే లబ్ధిదారులు రూ.2 లక్షలు రుణం కోసం దరఖాస్తు పెట్టుకుంటే అందులో లబ్ధిదారుని వాటాగా రూ.10 వేలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మిగిలిన రూ.90 వేలు బ్యాంకు రుణం, మరో రూ.లక్ష సబ్సిడీ కింద కార్పొరేషన్ నుంచి వస్తుంది. రెండేళ్లలో బ్యాంకర్లు పూర్తిగా సహకరించినా డిఫాల్టర్స్ పెరగడంతో బ్యాంకర్లు డిపాజిట్ కోసం పట్టుపడుతున్నారు. కార్పొరేషన్ కింద వచ్చే సబ్సిడీ మొత్తానే లబ్ధిదారులకు ఇస్తున్నారు. అంటే నిరుద్యోగ యువతకు బ్యాంకుల నుంచి రావాల్సిన వాటా రుణం రావడం లేదు. ఇదేంటని బ్యాంకర్లను ప్రశ్నిస్తే సబ్సిడీపై రుణం పొందిన నిరుద్యోగులు సకాలంలో బకాయిలు చెల్లించడం లేదని బ్యాంకర్లు ఆవేదన చెందుతున్నారు. నిజంగా యూనిట్ ప్రారంభించి సవ్యంగా రుణం చెల్లించగలరని నమ్మకం ఉంటేనే తమ వంతు సాయం చేస్తున్నామని బ్యాంకర్లు చెపుతున్నారు. సబ్సిడీ రుణాలు ఇచ్చి యువతకు చేయూతనిచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే ప్రభుత్వ లక్షం నెరవేరాలంటే రుణాల పంపిణీ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉంది. దీని కోసం బ్యాంకర్ల సహకారం అత్యవసరం.

యూనిట్లపై పర్యవేక్షణ ఉండాలి

సబ్సిడీ రుణం పొందిన యువత యూనిట్లు స్థాపిస్తున్నారో లేదో అధికారులు తెలుసుకోవాలి. యూనిట్లు స్థాపించిన వారు నెలా నెలా కిస్తీలు సవ్యంగా కట్టగలుగుతారు కనుక రుణం ఇవ్వడంతో పాటు యూనిట్లు స్థాపిస్తుంది లేనిది తెలుసుకోవాలి. యూనిట్ ప్రారంభించిన వారికే సబ్సిడీ విడుదల చేయాలి.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్సులో స్థానం పొందారు.

ఔనా!




వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

కృష్ణలో స్నానానికి దిగి విద్యార్థి మృతి

మోపిదేవివార్పు (మోపిదేవి): మోపిదేవిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దర్శనానికి వస్తూ కృష్ణానదిలో పుణ్యస్నానమాచరించేందుకు దిగి ఓ విద్యార్థి మృతి చెందగా, మరో ముగ్గురు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం మోపిదేవి వార్పు వద్ద జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు, అవనిగడ్డలో పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్న ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన తూపాటి హరిప్రసాద్, గుంటూరుకు చెందిన సరళ యుగంధర్, అమరావతికి చెందిన గాలం వెంకటేశ్వరరావు, విజయవాడకు చెందిన దిగమర్తి సాయి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు సైకిళ్లపై హాస్టల్ నుంచి బయలుదేరారు. మార్గమధ్యలో కృష్ణానదిలో స్నానం చేసి గుడికి వెళ్దామనే ఆలోచనతో స్నానానికి దిగారు. మూడుసార్లు మునక వేసి ఒడ్డుకు వచ్చారు. మరలా నాలుగోసారి హరిప్రసాద్ ఒక్కడే దిగినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. నీటిలో మునక వేసిన హరిప్రసాద్ ఎంత సేపటికీ బయటకు రాకపోవటంతో ఒడ్డున ఉన్న సహచర విద్యార్థులు కేకలు వేసి పరిసర ప్రాంతంలోని వారికి చెప్పడంతో వారు పోలీసులకు సమాచారమందించారు.


విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ ఖాదర్‌బాషా (ఇన్‌సెట్‌లో) హరిప్రసాద్ మృతదేహం

ఎస్సై మణికుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది వార్పు వద్దకు చేరుకుని జాలర్ల సాయంతో నదిలో వెతుకులాట ప్రారంభించారు. వార్పు వద్ద నుంచి నాగాయితిప్ప సరిహద్దులో వలలో హరిప్రసాద్ మృతదేహం చిక్కింది. జాలర్ల సాయంతో బోటులోకి ఎక్కించి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకొచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న అవనిగడ్డ డీఎస్పీ ఖాదర్‌బాషా విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. హాస్టల్ నుంచి విద్యార్థులు అనుమతి తీసుకునే వచ్చారా లేదా అని ఆ ప్రాంతానికి వచ్చిన హాస్టల్ సిబ్బందిని డీఎస్పీ విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ

జాతీయ రహదారి పక్కనే ఇల్లు ● అదే ఇంట్లో మూడుసార్లు చోరీ

కృత్తివెన్ను: ఇంటిలో ఎవరూ లేని సమయంలో దొంగలు తలుపులు పగలగొట్టి నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ సంఘటన మండల కేంద్రమైన కృత్తివెన్నులో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై లోవరాజు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన ఆచంట రంగనాయకులు శుక్రవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. శనివారం మధ్యాహ్నం ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఆయనకు సమాచారం ఇవ్వటంతో ఆయన శనివారం రాత్రి ఇంటికి వచ్చారు. బీరువా పగులగొట్టి వస్తువులన్నీ చిందరవందరగా పడేసి ఉండటంతో దొంగలు పడ్డట్టు గుర్తించారు. రెండు కాసుల బంగారు ఆభరణాలు, పదివేల నగదుతో పాటు, టీవీని దొంగలు అపహరించినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లోవరాజు ఇంటిని పరిశీలించి ఉన్నతాధికారులకు తెలపటంతో, మచిలీపట్నం నుంచి క్లూస్‌టీం వచ్చి వేలిముద్రలను సేకరించారు. 216 జాతీయ రహదారి పక్కనే ఉండే రంగనాయకులు ఇంట్లో చోరీ జరగటం ఇది మూడో సారి కావటం గమనార్హం. కృత్తివెన్ను పరిసర ప్రాంతాల్లో చోరీలు ఇటీవల ఎక్కువగా జరుగుతున్నాయి. ఏడాది కాలంలో పదుల సంఖ్యలో చోరీలు జరిగినప్పటికి ఇప్పటి వరకు ఏ కేసును పోలీసులు ఛేదించలేకపోయారు.


దొంగలు పగులగొట్టిన బీరువా


ఏఎస్సైకు ఫిర్యాదు అందిస్తున్న ఎరుకుల హక్కుల సంఘం నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఫిర్యాదు

చల్లపల్లి: ఎస్సీ, ఎస్టీలపై ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్నా తక్షణం మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎరుకల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కందుల పవన్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై మంత్రి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఆదివారం చల్లపల్లి పోలీసుస్టేషన్‌లో ఆయన ఏఎస్సైకు ఫిర్యాదును అందచేశారు. మంత్రి చేసిన వివక్షపూరిత వ్యాఖ్యలను ముఖ్యమంత్రి ఖండించకపోవటం సరికాదన్నారు. గుర్విందపల్లి కోటేశ్వరరావు, కుంభా లక్ష్మయ్య, స్వామి, కట్టా గోపి, జగన్నాథం, వంశీ, నాగరాజు తదితరులు ఫిర్యాదు అందించిన వారిలో ఉన్నారు.

పేకాటపై పోలీసుల దాడి

చాట్రాయి: మండలంలోని పోలవరం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాటపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.8,070 స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై పి.వి.కృష్ణారావు తెలిపారు. మండలంలో పేకాట, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ఏఎస్సై విజ్ఞప్తి చేశారు.

దేవాదాయశాఖ ఈఓపై చీటింగ్ కేసు

భార్యతో కలిసి మోసం చేసి ఆస్తి రాయించుకున్నారని అత్త ఫిర్యాదు

జగ్గయ్యపేట: తెలంగాణా రాష్ట్రంలో ప్రసిద్ధ శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామి వారి దేవస్థానం ఈఓ చిట్టిప్రోలు సత్యనారాయణపై జగ్గయ్యపేట పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. జగ్గయ్యపేటకు చెందిన కర్నాటి పున్నమ్మ (72) ఫిర్యాదుపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పున్నమ్మ ఆరో సంతానమైన ఉష తన భర్త చిట్టిప్రోలు సత్యనారాయణతో కలిసి వచ్చి వృద్ధురాలైన తనకు మాయమాటలు చెప్పి ఖాళీ స్టాంపు పేపర్లపై సంతకం చేయించుకుని పట్టణ శివారు పద్మావతి నగర్‌లో ఉన్న 1.38 ఎకరాల భూమిని వారికి ఇచ్చినట్లు రాయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ఇటీవల ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తనకు లీగల్ నోటీసులు ఇచ్చారని పేర్కొంది. తనకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారని, ఆ ఆస్తిని ఎవరికి దక్కకుండా చేయాలని కుట్రతో మోసం చేసి రాయించుకున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భార్యాభర్తలు ఉష, సత్యనారాయణపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ముసునూరు: మండలంలోని గోపవరంలో శనివారం రూ.30 వేలు విలువగల బంగారపు ఆభరణాలను చోరీ చేసిన వ్యక్తిని ముసునూరు ఎస్సై కె.శివనారాయణ అరెస్టు చేశారు. నిందితుడ్ని సీఐ రామ్‌కుమార్ ఆదివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. సీఐ మాట్లాడుతూ, గోపవరం బీసీ కాలనీకి చెందిన చిలకంటి సుబ్బారావు ఇంట్లో శనివారం మధ్యాహ్నం బీరువాలోని రూ.30 వేలు బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయని చెప్పారు. ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ రావిసురేష్ సుబ్బారావుకు చెందిన నూతన గృహ నిర్మాణ పనులను గత రెండు నెలలుగా చేస్తున్నాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుపచువ్వతో బీరువాను పగులకొట్టి బంగారపు బ్రాస్‌లెట్, ఉంగరాన్ని చోరీ చేసినట్లు రావిసురేష్ అంగీకరించినట్లు సీఐ తెలిపారు. నిందితుడ్ని సోమవారం కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఆయన తెలిపారు.

నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ విష్ణుకు సీఐ ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేసి ఎస్సై, సిబ్బందిని అభినందించారు.


అరెస్టు చేసిన నిందితుడితో సీఐ రామ్‌కుమార్, సిబ్బంది

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు రెవెన్యూ, రోడ్డు రవాణా సంస్థ, పోలీసు శాఖలు సంయుక్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీఐ రామ్‌కుమార్ చెప్పారు. అలాగే సెప్టెంబర్ 1 నుంచి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని లేకుంటే భారీ జరిమానా విధిస్తామన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేటు, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లడం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. దొంగతనాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు ఎల్‌హెచ్‌ఎమ్‌ఎస్ (లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను వినియోగంలోకి తీసుకువస్తున్నామని తెలిపారు.

అలాగే ముసునూరు మండలంలో దేవాలయాల్లో జరిగిన చోరీల్లో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై టి.సతీష్, ఏఎస్సై ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా డీజిల్ విక్రయిస్తున్న నలుగురిపై కేసు

పెనుగంచిప్రోలు: మండలంలోని నవాబుపేట గ్రామంలో అక్రమంగా డీజిల్ విక్రయిస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అవినాష్ తెలిపారు. నందిగామ డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆదివారం సాయంత్రం దాడులు జరిపి లారీ డ్రైవర్ల నుంచి డీజిల్‌ను తక్కువ ధరకు కొని విక్రయిస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేశారు. వారి నుంచి 700 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో వీఆర్వో వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం మొగిలిపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ చెరుకుపల్లి భాస్కర్ ఆదివారం సాయంత్రం నవాబుపేట సమీపంలో లారీ ఆపి అందులోని డీజిల్‌ను విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు ఎస్సై అవినాష్ తెలిపారు.

మచిలీపట్నం ఎస్సై ఇష్వాక్ సస్పెన్షన్

మచిలీపట్నం-టౌన్: పోస్టు మాస్టరును లంచం అడిగారన్న ఆరోపణలపై మచిలీపట్నం ఎస్సై ఎండి.ఇష్వాక్‌ను సస్పెండ్ చేశారు. బందరు పోస్టు మాస్టర్ శ్రీనివాసరావు ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తించారని 2017 జూన్ 30న ఫిర్యాదు అందింది. అయితే ఆ సమయంలో తాను వేరే ప్రాంతంలో ఉన్నానని శ్రీనివాసరావు పోలీసు అధికారులకు చెప్పారు. ఈ కేసు విషయంలో శ్రీనివాసరావును ఎస్సై ఇష్వాక్ లంచం అడిగారన్న ఆరోపణలు డీఐజీ రామకృష్ణ దృష్టికి వెళ్లింది. దీనిపై ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి విచారణ జరిపి సస్పెండ్ చేశారు.

చెరువులో స్నానానికి దిగి వ్యక్తి గల్లంతు

కూచిపూడి: చెరువులో స్నానానికి దిగి ఓ వ్యక్తి గల్లంతు కావటంతో గ్రామస్థులు, అధికారులు గాలింపు చేపట్టారు. మొవ్వ జేజే నగర్ గ్రామానికి చెందిన చేబ్రోలు కోటేశ్వరరావు ఆదివారం గంగానమ్మ జాతర సందర్భంగా స్థానిక చెరువులో స్నానానికి దిగాడు. చెరువులోతుగా ఉండటంతో అతను గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు, స్థానికులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం వరకు ఆచూకీ లభ్యం కాలేదు.


చెరువులో గాలిస్తున్న అధికారులు, గ్రామస్థులు


అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు కోసం నూతనంగా నిర్మించిన భవనం

సర్కారీ విద్యకు...

సర్కారీ స్కూళ్లంటే నిర్లక్ష్యం అన్నది నిన్నటి మాట. కార్పొరేట్ యాజమాన్యం కంటే మేలన్నది నేటి భావన. విద్యారంగం అభివృద్ధి నేపథ్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సంస్కరణలు క్రమంగా సర్కారీ పాఠశాలలకు సరికొత్త ఇమేజ్‌ను తెచ్చి పెడుతోంది. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని ఎత్తివేసి, ఇంగ్లీషు మీడియం కొనసాగించడం, ప్రతిష్ఠాత్మకంగా గురుకులాలు ప్రారంభించడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఈ పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు కెరీర్ ఫౌండేషన్ కోర్సు (సీఎఫ్‌సీ), వారి నుంచి ఎంపిక చేసిన విద్యార్థులకు ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యంగా అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు (ఏఎఫ్‌సీ) నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపల్ పాఠశాల విద్యార్థుల తలరాతను మార్చే ఏఎఫ్‌సీపై ప్రత్యేక కథనం. - విజయవాడ సెంట్రల్

కార్పొరేట్ సొగసు

● నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు ● ప్రతిష్ఠాత్మకంగా అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు
● దూసుకుపోతున్న ప్రభుత్వ పాఠశాలలు ● ఆందోళనలో కార్పొరేట్ యాజమాన్యాలు

కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య నందించే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రభుత్వం మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు ఐఐటీ శిక్షణ అందించాలన్న లక్ష్యంతో అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సును నగరంలో ప్రారంభించింది. ప్రభుత్వ ఆలోచనకు ఏఎఫ్‌సీలో పనిచేస్తున్న గవర్నర్‌పేటలోని సీవీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది చివరిలో ప్రారంభించిన ఏఎఫ్‌సీ ప్రథమ బ్యాచ్ విజయవంతమయింది. ఆ అనుభవంతో మరిన్ని వనరులు సమకూర్చుకుని 2017-18 విద్యా సంవత్సరానికి సమర్థవంతంగా తరగతులు కొనసాగిస్తోంది.

కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థుల్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం కఠోర శ్రమతో ముందుకు సాగుతోంది. ఏఎఫ్‌సీ విద్యార్థుల కోసం ప్రత్యేక సిలబస్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రూపొందించింది. ప్రత్యేక పాఠ్య పుస్తకాలు కూడా ముద్రించింది.


ఏకాగ్రతతో తరగతుల నిర్వహణ

ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల ఎంపిక...

నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న ప్రతిభావంతులైన 11మంది టీచర్లను ఏఎఫ్‌సీ ఇన్‌స్టిట్యూట్‌కు కేటాయించారు.

ఇంటిగ్రేడెడ్ విధానంలో వారాంతపు పరీక్షలు

ఏఎఫ్‌సీలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రతి సోమవారం పరీక్ష ఉంటుంది. నెలకు నాలుగు విడతలుగా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్, ఇంగ్లీషు సబ్జెక్టులు కలిపి ఇంటిగ్రేడెడ్ విధానంలో 80 ప్రశ్నలతో వారాంతపు పరీక్షలు ఏర్పాటు చేశారు. మొత్తం ప్రశ్నలకు మార్కులు 320. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయి. తప్పు జవాబుకు మైనస్ మార్కులుంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 ఏఎఫ్‌సీ పాఠశాలల్లో ఒకేరోజు పరీక్ష నిర్వహించి సబ్జెక్టుల వారీగా ర్యాంకులు ప్రకటిస్తారు.

ఇబ్బందులున్నా సవ్యంగానే ఉంది
మస్తాన్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి



ఏర్పాటు చేసి ఏడాది కూడా కాని కారణంగా కొన్ని ఇబ్బందులున్నప్పటికీ విద్యాపరంగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటివరకు పది వీక్లీ టెస్ట్‌లు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 16 సెంటర్లలో కోర్సు నడుస్తోంది. ఫలితాల్లో టాప్ 5లో ఈ సెంటర్ విద్యార్థులున్నారు. వారిలో ఎంతో ఆసక్తి కనబడుతోంది.

వెంటాడుతున్న సమస్యలు

పాఠశాలల్లో మంచినీటి సమస్య ఉంది. ఉపాధ్యాయులే సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నారు. క్యాంపస్‌కు అటెండర్, వాచ్‌మెన్ లేరు. కూర్చోడానికి స్టాఫ్ రూం, విద్యార్థులు చదువుకోడానికి లైబ్రరీ లేదు. తరగతి గదులకు ఫ్లోరింగ్ చేయని కారణంగా పిల్లలకు గాయాలవుతున్నాయని ఉపాధ్యాయులు వాపోతున్నారు. తరగతి గదులు మినహా మరో గది లేని కారణంగా మెటీరియల్ భద్రపర్చుకునే అవకాశం లేకుండా ఉంది.

ఏఎఫ్‌సీలో ప్రవేశం ఎలా...

నగరంలోని 28 మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ఐదు కామన్ ప్రాక్టీసు పరీక్షలు నిర్వహించి, అందులో ప్రతిభ చూపిన వారిని ఏఎఫ్‌సీకి ఎంపిక చేస్తారు. ఈ ఏడాది మొత్తం 980 మంది పాల్గొనగా, అందులో 150మందిని ఎంపిక చేశారు. క్లాసుకు 30మంది చొప్పున 150 మంది 6, 7, 8, 9, 10 తరగతులకు ఎంపిక చేసి ఏఎఫ్‌సీకి తరలించారు. ప్రస్తుతం ఆరో తరగతిలో 22 మంది, ఏడులో 30, ఎనిమిదిలో 30, తొమ్మిదిలో 31, పదో తరగతిలో 32 మంది విద్యార్థులున్నారు. వారిని వారు చదివే ప్రధాన పాఠశాల నుంచి రోజూ కార్పొరేషన్ వారి వ్యాను, షీ ఆటోల్లో ఫౌండేషన్ కోర్సు బోధిస్తున్న సీవీఆర్ స్కూల్‌కు తీసుకువచ్చి, సాయంత్రం వారి స్కూల్స్ వద్ద విడిచిపెడతారు. పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందజేస్తారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బోధన సాగుతోంది.

ఇప్పటి నుంచే పోటీ పరీక్షలకు సమాయత్తం
ఎస్.రమేష్, కెమిస్ట్రీ టీచర్



వారం వారం పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతోంది. ఈ పరీక్షలకు కావలసిన ప్రాథమిక అంశాల్లో వారు ఆసక్తి చూపుతున్నారు. వారికి అందిస్తున్న మెటీరియల్‌తో వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతోంది.

ఉపాధ్యాయులంతా సీనియర్లే
బి.రాంబాబు, మ్యాథ్స్ లెక్చరర్



కోర్సు చెప్పేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులంతా సీనియర్లే. పదేళ్ల పైబడి సబ్జెక్టుల్లో బోధన చేస్తున్నారు. 8మంది ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల పిల్లలు ఇక్కడ చదువుతున్నారంటే ఇది ఎంత మంచి కోర్సు అన్నది అర్థమౌతుంది.

ల్యాబ్‌ను అభివృద్ధి చేస్తే బాగుంటుంది
ఆర్.ఏ.గణపతిరావు, మ్యాథ్స్ టీచర్

ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలూ కల్పించింది. విద్యార్థులకు ల్యాబ్, లైబ్రరీ సదుపాయం కూడా కల్పిస్తే బాగుంటుంది.

విద్యార్థులు కూడా స్టాండర్డ్స్‌ను అందుకుంటున్నారు. ఇంటి వద్ద కూడా వర్క్ చేస్తున్నారు. ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయుల పూర్తి సహకారం అందుతోంది.



టాప్ ఫైవ్‌లో ఉన్నా
కె.గీతిక, ఆరో తరగతి, వన్‌టౌన్



ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ బాగా చెబుతున్నారు. ప్రతి వారం జరిగే పరీక్షల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నా. గతంలో కన్నా ఎక్కువ చదవాలనిపిస్తోంది. దుస్తులు, భోజనం, పుస్తకాలు వారే సమకూరుస్తారు.

మ్యాథ్స్, సైన్స్ బాగా చెబుతున్నారు
డి.భాగ్యవతి, ఏడో తరగతి, పీఎస్‌ఎం స్కూల్



స్టడీ బాగుంది. రీజనింగ్ నేర్పుతున్నారు. పోటీపరీక్షలకు కావల్సిన అన్ని టిప్స్ బోధిస్తున్నారు. సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో బోధన బాగుంది.

ఇంట్రెస్ట్ పెరిగింది
మనోజ్, ఎనిమిదో తరగతి, ఎస్ఎన్‌పురం



ఏకేటీపీఎంలో చదువుతున్నా. ఫౌండేషన్ కోర్సుకు ఎంపికయ్యా. సబ్జెక్టులతోపాటు కోర్సుపై ఆసక్తి పెరుగుతోంది. కార్పొరేట్ స్కూల్స్ కన్నా బాగా చెబుతున్నారు.

బేసిక్స్ బాగా వస్తున్నాయి
పావని, తొమ్మిదో తరగతి, ఎస్ఎన్‌పురం



రోజూ షీ ఆటోలో వస్తున్నా. సబ్జెక్టుల్లో బేసిక్స్ బాగా వస్తున్నాయి. ఇక్కడకు వచ్చాక సబ్జెక్టులో ఇంప్రూవ్ అయ్యా. అనుభవజ్ఞులైన టీచర్లు రూపొందించిన పేపర్లతో వీక్లీ టెస్ట్‌లు పెడుతున్నారు.

బాగా చెబుతున్నారు
సిహెచ్.వర్ధని, పదో తరగతి, పటమట



టీచర్లు బాగా చెబుతున్నారు. రెగ్యులర్ టెన్త్ సబ్జెక్టులతోపాటు ఫౌండేషన్ కోర్సు బోధిస్తున్నారు. ప్రతివారం పరీక్షలు పెట్టి రిజల్ట్ ఇస్తున్న కారణం గా బాగా చదవాలనే ఆసక్తి పెరుగుతోంది.


యలమంచిలి గౌరంగబాబును సత్కరిస్తున్న సంఘం నేతలు

గౌరంగబాబుకు సత్కారం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా నియమితులైన యలమంచిలి గౌరంగబాబును కమ్మ విద్యార్థి సహాయ సంఘం ఘనంగా సత్కరించింది. విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంఘ నాయకులు పర్వతనేని ప్రభాస్, చనుమోలు కృష్ణారావు, నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి సత్కరించారు.

సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌లో
జిల్లా బాలికలకు ద్వితీయ స్థానం

లబ్బీపేట స్పోర్ట్స్ : కడప జిల్లా జమ్మలమడుగులో జరుగుతున్న రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బేస్ బాల్ చాంపియన్ షిప్‌లో జిల్లా బాలుర జట్టు చాంపియన్ షిప్‌ను, బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని గెలుపొందారు. జమ్మలమడుగులో మూడు రోజులుగా జరుగుతున్న ఈ చాంపియన్ షిప్ ఆదివారంతో ముగిసింది. బాలుర విభాగంలో కృష్ణా మొదటి స్థానం, కడప ద్వితీయ స్థానం, ప్రకాశం తృతీయ స్థానాల్లో నిలువగా బాలికల విభాగంలో కడప ప్రథమం, కృష్ణా ద్వితీయ, గుంటూరు తృతీయ స్థానాల్లో నిలచాయి. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, శాప్ పరిశీలకుడు ఎం.ఎస్.ఉమాశంకర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర సంఘం కార్యదర్శి ఎం.వి.సత్యప్రసాద్, అధ్యక్షుడు డి.సజ్జనరావు, ఎస్.సాంబశివరావు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతుందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒకొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొంద వచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్టు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క బారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో ఫెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించా. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్ళ దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించకపోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు

ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21, 69,108ను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

సినిమాలు

నటరాజ్	: రతీమన్మథులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాథం
రామరాజు	: టాయ్‌లెట్

దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రాజీవ్ గాంధీ

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

మచిలీపట్నం-రూరల్: భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందని మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి రామిశెట్టి ప్రసాద్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశానికి పిన్న వయస్సులో రాజీవ్ ప్రధాని బాధ్యతలు చేపట్టి అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడిపించి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



రైతుబజార్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ పరిపాలనలో దేశంలో శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. దీని ఫలితమే నేడు ప్రజలకు కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం రైతు బజార్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ ధర్మారావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు ఎన్.కుమారి, బందారు సాంబశివరావు, ఇసాక్, అఫ్జల్‌బేగ్, పెరిశెట్టి నాగరాజు, కల్లు వెంకటేశ్వరరావు, అమ్మాజీ, కురాళ్ల రాజాప్రవీణ్, రజియా సుల్తానా, హైదర్, చిలుకోటి ప్రసాద్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఫణికుమార్

ఘనంగా ఆనందసూర్య జన్మదినోత్సవం

మచిలీపట్నం-టౌన్: ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక అర్చనలు జరిపారు. ఆయుష్య హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ బందరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పి.వి. ఫణికుమార్ మాట్లాడుతూ, బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆనందసూర్య చేసిన కృషి మరువలేమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల పేద బ్రాహ్మణ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఉపకార వేతనాలు అందిస్తున్నారని, పేద బ్రాహ్మణుల స్వయం ఉపాధికి రుణాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చిలకలపూడి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిస్కెట్లు, పళ్ళు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రహ్మణ్యం, సంఘ సభ్యులు చోడవరపు ప్రసూన, లలిత, అంబటిపూడి నాగలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వెంట్రప్రగడ ప్రసాద్, వృద్ధాశ్రమం నిర్వాహకులు కొరడ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే ముస్లింల అభివృద్ధి

మచిలీపట్నం-టౌన్: తెలుగు దేశం ప్రభుత్వం హయాంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి జరుగుతోందని 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. ఆదివారం 10వ వార్డులో జరిగిన మైనార్టీల సమావేశంలో ఆమె మాట్లాడారు. మైనార్టీలకు దుల్హాన్ పథకం కింద 50 వేలు, విదేశీ విద్య పథకం కింద 10 లక్షలు ప్రభుత్వం అందచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అమీర్ బాషా, షేక్ హుస్సేన్, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం, తదితరులు

తాగునీరు, డ్రెయిన్లకు రూ.68 కోట్లతో టెండర్లు

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో తాగునీరు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ.68 కోట్లతో టెండర్లు పిలుస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 5వ వార్డులో నిర్మించనున్న సర్వీసు రిజర్వాయర్ పనులకు మంత్రి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ కాలం పంపుహౌస్ పట్టణ తాగునీటి అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో తరకటూరు వద్ద సమ్మర్ స్టోరేజి ట్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణం నలు దిక్కులా పంప్‌హౌస్‌లు ఏర్పాటు చేసి పట్టణంలో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు డ్రెయిన్‌లోకి పంపింగ్ చేయడం జరుగుతోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కమిషనర్ జస్వంతరావు, నాయకులు ఇలియాస్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



ఐదో వార్డులో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర

వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షునిగా సత్యసాయిబాబు



సత్యసాయిబాబు

మచిలీపట్నం-టౌన్: విశ్వహిందూ పరిషత్ బందరు పట్టణశాఖ అధ్యక్షునిగా న్యాయవాది సిద్దినేని సత్యసాయిబాబు ఎన్నికయ్యారు. స్థానిక మహతి కళావేదికపై ఆదివారం బందరు పట్టణ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో సత్యసాయిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు డా.బి.ధన్వంతరీ ఆచార్య ఆధ్వర్యంలో భజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా యెండూరి చక్రవర్తిని నియమించారు. ఈ కార్యక్రమంలో చేవూరి రమేష్, రాజేంద్రప్రసాద్, కొనకళ్ళ వెంకటరత్నం, అల్లూరి లక్ష్మీకాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ కార్యకలాపాలకు అంతరాయం లేదు

మచిలీపట్నం-రూరల్: తపాలా శాఖలో ఆల్‌ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్‌కు చెందిన గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మె చేస్తున్నారని, అయినా తపాలా శాఖ ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు మచిలీపట్నం తపాలా సూపరింటెండెంట్ సిహెచ్.సూర్యనారాయణ ఆదివారం తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, సుకన్య సమృద్ధి ఖాతాలు, రికరింగ్ డిపాజిట్, గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రీమియం కట్టదలచినవారు సమీపంలోని సబ్ పోస్టాఫీసు, లేదా హెడ్ పోస్టాఫీసులో జమ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్టు, మని ఆర్డర్ పంపదలిచిన వారు పిన్‌కోడ్, ఆ ఏరియాలోని సబ్ పోస్టాఫీసుల్లో సంప్రదించి బట్వాడా చేసుకోవాలని తెలిపారు.

రూ.5.40 లక్షలతో కబేళా పునరుద్ధరణ

మచిలీపట్నం-టౌన్: ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కబేళాను పునరుద్ధరించినట్లు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 25వ వార్డులో కబేళాకు రూ.5.40 లక్షల వ్యయంతో మరమ్మతులు చేయించారు. షెడ్ పునరుద్ధరించి నీటి వసతి కల్పించారు. ఎలక్ట్రిఫికేషన్ చేయించారు. మూతపడిన ఈ కబేళాపై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం దృష్ట్యా కబేళాను పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సైకం శ్రీను, నారగాని ఆంజనేయప్రసాద్, షాజహాన్, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కబేళాను పునఃప్రారంభిస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

అంబ పలుకు.. జగదాంబ పలుకు...

సంప్రదాయ విద్యతో జీవనం సాగిస్తున్న బుడబుక్కల కళాకారులు

మచిలీపట్నం-టౌన్: పట్టణాల్లో పగటి వేషాలు, బుడబుక్కల వేషాలు, హరిదాసులు, వీధి భాగవతుల వేషాలు రానురాను తగ్గి పోతున్నాయి. వంశపారంపర్యంగా కొందరు వీటినే నమ్ముకుని వచ్చిన అరకొర ఆదాయంతో బతుకుబండి లాగిస్తున్నారు. కొందరు బుడబుక్కల వేషధారులు పట్టణంలో శివుని స్తుతిస్తూ తిరుగుతున్నారు. మెడలో రుద్రాక్షలు, ఒక చేతిలో శంఖం, మరో చేతిలో చిన్నపాటి ఢమరుకాన్ని మోగిస్తూ అందరూ సుఖంగా ఉండాలని దీవిస్తున్నారు. వారి పాటలో లయ, తాళం కనబడుతుంది. స్థానిక హౌసింగ్ బోర్డులో నివసిస్తున్న పెదాల శ్రీను, చిన్నా, దారుల కోటేశ్వరరావు వంశపారంపర్యంగా అబ్బిన ఈ విద్యనే నమ్ముకున్నారు. తెల్లవారుజామున 5 గంటలకే పట్టణంలో తిరుగుతూ శివుని కీర్తిస్తూ వాయిద్యాలు వాయిస్తూ అందరినీ నిద్ర లేపుతారు. ఇలా వీరి జీవితాలు శివగానం చేస్తూ భిక్షాటన చేసుకోవడానికే పరిమితమయి పోయింది. తమవంటి పేద కళాకారులకు ఒక నీడపట్టు కల్పించాలని, కళాకారులకు ఇచ్చే పింఛను ఇప్పించాలని కోరుతున్నారు.



పట్టణంలో తిరుగుతున్న బుడబుక్కల కళాకారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	184
చికెన్ స్కిన్‌లెస్	194

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	88
రిటైల్ ధర	103
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	170

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,01,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
దిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

వర్షాలకు పత్తి చేలు కళ కళ



కంచికచర్ల: ముసురు వర్షాల వల్ల పల్లపు ప్రాంతాల్లోని పత్తి చేలు దెబ్బతింటున్నాయి. పొలాల్లో తేమ ఆరకపోవటంతో వేళ్లకు ఫంగస్ సోకుతున్నది. పత్తిచెట్లు గొడుగులెత్తుతున్నాయి. మెరక, గరప భూముల్లో సాగు చేసిన పత్తి చేలు కళకళలాడుతున్నాయి. ప్రస్తుతం చేలు పూత పిందె దశలో ఉన్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల వచ్చే రెండు రోజులు కూడా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు పడితే పత్తి చేలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు.

పంటలకు ఊపిరి పోసిన వర్షం

ఆగిరిపల్లి: మాగాణి, మెట్టపైర్లకు గత రెండురోజులుగా కురిసినవర్షం ఊపిరిలూదింది. ఈ ఏడాది నెలకొన్న వర్షాభావంతో ఇప్పటికే సాగుచేసిన వరి, మెట్టపైర్లు ఎండే దశకు చేరుకున్నాయి. వర్షపాతం లేకపోవడంతో పాటు అధిక ఉష్ణోగ్రత ఉండటంతో చాలా ప్రాంతాల్లో నీటి లభ్యత లేక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. వర్షాలు సమృద్ధిగా లేకపోవడంతో ఏ ఒక్క సాగునీటి చెరువులోకి నీరు చేరలేదు. దీంతో అన్ని గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయాయి. బోరుబావుల్లో మోటార్లను కూడా 200 అడుగుల కిందకు దించినప్పటికి సరిపడినంత నీరురాక రైతాంగం విలవిలలాడిపోతోంది. దీంతో బోరుబావుల కింద వేసిన పంటల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. అల్పపీడన ప్రభావంతో శుక్ర, శనివారాల్లో మండలంలో ఓ మోస్తరు జల్లులు పడటంతో సాగు చేసిన పంటలు ఊపిరిపోసుకున్నాయి.

రహదారిపై నాట్లు వేసి నిరసన



రాజశేఖరపురంలో రహదారిపై నాట్లు వేస్తున్న గ్రామస్థులు

అవనిగడ్డ : అవనిగడ్డ శివారు రాజశేఖరపురం, లంకమ్మమాన్యంలో మన అవనిగడ్డ బృందం ఆధ్వర్యంలో వరినాట్లు వేసి తమ నిరసన తెలిపారు. ప్రతీ ఏడాది వర్షాకాలం వస్తే తాము అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు వాపోయారు. ముఖ్యంగా లంకమ్మమాన్యం, రాజశేఖరపురంల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువవటంతోపాటు రహదారులు అధ్వాన్నస్థితిలో ఉన్నాయన్నారు. వీధిదీపాలు వెలగకపోవడం, పాముల సంచారం అధికంగా ఉండటంతో పలువురు పాముకాట్లకు గురవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను వేరే ప్రాంతంలో జాగ్రత్త చేసుకుని మట్టి రోడ్లపైనే ఇంటికి చేరుకోవడం నిత్యకృత్యమైందని, పిల్లలు బడులకు వెళ్లేటప్పుడు చిన్నపాటి గుంటల్లో పడి తిరిగి వెనక్కి వస్తున్న సందర్భాలు అనేకమున్నాయని ఆ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రహదారి మాగాణి భూమిని తలపిస్తున్న నేపథ్యంలో అధికారులకు, పాలకులకు తెలిసి వచ్చేలా తాము రోడ్డు మీదే వరినాట్లు వేస్తున్నట్లు ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లిన విలేకరుల వద్ద మొరపెట్టుకున్నారు. ఒక్కసారి మా పరిస్థితిని గమనించాలని వారు కోరుకుంటున్నారు.

శ్యామలాంబ దీక్షా మాలధారణ ప్రారంభం



శ్యామలాంబ అమ్మవారి మాలలు ధరిస్తున్న భక్తులు

కైకలూరు: శ్యామలాంబ అమ్మవారి దీక్షా మాలధారణ కార్యక్రమాలను ఆదివారం విఘ్నేశ్వర పూజతో అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆలయ ఛైర్మన్ జంపన రామలింగరాజు, మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, అర్చకులు రుద్రపాక భీమ్‌కిషోర్, చావలి సూర్యనారాయణ విశేష పూజలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకుని అమ్మవారి మాలధారణను భక్తులు పెద్ద ఎత్తున ధరిస్తూ ఉంటారు. మండలి దీక్ష సెప్టెంబర్ 30వ తేదీ విజయదశమి వరకు నిర్వహిస్తారు. మొదటిసారిగా అమ్మవారి మాలధారణ ధరించే భక్తులకు అమ్మవారి ప్రతిమను ఆలయం నుంచి అందజేస్తున్నారు. మాలధారణ ధరించే భక్తులందరూ ఆలయం కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పిచ్చుకల పవన్‌కాంత్, వడ్లమన్నాటి పాండురంగారావు, భక్తులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కృష్ణమ్మకు నదీహారతి

నాగాయలంక : శ్రావణమాసం ఆఖరి ఆదివారం పురస్కరించుకుని సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామపాదక్షేత్రం పుష్కరఘాట్ వద్ద సామూహిక నదీహారతి కార్యక్రమం నేత్రపర్వంగా జరిగింది. వివిధ గ్రామాల నుంచి మహిళలు ఊరేగింపుగా జయజయధ్వానాలతో పుష్కరఘాట్‌కు తరలివచ్చారు. పురోహితుల మంత్రోచ్ఛరణల మధ్య సకాలంలో వర్షాలు కురిసి సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మకు హారతిని పట్టగా, ఘాట్‌కు తరలివచ్చిన మహిళలు ప్రమీదలు వెలిగించి నదీమ తల్లికి హారతులు పట్టారు. పిరాటి శ్రీనివాసరావు, డాక్టర్ ఏ.వి.ఎల్.నారాయణ, మత్తి నాంచారయ్య, ఎస్.బి.వి.వి.ప్రసాద్‌లు పర్యవేక్షించగా, మండవ బాలవర్ధిరావు, మండవ బాబురావు, మత్తి శేషుబాబు, తలశిల శివరామకృష్ణ, మాదివాడ నిరంజనరావు, పలువురు గ్రామప్రముఖులు పాల్గొన్నారు.



కృష్ణమ్మకు నదీహారతి ఇస్తున్న మహిళలు

రైతు బజారులో అరాచకం

- పాతుకుపోయిన సంఘాలు
- గడువు తీరినా వదలని వైనం
- కొత్త వారికి నో చాన్స్





గుడివాడ రైతు బజారు

గుడివాడ : రైతు బజార్లలో స్టాల్స్ కేటాయించి మహిళల ఆర్థిక పుష్టికి ప్రభుత్వం బాటలు వేసింది. ఈ క్రమంలో ఏడాదికో మారు రైతు బజార్లలోని డ్వాక్రా సంఘాలు మారిపోతూ ఉండాలి. ఎప్పటికప్పుడు కొత్త వారికి అవకాశా లిస్తూ అందరూ వ్యాపారంలో రాణించేలా దోహపడాలి. ఏడాదికోసారి డ్వాక్రా సంఘాల మార్పు వలన అంతగా ఫలితాలు ఉండడం లేదని ప్రభుత్వం మూడేళ్ళకోసారి రైతుబజార్లలో డ్వాక్రా సంఘాలను మార్చేలా జీవో నెం.29 ద్వారా 2011లో ఆదేశాలిచ్చింది. గుడివాడ రైతు బజారులో మాత్రం రాజకీయ నాయకులు, చోటా రౌడీలు వెనుకుండి ఏళ్ళ తరబడి డ్వాక్రా సంఘాలు కొనసాగేలా దందా చేస్తున్నారు. మరో వైపు వికలాంగుల పేరిట బినామీలకు అప్పగించేశారు. దాదాపు 45 స్టాళ్ల ఈవిధంగా రైతు బజారులో దీర్ఘకాలంగా కొనసాగుతూ పూర్తి వ్యాపార ధోరణిలో వినియోగదారుల సేవలు మర్చిపోయారు. వాస్తవానికి రైతు బజారులో 100 స్టాళ్ళు ఉంటే మూడు స్టాళ్ళు వికలాం గులకు కేటాయించాలి. గుడివాడ రైతు బజారులో 70 స్టాళ్ల ఉన్నప్పటికీ ఇక్కడ బయట అమ్మకాలు కొనసాగించే ప్రక్రియ ఉన్నందున 140 స్టాళ్ల ఆయా సంఘాలు, రైతులకు కేటాయించారు. మొత్తం మీద గుడివాడ రైతు బజారులో మాత్రం డ్వాక్రా సంఘాలకు ఎస్టేట్ అధికారులు సైతం వణికిపోతున్నారు. వీళ్ళంతా రాజకీయ పలుకుబడితో, చోటా రౌడీలతో బెదిరించడం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిస్తామంటూ భయపెట్టేసి పదేళ్ళకుపైగా పీఠం వేసుక్కూర్చున్నారు. ధరలు, తూకాలు, నాణ్యత తదితర విషయాల్లో వీళ్ల జోలికి వెళ్ళే పరిస్థితి కనిపించడం లేదు. వాస్తవానికి వీరంతా స్థానిక, పరిసర ప్రాంతాలలో పండని బంగాళదుంప, క్యారెట్, సోయాబీన్, అల్లం, టమోటా తదితర కూరగాయలతోపాటు పలు ఉత్పత్తులు అమ్ముకోవాల్సి ఉండగా సర్వస్వం తమదే అన్నట్టుగా రైతులను సైతం బెదిరించేస్తారు. ఇక్కడ డ్వాక్రా సంఘాలు తాము స్వయంగా నడుపుకుంటూ ఆర్థిక పరిపుష్టి సాధిస్తే కొంత మెరుగు. బినామిలకు తాకట్టు పెట్టడం, లక్షల రూపాయలు కట్టబెట్టేయడం లాంటి వ్యవహారాలు కూడా నడిచినట్టు విశ్వసనీయ సమాచారం. గతంలో వీరిపై నిబంధనలు విధించే సాహసం చేసిన ఒక ఎస్టేట్ అధికారిపై ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించారు. తదుపరి ఆ కేసు నిరూపితం కాకపోవడం గమనార్హం. మరో ఎస్టేట్ అధికారి వీళ్ళ దెబ్బకు మూ టాముల్లె సర్దేశాడు. ఇందులో డ్వాక్రా సంఘాల స్టాళ్లను అడ్డదారిలో కొనుగోలు చేసి నడుపుకుంటున్న కొందరు వినియోగదారు లనుసైతం దూషించేందుకు వెనుకాడరు. వికలాంగుల స్టాళ్లలోనూ బినామీలు తిష్ఠ వేశారు. జేసీగా సురేష్‌కుమార్ ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో ఇక్కడ మూడు దుకాణాలను వికలాంగులకు కేటాయించారు. కాలక్రమంలో అవి బినామీల చేతికి చిక్కాయి. ప్రస్తుతం గుడివాడ రైతు బజారులో ఆయా దుకాణాల్లో తిష్ఠ వేసిన బినామీలు రాచరికం వెలగబెడుతూ రైతులను సైతం బెదిరస్తున్నారని సమాచారం. జిల్లా అధికారులు దీనిపై దృష్టి సారించి డ్వాక్రా సంఘాల స్టాళ్లను మూడేళ్ళకోసారి మార్చినట్టయితే మరిన్ని డ్వాక్రా సంఘాల మహిళలకు ఉపాధి లభించే అవకాశాలు మెరుగుపడతాయి.

చకచకా మహాశివుని విగ్రహ నిర్మాణ పనులు



పెదకళ్లేపల్లి (మోపిదేవి): దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన పెదకళ్లేపల్లిలోని దుర్గానాగేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేస్తున్న భారీ మహాశివుని విగ్రహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దేవస్థానం నిధులు, దాతల సహకారంతో రూపుదిద్దుకుంటున్న 30 అడుగుల మహాశివుని విగ్రహ ఏర్పాటు పనులు చివరి దశకు చేరుకున్నాయి. మహాశివుని విగ్రహం, స్వామిని దర్శించుకునేందుకు వీలుగా ఇక్కడ మెట్లు ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వస్తే విగ్రహం నిర్మాణ ప్రదేశం సుందరీకరణ చేయనున్నట్లు ఈవో ఎం.శారదాకుమారి తెలిపారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.

పంట కనుమరుగు

- కైకలూరు మండలంలో తగ్గిన సాగు
- గతంలో 25 వేల ఎకరాల్లో వరి
- మూడువేల ఎకరాలకు పరిమితం
- చెరువుల తవ్వకానికి మొగ్గు
- రైతుకు ప్రోత్సాహం అవసరం



వింజరంలో పచ్చని పంట పొలాలు



వదర్లపాడులో పంట పొలాన్ని చేపల చెరువుగా మారుస్తూ...

కైకలూరు : గతంలో సార్వా, దాళ్వా రెండు పంటలతో పల్లె ప్రజలు జీవనం సాగించే వారు. రాను రాను నీటి కొరత ఏర్పడడంతో సార్వా పంట మాత్రమే రైతులు పండిస్తున్నారు. వర్షం పడితేనే పంటలు పండించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడడం, లాభసాటిగా లేకపోవడంతో రైతులకు చేపల చెరువులపై ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం వేలాది ఎకరాలు చెరువులుగా మారిపోయాయి. కైకలూరు మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు 20 గ్రామాల్లో సుమారు 25 వేల ఎకరాల భూముల్లో వరి సాగు చేసేవారు. పది సంవత్సరాల క్రితం 10 వేల ఎకరాల్లో వరిపండించే వారు. ఇప్పుడు కేవలం మూడు వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగవుతోంది. వర్షాభావం, నీరు లేకపోవడంతో మురుగు కాల్వలపై ఆధారపడి పచ్చని పంట పొలాలను చేపల చెరువులుగా మార్చేస్తున్నారు. గత మూ డేళ్లలో కాలంలో మూడు వేల ఎకరాలు చెరువులుగా మారిపోయాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భావితరాల ప్రజలకు ఈ ప్రాంతంలో పూర్వం వరి పంటలు పండించే వారని చెప్పుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులు ఇ-క్రాప్ ద్వారా మండలంలోని వదర్లపాడు, శీతనపల్లి, వరహాపట్నం, రాచపట్నం, గోపవరం, వేమవరప్పాడు, తామరకొల్లు, వింజరం, ఆచవరం, శ్యామలాంబపురం గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాల్లో వరిసాగు జరుగుతున్నట్లు గుర్తించారు. కొన్ని గ్రామాల్లో ఐదు నుంచి పది ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. సకాలంలో నీరు రాక నష్టాలను చవిచూస్తున్నారు. వర్షపు నీరు, మురుగు కాల్వలోని నీటితో చెరువులను నింపి ఉన్న నీటినే రీసైక్లింగ్ చేస్తూ రెండు, మూడు సంవత్సరాలు పాటు అదే నీటితో చేపల సాగు చేస్తూ అదాయ వనరులను సమకూర్చుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న మూడు వేల ఎకరాల భూములు ఇసుక నేలలు. నీటి వనరులు లేకపోవడంతో రైతులు చేపల చెరువులను తవ్వేందుకు సాహసించ లేక సార్వా పండిస్తున్నారు. వరి పంట పండించే రైతులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి మరిన్ని ప్రోత్సాహాలను అందచేసి పచ్చని పంట పొలాలను రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.


గ్రాడ్యుయేషన్ పట్టాలు అందుకుంటున్న విద్యార్థులు


గ్రాడ్యుయేషన్ ఉత్సవానికి వెళుతున్న ఎస్‌ఓడిలు, డీన్‌లు, మేనేజ్‌మెంట్

విద్యార్థుల కవాతు


ఉదయ్‌భాస్కర్‌ను సన్మానిస్తున్న కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు

యువతకు సామాజిక బాధ్యత ఉండాలి

● ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పి.ఉదయభాస్కర్ ● ఘనంగా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల స్నాతకోత్సవం

గుడ్లవల్లేరు : డిగ్రీలు పూర్తి చేసుకున్న యువతరానికి సామాజిక బాధ్యత ఉండాలని, ప్రభుత్వరంగ సంస్థల్లోనైనా, ప్రైవేట్ రంగంలోనైనా ఉద్యోగాలు చేసేటప్పుడు సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చేసే వృత్తిలో అంకితభావంతో పనిచేసినప్పుడు వ్యక్తిగత విజయాలేకాక దేశాభివృద్ధికి కూడా ఎంతో తోడ్పడుతుందని ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పి.ఉదయభాస్కర్ అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 16వ స్నాతకోత్సవంలో ఉదయ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉదయభాస్కర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ కొన్ని దశాబ్దాలుగా ఎక్కడికి వెళ్లినా మనది అభివృద్ధి చెందిన దేశం అనే చెబుతున్నారు. మనది అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నేటి తరం యువతపై ఉందని ఆయన అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడానికి క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర అభ్యసనం, సేవాభావం అవసరమన్నారు. విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల పేరును మరిచిపోకూడదని, తాము చదువుకున్న కళాశాల ఖ్యాతిని తమ ద్వారా గుర్తింపులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఉత్తమ ప్రమాణాలను అందించడానికి చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ సంద్భంగా తొలుత ఆయనకు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల బ్యాండ్ ట్రూప్‌చే గౌరవ వందనం సమర్పించారు. స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిని స్నాతకోత్సవ గౌరవ లాంఛనాలతో విద్యార్థుల బ్యాండ్ ట్రూప్ కవాతుల నడుమ వేదిక వద్దకు హెచ్‌వోడీఏలు, డీన్‌లు, కళాశాల యాజమాన్యం తోడ్కొని వెళ్ళారు. అనంతరం 2016-17 విద్యా సంవత్సరంలో పట్టభద్రులైన విద్యార్థులకు ప్రొవిజినల్ డిగ్రీ సర్టిఫికెట్‌లను ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో-సెక్రెటరీ వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రెసిడెంట్ వల్లభనేని సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు, కళాశాల అడ్వైజర్ డాక్టర్ ఎస్.ఆర్.కె.రెడ్డి, నాగేశ్వరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు, డీన్ విభాగాధిపతులు, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్స్, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న గ్రాడ్యుయేషన్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు గీతిక


జిల్లాస్థాయిలో రెండోస్థానంలో నిలిచిన దివిగీతికతో కోచ్

నూజివీడు టౌన్: జిల్లా యోగాసన పోటీల్లో నూజివీడు విద్యార్థిని రెండోస్థానంలో నిలిచింది. నూజివీడు యోగా పాఠశాలకు చెందిన దివి గీతిక విజయవాడ యోగా అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో దాదాపు 100 మంది యోగాక్రీడాకారులతో తలపడి అండర్ -14 విభాగంలో జిల్లాస్థాయిలో రెండోస్థానంలో నిలిచి, వచ్చేనెల 9 నుంచి 11వ తేదీవరకు తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమప్రతిభా పాటవాలు కనబర్చిన క్రీడాకారిణిని కోచ్ టి.సాయి ప్రసన్నలక్ష్మి, యోగా స్కూల్ వ్యవస్థాపకులు వెంకట్‌కుమార్‌లు అభినందించారు.

క్రీడల్లో ప్రావీణ్యంతో ట్రిపుల్‌ఐటీలో సీటు



నూజివీడు టౌన్: బాస్కెట్‌బాల్ క్రీడలో ప్రావీణ్యం ట్రిపుల్‌ఐటీ సీటును సాధించింది. నూజివీడుకు చెందిన రామిశెట్టి శ్వేత బాస్కెట్‌బాల్ క్రీడాకారిణిగా జాతీయస్థాయిలో క్రీడాకారిణిగా పేరు తెచ్చుకోవడమేకాక పదోతరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించడంతో శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీలో స్పోర్ట్స్ కోటాలో సీటుసాధించినట్లు వి.టి.హెచ్.కోచ్ వి.నాగరాజు తెలిపారు. బాస్కెట్‌బాల్లో సబ్‌జూనియర్, యూత్ విభాగాల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడల్లో ఆరుసార్లు ఆమె పాల్గొని జాతీయ పతకాలను సాధించిందన్నారు.

భక్తులతో పోటెత్తిన ముత్యాలమ్మ దేవస్థానం

● పది వేల నిమ్మకాయలతో అలంకారం ● ప్రభలతో మొక్కులు, గండదీపాలు, బోనాల సమర్పణ ● జలబిందెలతో అభిషేకాలు


10వేల నిమ్మకాయలతో ముత్యాలమ్మకు అలంకారం


భక్తులతో కిక్కిరిసిన ముత్యాలమ్మ దేవస్థానం

జగ్గయ్యపేట: పట్టణంలో ముత్యాలమ్మ దేవస్థానంలో శ్రావణ మాస ఉత్సవాలు చివరి దశకు చేరుకోవటంతో ఆదివారం భక్తులతో పోటెత్తింది. చివరి ఆదివారం కావటంతో అమ్మవారికి, ముఖ మండపానికి 10వేల నిమ్మకాయలతో అలంకారం చేశారు. భక్తులు అమ్మవారికి గండ దీపాలు సమర్పించారు. జలబిందెలతో కన్నె పిల్లలు అమ్మవారికి వార పోశారు. ప్రభలు కట్టుకుని వచ్చి ఊరేగింపుగా కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వచ్చి భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పలువురు మహిళలు బోనాలు భక్తిపూర్వకంగా సమర్పించారు. మొక్కులు తీర్చుకునేందుకు, గండదీపాలు సమర్పించేందుకు, బోనాలు అర్పించేందుకు వచ్చిన భక్తులతో ముత్యాలమ్మ గుడి వీధి కోలాహలంగా తిరునాళ్ల వాతావరణం ప్రతిబింబించింది. శ్రావణమాస ఉత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక వాసవి కన్యక పరమేశ్వరి కల్యాణ మండపంలో భక్తులు, పూజాదాతలకు అన్న సంతర్పణ చేశారు. దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కొత్తా రమేష్, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్, పిచ్చయ్య తదితరులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేశారు.

ఘనంగా బోనాలు


ముత్యాలమ్మకు పొంగళ్లు తీసుకెళుతున్న మహిళలు

జగ్గయ్యపేటరూరల్: శ్రావణమాసం ఆఖరి ఆదివారాన్ని పురస్కరించుకుని గౌరవరం గ్రామంలో ముత్యాలమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు. మహిళలు పెద్దయెత్తున జలబిందెలు తీసుకుని గ్రామంలో ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, మేళతాళాలు, డప్పుకళాకారుల విన్యాసాలతో ఆద్యంతం పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు.

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రాజీవ్ గాంధీ

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

మచిలీపట్నం-రూరల్: భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి దక్కుతుందని మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి రామిశెట్టి ప్రసాద్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశానికి పిన్న వయస్సులో రాజీవ్ ప్రధాని బాధ్యతలు చేపట్టి అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడిపించి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ పరిపాలనలో దేశంలో శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. దీని ఫలితమే నేడు ప్రజలకు కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం రైతు బజార్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ ధర్మారావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు ఎన్.కుమారి, బందారు సాంబశివరావు, ఇసాఖ్, అఫ్జల్‌బేగ్, పెరిశెట్టి నాగరాజు, కల్లు వెంకటేశ్వరరావు, అమ్మాజీ, కురాళ్ల రాజాప్రవీణ్, రజియా సుల్తానా, హైదర్, చిలుకోటి ప్రసాద్, శామ్యుల్, తదితరులు పాల్గొన్నారు.


రైతుబజార్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఫణికుమార్

ఘనంగా ఆనందసూర్య జన్మదినోత్సవం

మచిలీపట్నం-టౌన్: ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక అర్చనలు జరిపారు. ఆయుష్య హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కార్పొరేషన్ బందరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పి.వి. ఫణికుమార్ మాట్లాడుతూ, బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆనందసూర్య చేసిన కృషి మరువలేమన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల పేద బ్రాహ్మణ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు ఉపకార వేతనాలు అందిస్తున్నారని, పేద బ్రాహ్మణుల స్వయం ఉపాధికి రుణాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చిలకలపూడి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిస్కెట్లు, పళ్ళు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రహ్మణ్యం, సంఘ సభ్యులు చోడవరపు ప్రసూన, లలిత, అంబటిపూడి నాగలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వెంట్రప్రగడ ప్రసాద్, వృద్ధాశ్రమం నిర్వాహకులు కరెడ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే ముస్లింల అభివృద్ధి

మచిలీపట్నం-టౌన్: తెలుగు దేశం ప్రభుత్వం హయాంలోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి జరుగుతోందని 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం అన్నారు. ఆదివారం 10వ వార్డులో జరిగిన మైనార్టీల సమావేశంలో ఆమె మాట్లాడారు. మైనార్టీలకు దుల్హాన్ పథకం కింద 50 వేలు, విదేశీ విద్య పథకం కింద 10 లక్షలు ప్రభుత్వం అందచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అమీర్ బాషా, షేక్ హుస్సేన్, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ షేక్ గౌసియా బేగం, తదితరులు

తాగునీరు, డ్రైయిన్లకు రూ.68 కోట్లతో టెండర్లు

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో తాగునీరు, డ్రైయిన్ల అభివృద్ధికి రూ.68 కోట్లతో టెండర్లు పిలుస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 5వ వార్డులో నిర్మించనున్న సర్వీసు రిజర్వాయర్ పనులకు మంత్రి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ కాలం పంపుహౌస్ పట్టణ తాగునీటి అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో తరకటూరు వద్ద సమ్మర్ స్టోరేజి ట్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణం నలు దిక్కులా పంప్‌హౌస్‌లు ఏర్పాటు చేసి పట్టణంలో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు డ్రెయిన్‌లోకి పంపింగ్ చేయడం జరుగుతోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కమిషనర్ జస్వంతరావు, నాయకులు ఇలియాస్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.


ఐదో వార్డులో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర

వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షునిగా సత్యసాయిబాబు


సత్యసాయిబాబు

మచిలీపట్నం-టౌన్: విశ్వహిందూ పరిషత్ బందరు పట్టణశాఖ అధ్యక్షునిగా న్యాయవాది సిద్ధినేని సత్యసాయిబాబు ఎన్నికయ్యారు. స్థానిక మహతి కళావేదికపై ఆదివారం బందరు పట్టణ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో సత్యసాయిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు డా.బి.ధన్వంతరీ ఆచార్య ఆధ్వర్యంలో భజరంగ్‌దళ్ ప్రముఖ్‌గా యెండూరి చక్రవర్తిని నియమించారు. ఈ కార్యక్రమంలో చేవూరి రమేష్, రాజేంద్రప్రసాద్, కొనకళ్ళ వెంకటరత్నం, అల్లూరి లక్ష్మీకాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ కార్యకలాపాలకు అంతరాయం లేదు

మచిలీపట్నం-రూరల్: తపాలా శాఖలో ఆల్ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్‌కు చెందిన గ్రామీణ డాక్‌సేవక్ ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మె చేస్తున్నారని, అయినా తపాలా శాఖ ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు మచిలీపట్నం తపాలా సూపరింటెండెంట్ సిహెచ్.సూర్యనారాయణ ఆదివారం తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, సుకన్య సమృద్ధి ఖాతాలు, రికరింగ్ డిపాజిట్, గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రీమియం కట్టదలచినవారు సమీపంలోని సబ్ పోస్టాఫీసు, లేదా హెడ్ పోస్టాఫీసులో జమ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్టు, మని ఆర్డర్ పంపదలిచిన వారు పిన్‌కోడ్, ఆ ఏరియాలోని సబ్ పోస్టాఫీసుల్లో సంప్రదించి బట్వాడా చేసుకోవాలని తెలిపారు.

రూ.5.40 లక్షలతో కబేళా పునరుద్ధరణ

మచిలీపట్నం-టౌన్: ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కబేళాను పునరుద్ధరించినట్టు మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. 25వ వార్డులో కబేళాకు రూ.5.40 లక్షల వ్యయంతో మరమ్మతులు చేయించారు. షెడ్ పునరుద్ధరించి నీటి వసతి కల్పించారు. ఎలక్ట్రిఫికేషన్ చేయించారు. మూతపడిన ఈ కబేళాపై 'ఆంధ్రజ్యోతి'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం దృష్ట్యా కబేళాను పునఃప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సైకం శ్రీను, నారగాని ఆంజనేయప్రసాద్, షాజహాన్, తలారి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


కబేళాను పునఃప్రారంభిస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

అంబ పలుకు.. జగదాంబ పలుకు...

సంప్రదాయ విద్యతో జీవనం సాగిస్తున్న బుడబుక్కల కళాకారులు

మచిలీపట్నం-టౌన్: పట్టణాల్లో పగటి వేషాలు, బుడబుక్కల వేషాలు, హరిదాసులు, వీధి భాగవతుల వేషాలు రానురాను తగ్గి పోతున్నాయి. వంశపారంపర్యంగా కొందరు వీటినే నమ్ముకుని వచ్చిన అరకొర ఆదాయంతో బతుకుబండి లాగిస్తున్నారు. కొందరు బుడబుక్కల వేషధారులు పట్టణంలో శివుని స్తుతిస్తూ తిరుగుతున్నారు. మెడలో రుద్రాక్షలు, ఒక చేతిలో శంఖం, మరో చేతిలో చిన్నపాటి డమరుకాన్ని మోగిస్తూ అందరూ సుఖంగా ఉండాలని దీవిస్తున్నారు. వారి పాటలో లయ, తాళం కనబడుతుంది. స్థానిక హౌసింగ్ బోర్డులో నివసిస్తున్న పెదాల శ్రీను, చిన్నా, దారుల కోటేశ్వరరావు వంశపారంపర్యంగా అబ్బిన ఈ విద్యనే నమ్ముకున్నారు. తెల్లవారుజామున 5 గంటలకే పట్టణంలో తిరుగుతూ శివుని కీర్తిస్తూ వాయిద్యాలు వాయిస్తూ అందరినీ నిద్ర లేపుతారు. ఇలా వీరి జీవితాలు శివగానం చేస్తూ భిక్షాటన చేసుకోవడానికే పరిమితమయి పోయింది. తమవంటి పేద కళాకారులకు ఒక నీడపట్టు కల్పించాలని, కళాకారులకు ఇచ్చే పింఛను ఇప్పించాలని కోరుతున్నారు.


పట్టణంలో తిరుగుతున్న బుడబుక్కల కళాకారులు

ముగిసిన గంగానమ్మ ప్రతిష్టా మహోత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్: భక్తులు వేప మండలు పట్టుకుని పూనకాలతో నృత్యం చేస్తుండగా మేళ తాళాల మధ్య నవీన్ మిట్టల్ కాలనీలో ఆదివారం గంగానమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా ముగిశాయి.

ఈ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సర్పంచ్ జొన్నలగడ్డ పాండురంగారావు, టీడీపీ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, మత్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ స్వర్ణోత్సవాలు

మచిలీపట్నం-టౌన్: ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నేషనల్ మజ్దూర్ యూనియన్ 50 ఏళ్ల పాటు కార్మికులసమస్యలను పరిష్కరించడానికి కృషి చేసిందని ఎన్‌ఎంయూ రీజనల్ చైర్మన్ మండవ ప్రసాద్ అన్నారు. ఎన్‌ఎంయూ కార్యాలయంలో ఆదివారం స్వర్ణోత్సవాలు జరిగాయి. ఎన్‌ఎంయూ బందరు డిపో అధ్యక్షుడు వి.వి.రావు, కార్యదర్శి వడ్డి నాంచారయ్య, సిహెచ్.సుబ్బారావు, శిరీష్, నరసింహారావు, ప్రసాద్, ఎస్.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎంయూ స్వర్ణోత్సవాలలో మాట్లాడుతున్న రీజనల్ చైర్మన్ మండవ ప్రసాద్

పట్టణంలోని పేదలకు ఆరువేల పక్కా ఇళ్లు

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్: పట్టణంలోని పేదలకు ఆరువేల పక్కా ఇళ్లు కట్టించి ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక టౌన్‌హాలులో ఆదివారం రాత్రి టీడీపీ పట్టణ నాయకులు, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పేదలకు జి+3 ఇళ్లు నిర్మించేందుకు శారదానగర్, రుద్రవరంలో భూములు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు నారగాని ఆంజనేయప్రసాద్, కొట్టె వెంకట్రావు, కోఆప్షన్ సభ్యుడు గనిపిశెట్టి గోపాల్, నాయకులు కొనకళ్ల బుల్లయ్య, ఇలియాస్‌భాషా, తాతయ్య, పిపళ్ల కాంతారావు, బోలెం హరిబాబు, కుంచేనాని తదితరులు పాల్గొన్నారు.



పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

సమాచారం

రైలు

సమయం	రైలు నెంబరు	సర్వీసు
బందరు-విజయవాడ ప్యాసింజరు	77208	తె.గం. 2.55
బందరు-విజయవాడ ప్యాసింజరు	77270	తె.గం.4.30
బందరు-విజయవాడ ప్యాసింజరు	77212	ఉ.గం.7.15
బందరు-గుడివాడ ప్యాసింజరు	77234	ఉ.గం.10.15
బందరు-విజయవాడ ప్యాసింజరు	27262	ఉ. గం.11.50
బందరు-గుడివాడ ప్యాసింజరు	77216	మ.గం.2.30
మచిలీపట్నం - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (సోమ, బుధ, శుక్ర)	17211	మ.గం.3.15
బందరు-విజయవాడ ప్యాసింజరు	77218	సా.గం.5.20
మచిలీపట్నం-తిరుపతి ఎక్స్‌ప్రెస్	17402	సా.గం.6.55
బందరు-గుడివాడ ప్యాసింజరు	77220	రాత్రి గం.7.20
మచిలీపట్నం- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	17249	రా.గం.8.30
మచిలీపట్నం-విశాఖపట్నం ప్యాసింజర్	57229	రా. గం.9.10

ప్రయాణీకులకు ఏదైనా సమాచారం కావాల్సి వస్తే స్టేషన్ మాస్టార్ 0872-223684 కు ఫోన్ చేయవచ్చు

బస్సు

సమయం	బస్సుసర్వీసు
తె.గం.4.00	బందరు-కాకినాడ ఎక్స్‌ప్రెస్
తె.గం.5.00	బందరు-తిరువూరు ఎక్స్‌ప్రెస్
తె.గం.5.30	బందరు-రాజమండ్రి ఎక్స్‌ప్రెస్
ఉ.గం.7.00	బందరు-తిరుపతి సూపర్ లగ్జరీ
ఉ.గం.7.40	బందరు-నరసాపురం ఎక్స్‌ప్రెస్
ఉ.గం.8.30	బందరు-రాజమండ్రి ఎక్స్‌ప్రెస్
ఉ. గం.9.45	బందరు-తిరువూరు ఎక్స్‌ప్రెస్
ఉ.గం.11.00	బందరు-బెంగుళూరు సూపర్ లగ్జరీ
సా.గం.4.00	బందరు-తిరుపతి సూపర్ లగ్జరీ
సా.గం.5.10	బందరు-రాజమండ్రి ఎక్స్‌ప్రెస్
రాత్రి.గం.6.00	బందరు-విశాఖపట్నం సూపర్ లగ్జరీ
రాత్రి.గం.7.00	బందరు-విశాఖపట్నం సూపర్ లగ్జరీ
రాత్రి.గం.8.00	బందరు-విశాఖపట్నం సూపర్ లగ్జరీ
రాత్రి.గం.8.45	బందరు-జీడిమెట్ల సూపర్ లగ్జరీ
రాత్రి.గం.9.00	బందరు-కెపిహెచ్‌బి ఇంద్రా ఎసి
రాత్రి.గం.9.15	బందరు-బాచుపల్లి(హైదరాబాద్)సూపర్‌లగ్జరీ
రాత్రి.గం.9.30	బందరు-బిహెచ్‌ఇఎల్ సూపర్ లగ్జరీ
రాత్రి.గం.9.45	బందరు-ఇసిఐఎల్ సూపర్‌లగ్జరీ
రాత్రి.గం.10.00	బందరు-బిహెచ్‌ఇఎల్ సూపర్‌లగ్జరీ

బస్సుల సమాచారం కోసం 08672-227000

రైతుబజార్ ధరలు



టమాటో 38.00, వంగ 26.00 బెండ 18.00, పచ్చిమిర్చి 18.00, కాకర 14.00, బీర 14.00, క్యాబేజి 18.00, క్యారెట్ 46.00, దొండ 17.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 22.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 12.00, సొర 5, పొట్ల 10, అరటి 8, చిక్కుడుకాయలు 22, చామ 26.00, మునగ 5, ఆకుకూరలు కట్ట 2.00, కంద 24.00, బీట్‌రూట్ 22.00, కీరదోస 20.00, బీన్స్ 50.00, కాప్సికం 46.00, అలచంద 24.00, విడి గోంగూర కేజి 40.00, చిలకడదుంప 22.00, నిమ్మకాయలు 12.00, బొప్పాయి 15.00, కొత్తిమీర 10, పొదీనా 6, మామిడి 10, కొబ్బరికాయలు 16, అల్లం కేజి 62.00, వెల్లుల్లి కేజి 70.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 20 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 20 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 20 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 20 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

ఆరు తాగునీటి రిజర్వాయర్ల నిర్మాణం



4వ వార్డులో ట్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎమ్మెల్సీ అర్జునుడు, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 13, 14 ఆర్థిక సంఘ నిధులతో ఆరు రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాలుగో వార్డులోని సర్కారుతోటలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, ఈ రిజర్వాయరు నాలుగు వార్డుల్లోని ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు బత్తిన దాసు, నారగాని ఆంజనేయప్రసాద్, చలమలశెట్టి లక్ష్మీమాధురి, కొట్టె వెంకట్రావు, అన్నపూర్ణమ్మ, నాయకులు ఇలియాస్‌భాషా, పిపళ్ళ కాంతారావు, బసవ పూర్ణచంద్రరావు, ఉమా, రమేష్, కుంచేనాని తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పీఆర్‌సీ, డీఆర్ బకాయిలు విడుదల చేయాలి

అవనిగడ్డ : పెన్షనర్లకు రావాల్సిన 2015 పీఆర్‌సీ బకాయిలు, 2017 డీఆర్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ దివి యూనిట్ డిమాండ్ చేసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సర్వసభ్య సమావేశం దివి యూనిట్ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. 2015 పీఆర్‌సీ అగర్వాల్ కమిటీ సిఫార్సు మేరకు 70, 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లందరికీ క్వాంటమ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, ఫుల్ పెన్షన్‌ను రిటైర్ అయిన తర్వాత 15 సంవత్సరాలకు కాకుండా 10 సంవత్సరాలకే ఇవ్వాలని, పెన్షనర్స్ అందరికీ ఫెస్టివల్ అడ్వాన్స్‌ను రూ.10 వేలు ఇవ్వాలని, 5 లక్షల వరకు ఆదాయం వచ్చే పెన్షనర్‌కు ఇన్‌కంటాక్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. తొలుత సంతాప తీర్మానాలను ఆమోదించి ఆర్థిక నివేదికలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు.

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతుందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒక్కొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్టు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క బారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో పెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించా. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు

పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్ళు దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించకపోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వ రరెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు

ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21, 69,108ను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

రిజర్వాయర్ మరమ్మతులకు రూ.43 లక్షలు మంజూరు

పెడన: స్థానిక పురపాలక సంఘ కార్యాలయం పక్కనున్న తాగునీటి రిజర్వాయర్ మరమ్మతులకు ప్రభుత్వం రూ.43 లక్షలు మంజూరు చేసినట్లు మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, 20వ వార్డు కౌన్సిలర్ యర్రా నాగరాజు తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల నిర్మించిన కొద్ది కాలానికే దెబ్బతిన్న ఈ రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయించాలని ఎంతో కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ మేరకు ప్రభుత్వం రిజర్వాయర్ మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

గుడ్డు.. మోయలేని భారం

- కష్టమంటున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు
- ఉచితంగా అందించాలంటూ వేడికోలు



విద్యార్థికి గుడ్డు వడ్డిస్తున్న నిర్వాహకులు

పెడన రూరల్: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న కోడి గుడ్లను ఉచితంగా అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు కోరుతున్నారు. మండలంలో ఉన్న 68 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సుమారు 3800 మంది విద్యార్థులున్నారు. వీరికి ప్రభుత్వ సూచనల మేరకు వారానికి మూడు గుడ్లను నిర్వాహకులు వడ్డిస్తున్నారు. కోడిగుడ్లను ప్రభుత్వమే ఏజెన్సీల ద్వారా సరఫరా చేస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరి భోజనానికి రూ.5.35, 6 నుంచి 10వ తరగతి వరకు రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే గుడ్డు వేసిన రోజు ఒక్కో గుడ్డు ధర రూ.2.65 చొప్పున తగ్గించి చెల్లిస్తామన్నట్లు నిర్వాహకులు తెలియజేస్తున్నారు. అయితే గత జూన్ నుంచి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.6.48, హైస్కూల్ విద్యార్థులకు రూ.8.58 చెల్లించేందు కు ప్రభుత్వ అనుమతులు మంజూ రైనా ఇంత వరకు అదనపు బిల్లులు అందలేదని నిర్వాహకులు తెలిపారు. ఇప్పుడు గుడ్డు పేరుతో రూ.2.65 తగ్గించి ఇస్తామంటున్నారని వారు వాపోతున్నారు. కొన్ని పాఠశాలల్లో గ్యాస్ పొయ్యిలు ఇచ్చారు కానీ సబ్సిడీ గ్యాస్ మంజూరు కాలేదని తెలిపారు. దీంతో కట్టెల పొయ్యి పైనే వంట చేస్తున్నారు. అంగన్‌వాడీ పాఠశాలల మాదిరిగా కోడి గుడ్లు ఉచితంగా సరఫరా చేయాలని, బిల్లుల్లో కోతలు విధించరాదని నిర్వాహకులు కోరు తున్నారు. దీనిపై ఈనెల 28వ తేదీన కలెక్టరేట్‌ల ముందు ధర్నా నిర్వహించేందుకు ఏజెన్సీ సంఘాలు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

నామినేటెడ్ పదవులపై.. ఆశలు

కృత్తివెన్ను: టీడీపీ మండల అధ్యక్షుడు గుడిశేవ కనకయ్య మృతితో కొన్ని నామినేటెడ్ పదవులు కీలకంగా మారాయి. ప్రస్తుతం ఈ పదవులపై పార్టీలో కీలక చర్చలు జరుగుతున్నాయి. సుమారు 30 ఏళ్ల పాటు పార్టీలో నమ్మకంగా కొనసాగిన కనకయ్యకు మల్లీశ్వరం మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు మార్గం సరాళం చేశారు. ఇంతలోనే రోడ్డు ప్రమాదంలో కనకయ్య మృతి చెందారు. కనకయ్య అకస్మిక మృతితో ఆ పదవులు ఎవర్ని వరిస్తాయోనన్న ఆతృత పార్టీ శ్రేణుల్లో నెలకొంది. ఏఎంసీ పదవిని కనకయ్య సతీమణి, మాజీ ఎంపీపీ గుడిశేవ మహాలక్ష్మికి ఇవ్వాలని కొందరు కనకయ్య సంతాప సభలో ఎమ్మె ల్యేను కోరినప్పటికీ పార్టీ అభిప్రాయం మేరకే నిర్ణయాలు తీసుకుంటామని కాగిత బదులిచ్చారు. కనకయ్యకు ఏఎంసీ పదవి ఇస్తున్నారు కాబట్టి పార్టీ మండల అధ్యక్షుడి పదవి తమకు ఇవ్వాలని పార్టీ నాయకులు కూనసాని వెంకటరత్నరావు, పిన్నెంటి రత్తయ్యలు గతంలోనే ఎమ్మెల్యేను కోరారు. ఇంతలోనే కనకయ్య మృతి చెందటంతో పార్టీ మండల అధ్యక్షుడి పదవి వారిలో ఒకరికి ఇస్తారన్న ఆశాభావం కొందరిలో వ్యక్తమవుతుంటే, వారితో పాటు తాజాగా మరో ఇద్దరు నాయకుల పేర్లు కూడా తెర మీదకు వచ్చాయి. క్రియాశీలకంగా మారిన ఏఎంసీ, మండల అధ్యక్ష పదవుల కోసం నాయకులు చేస్తున్న పైరవీలతో అందరిలో ఉత్కంఠం నెలకొంది. కానీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు మాత్రం పార్టీ శ్రేణులంతా ఎవర్ని ఎన్నుకుంటారో వారికే పదవులను కట్టబెడతామని, పార్టీ బలోపేతమయ్యే దిశగానే సమర్థులకే పదవులు కేటాయిస్తామని తెలియజేస్తున్నారు.

పైడమ్మ ఆలయ కమిటీలకు సన్మానం



స్వర్ణ కిరీటాన్ని రూపొందించిన హరికృష్ణ, రాధ దంపతులను సన్మానిస్తున్న కమిటీల సభ్యులు

పెడన: భక్తులు విరాళంగా అందజేసిన రూ.25 లక్షలతో పైడమ్మకు స్వర్ణకిరీటాన్ని తయారు చేయించడంలోను, ఆ కిరీటాన్ని ఆమెకు అలంకరింప చేయడంలోను విశేష కృషి చేసిన ట్రస్టు బోర్డు, అభివృద్ధి కమిటీల సభ్యులకు స్థానిక కొత్తపేటలోని పైడమ్మ దేవస్థానంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. తొలుత మునిసిపల్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ఈవో జక్కా ధర్మారాయుడు, ట్రస్టుబోర్డు చైర్మన్ తోట నాగేశ్వరరావు, సభ్యులు పడవల పైడేశ్వరరావు, దాసరి నాగు, శ్రీకాకుళపు సుబ్బారావు, కొల్లూరి రాధాకృష్ణ, మురాల ప్రసాద్, తోట రామారావులను పలువురు సత్కరించారు. అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులు తోట పైడేశ్వరరావు, ఊటుకూరి ప్రకాశరావు, తోట హరిబాబు, మోటమర్రి రమేష్, తమ్మన సుబ్బారావు, తోట మునిలి, తోట మహశ్రీకుమార్ సత్కరించారు. అనంతరం స్వర్ణ కిరీటాన్ని తయారు చేసిన తెనాలికి చెందిన బియ్యపు హరికృష్ణ, రాధ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ మహిమాన్వితురాలైన పైడమ్మకు స్వర్ణ కిరీటం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రావణమాసంలోనే కిరీటాన్ని అమ్మవారికి అలంకరించాలన్న కమిటీల దృఢ నిశ్చయాన్ని దృష్టిలో పెట్టుకుని రేయింబవళ్ళు శ్రమించి అతి తక్కువ వ్యవధిలో కిరీటాన్ని తయారు చేశానన్నారు.

పైడమ్మ దేవస్థానానికి పోటెత్తిన భక్తులు...

పైడమ్మ దేవస్థానంకు ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి రోజు కావడం, అమ్మవారు స్వర్ణ కిరీట అలంకరణలో దర్శనమిస్తుండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కాపుల వీధికి చెందిన భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు.

రామ్మోహనరావుకు ఘన నివాళి

పెడన: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దివంగత మెట్ల రామ్మోహనరావు 18వ వర్ధంతిని మునిసిపల్ కార్యాలయ సమావేశపు హాలులో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీ సభ్యుడిగా, కౌన్సిలర్‌గా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రామ్మోహనరావు ప్రజలకు సేవలందించారని ప్రశంసించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మెట్ల గోపి పాల్గొన్నారు.

గంగానమ్మకు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు

బంటుమిల్లి: మండలంలోని మణిమేశ్వరం గ్రామంలో ఆదివారం గంగానమ్మ, సాలమ్మ దేవతలకు భక్తులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగానమ్మ ప్రతిష్ఠ అనంతరం జాతర ప్రారంభించారు. ఆదివారం ఆఖరి రోజున భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామంలోని దళితవాడలో భక్తులు చిన్న కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



మణిమేశ్వరం గ్రామంలో గంగానమ్మ, సాలమ్మ జాతర

'చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్' సాయం



వర్క్‌షాపును ప్రారంభిస్తున్న సీనియర్ పాత్రికేయుడు మల్లికార్జునశర్మ

బంటుమిల్లి: చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో మల్లంపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాపును ఆదివారం సీనియర్ పాత్రికేయుడు బండారు మల్లికార్జునశర్మ ప్రారంభించారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడు కర్రి ఏసుబాబు కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న సమయంలో చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. పదిహేనేళ్లుగా రోడ్డుపక్కన బల్ల వేసుకుని సైకిల్ రిపేరు చేసుకుంటూ ఎండకు ఎండి, వానకు తడుస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దీంతో చిరంజీవి హెల్పింగ్ ఫౌండేషన్ వారు బడ్డీ కొట్టు ఏర్పాటు చేసి సైకిల్ రిపేరు విడిభాగాలు, ఇతర సామాగ్రి అందజేశారు. ఈ నెలలో కర్నూలుకు చెందిన షేక్ గౌసియాకు రూ.20 వేలు అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రెసిడెంట్ దొండపాటి చక్రధర్ తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ యర్నం ఈశ్వర్, ఫౌండేషన్‌కు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆనంద ఆదివారం

పెడన: స్థానిక మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించారు. వివేకానంద విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులకు కబడ్డీ, కోకో పోటీలను ఉపాధ్యాయుడు ఊటుకూరి సుబ్బారావు నిర్వహించారు. మునిసిపల్ ఉద్యోగులతో వివిధ రకాల వ్యాయామాలు చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవీ సుబ్బారావు, వివేకానంద ప్రిన్సిపాల్ కె.ప్రభాకర్, ఉపాధ్యాయుడు కె.గోపి, మునిసిపల్ ఉద్యోగులు భట్ట మీనాకుమార్, వేణు, గిరిప్రసాద్, నందమూరి వెంకటేశ్వరరావు, కైలా జ్ఞానప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

25 వరకు గడువు పొడిగింపు

గుడివాడ టౌన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌస్‌ఫర్ ఆల్ పథకంలో ఎంపికైన లబ్ధిదారులు తమ వాటా కింద మున్సిపల్ కమిషనర్ పేరుమీద మూడు కేటగిరిలకు ఎంపిక చేసుకున్న లబ్ధిదారులు తమ డీడీలను ఈ నెల 25వ తేదీ వరకు ఇవ్వవచ్చని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కోరారు. ఇప్పటి వరకు 2500లకుపై లబ్దిదారులు వివిధ కేటగిరిల క్రింద డిడిలు ఇచ్చారని, ప్రజల అభ్యర్ధన మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ అధికారులతో మాట్లాడి రిక్వెస్ట్ చేసి తుది గడువు 25 వరకు కోరినట్టు చైర్మన్ యలవర్తి చెప్పారు. లబ్దిదారులందరూ గడువులోపు డిడిలు మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందచేయాలన్నారు.



గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

150 మందికి వైద్య పరీక్షలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గుడివాడకు చెందిన ప్రముఖ హార్ట్ స్పెషలిస్టు డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టర్ చెరుకూరి విష్ణువర్దన్‌లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, లయన్స్ జిల్లా ఉపగవర్నర్ వై.పి.సి. ప్రసాద్, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, చాపరాల గాంధీ ప్రసాద్, జాస్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, చాపరాల రాజేశ్వరరావు, గంటా చంద్రశేఖర్, దేవిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్



రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

గుడివాడ టౌన్: స్థానిక రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్‌లోని మూడు ప్లాట్‌ఫారంలను శుభ్రం చేశారు. బయట కాంపౌండును కూడా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఈఎన్ వరుణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం వల్ల పరిసరాల పరిశుభ్రత జరిగి రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతి వారు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం దరిచేరదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ పొట్లూరి మోహన్‌గాంధీ, ఎస్ఎస్‌సి వర్క్స్ రత్నాకర్, మజ్దూర్ యూనియన్ కార్యదర్శి మురాల లక్ష్మణరావు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శర్మ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పోలుకొండలో గంగానమ్మ జాతర

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామంలో గంగానమ్మ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా మహిళలు గ్రామంలో ఉన్న గంగానమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

బ్యాంక్, బీమా సేవలను సబ్ పోస్టాఫీసుల వద్ద పొందండి

గుడివాడ టౌన్: ఐ డాక్ సేవక్ ఉద్యోగులు నిరవధిక సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలు జరపవలసిన అన్ని సేవింగ్స్ బ్యాంక్, బీమా తదితర లావాదేవీలను దగ్గరలో ఉన్న సబ్ పోస్టాఫీసుల్లో జరుపుకోవాలని, గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ రిజిస్టర్, స్పీడ్‌పోస్టు, మనియార్డర్లు, వాల్యుపేయబుల్ సర్వీసులను కూడా సబ్ పోస్టాఫీసులో జరుపుకోవాలని తెలిపారు.



డ్యాన్సులు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉద్యోగులు



డ్యాన్స్ చేస్తున్న కమిషనర్, ఉద్యోగులు

ఉల్లాసంగా...ఉత్సాహంగా

గుడివాడ టౌన్: అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా హ్యాపీ సండే కార్యక్రమం ఆదివారం విద్యార్థుల డ్యాన్స్‌లు, పాటలు, అధికారుల నృత్యాలతో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ వారంపాటు విధులు నిర్వహించిన ఉద్యోగులు, పనులతో అలసట చెందిన కార్మికులు, చదువులో మునిగిపోయిన విద్యార్థులకు ఆదివారం హ్యాపీ సండే ఆనందంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిన మీదట ప్రతి ఆదివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కళాకారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని డ్యాన్స్‌లు, స్టెప్‌లతో ఉల్లాసంగా గడపడం అభినందనీయమన్నారు. ప్రతి ఆదివారం ఎజికె మున్సిపల్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు అలరించాయి.



చిన్నారుల డ్యాన్స్‌లు

రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించకుంటే ఆందోళన

గుడివాడ టౌన్ : కత్తిపూడి - పామర్రు జాతీయ రహదారిపై పట్టణంలోని పామర్రు రోడ్డులో ఉన్న భీమవరం రైల్వేగేట్, బందరు రైల్వేగేట్‌పై ఫ్లై ఓవర్‌లు నిర్మించకపోతే సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్.సి.పి. రెడ్డి, సీఐటీయూ నేత లక్ష్మణరావులు హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోజుకు అటు ఇటు 56 రైళ్ళ రాకపోకల వల్ల గేటు వేస్తే అరగంట వరకు గేటు తీసే పరిస్థితి లేదని, దీంతో ట్రాఫిక్ జామై సకాలంలో ఉద్యోగులు, కార్మికులు విధులకు వెళ్ళలేక పోతున్నారన్నారు. విద్యార్థులు పాఠశాలలకు, ప్రయాణికులు గమ్య స్థానాలకు వెళ్ళడానికి చాలా ఆలస్యం జరుగుతోందన్నారు. ఎంపీ కొనకళ్ళ నారాయణరావు గుడివాడ వచ్చినప్పుడల్లా త్వరలోనే ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడతామని చెప్తారని, 8 ఏళ్ళుగా ఇదేమాట చెబుతున్నప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా స్పందించడం లేదన్నారు. వ్యవసాయ పరికరాలు తయారు చేసే ఆటోనగర్ గుడివాడలో ఉన్నందున రవాణా చేయడానికి కూడా మాటిమాటికి గేట్లు మూస్తున్నారన్నారు. తక్షణం ఫ్లై ఓవర్ నిర్మించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

గుడివాడ రాజేంద్రనగర్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షురాలు తుమ్మల రత్న అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలోని వికాస్‌రెయిన్‌బో స్కూల్‌లో సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలులో విద్యా సంస్థల అధినేతలపై జరిగిన దాడిని ఖండించారు. ఆసుపత్రిలో ఉన్న వారిని పరామర్శించడానికి వెళ్ళినవారిపై దాడి చేయడం నీచమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు గొల్లపూడి మోహన్‌రావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కన్వీనర్ రాము, జిల్లా డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, విద్యా సంస్థల ప్రముఖులు చోడవరపు విజయకుమార్, ఎం. శంకర్, కె. సాంబశివరావు, కె.పి. రామకృష్ణ, భానుశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల రత్న

కూరగాయల ధరలు

టమోట	40					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	18	క్యారెట్	44	దోస	12	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	48
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ఆంధ్రజ్యోతి
గుడివాడ
5
కృష్ణా, ●సోమవారం 21 ఆగస్టు 2017
గుడివాడ । గుడివాడ రూరల్ । నందివాడ । గుడ్లవల్లేరు।

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	ప్రతిక్షణం
శ్రీలక్ష్మి :	ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ :	ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జె3) :	ఆనందోబ్రహ్మ
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

సారూ...! మాకేది 'పల్లె వెలుగు'

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ప్రజలకు చేరువలో ఆర్టీసీ అని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. ఆర్టీసీ సేవలు పట్టణాలకే పరిమితమవుతున్నాయి. గ్రామాలకు బస్సులను నడపక పోవడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.



గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలంలో 21 పంచాయతీలు, 31 గ్రామాలు ఉన్నాయి. వీటిలో 16 గ్రామాలకు ఎర్రబస్సులు లేవు. ఆర్టీసీ పల్లెవాసుల అవసరాలు తీర్చకపోవడం వల్ల ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించవలసిన అగత్యం ఏర్పడింది. గుంటాకోడూరు, శెరీగొల్వేపల్లి, పర్నాస, సీపూడి, కాశీపూడి, సిద్ధాంతం, శెరీవేల్పూరు, శెరీదింటకుర్రు, తట్టివర్రు తదితర గ్రామాలకు ఒక్క బస్సు కూడా లేదు. దశాబ్దాల నుంచి ఆర్టీసీ బస్సుకు నోచని గ్రామాలు ఎన్నో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. మేజర్ పంచాయతీలైన చౌటపల్లి, మోటూరు, దొండపాడు తదితర గ్రామాలకు ఆర్టీసీలు బస్సులు నడిపితే ప్రయాణికులకు సౌకర్యం, ఆర్టీసీకి లాభాలు చేకూరుతాయి. గతంలో మోటూరు తదితర గ్రామాలకు బస్సులను నడిపి లాభాలు రావడం లేదని ఆపివేశారు. అయితే నిర్వహణలోపం వల్ల జరిగిన నష్టమే తప్ప ఆయా గ్రామాలకు అవసరం లేకదాని పలువురు పేర్కొంటున్నారు. మల్లాయిపాలెం, బొమ్ములూరు, బిళ్లపాడు గ్రామాల పక్క నుంచి బస్సులు వెళుతున్నాయే కాని ఆయా గ్రామాలకు లోపలకు వెళ్లడం లేదు. ఇదే అదునుగా తీసుకుని ఆటోవాలాలు విజృంభించి. ఒక్కో ఆటోలో 10 నుంచి 15 మందిని ఎక్కించుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆర్టీసీ ప్రజల సంస్థ అని చెప్పుకునే ప్రభుత్వం వారికవసరమైన చోట్లకు బస్సులు నడపకపోవడం విమర్శలకు గురౌతోంది. ఒకవేళ ఒక గ్రామానికి బస్సు నడపడం వల్ల నష్టాలు వస్తాయనుకుంటే రెండు, మూడు గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ సేవలు కొనసాగించవచ్చు కదా అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఇంతవరకు బస్సు ఎరగం



మా గ్రామానికి ఆర్టీసీ బస్సు ఎప్పుడూ రాలేదు. వేరే గ్రామాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, విద్యార్థులు ఉదయం పూట గుడివాడ రావాలంటే ఆటోలనే ఆశ్రయించాల్సి వస్తుంది. అత్యవసర పరిస్థితులలో అయితే ద్విచక్ర వాహనాలు తప్ప గత్యంతరం ఉండడం లేదు.

మేకల సత్యనారాయణ, సర్పంచ్, గుంటాకోడూరు

మోటూరు మీదుగా బస్సు నడపండి



ఆర్టీసీ బస్సు లేకపోవడం వల్ల గుడివాడకు వచ్చే ట్రెయిన్‌లలో రావాల్సి వస్తుంది. అవి సమయానికి ఉండవు. గత్యంతరం లేక ఆటోలపై అధిక రేట్లు వెచ్చించి ప్రయాణం చేస్తున్నాం. ఆర్టీసీ అధికారులు స్పందించి మా గ్రామానికి మోటూరు మీదుగా ఆర్టీసీ బస్సు నడిపితే పిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటుంది.

అంగడాల గోపాలరావు, గుంటాకోడూరు

గుంతలు పూడ్చకపోతే ఆందోళన చేస్తాం

నందివాడ: జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గుంతలను పూడ్చకపోతే రోడ్డుపై పడుకొని ఆందోళన చేస్తామని గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడు కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఎం.ఎన్.కె. రహదారిపై గోతులను పూడ్చాలంటూ గ్రామస్థులతో కలిసి రోడ్డుపై కొద్దిసేపు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ గుంతలు పడి, రాళ్లు లేచి రోడ్డు ప్రమాదకరంగా మారిందన్నారు. రోజూ గుంతల్లో పడి వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రాత్రివేళల్లో రోడ్డుపై నడవాలంటే భయపడాల్సి వస్తోందని వాపోయారు. రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేయడం వలనే ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్థులు ఆరోపించారు. తక్షణమే రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి మరమ్మతులు చేయకపోతే నిరసన వ్యక్తం చేస్తామని కుమార్‌రెడ్డి, గ్రామస్థులు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనార్దనపురం వద్ద ఎం.ఎన్.కె. రహదారిపై ఉన్న గోతులను చూపుతున్న కుమార్‌రెడ్డి, గ్రామస్థులు

మల్లాయిపాలెంలో ఉచిత వైద్య శిబిరం



మల్లాయిపాలెం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెంలో వైరల్ జ్వరాలు ఉన్న దృష్ట్యా ఆదివారం వైద్య సిబ్బంది పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, సర్పంచ్ సాబెరుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు. కొంతమంది గ్రామస్థులు ఏఎన్ఎంల వద్దకు వచ్చి జ్వరాల విషయాలు తెలిపి అవసరమైన మందులను తీసుకెళ్లారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

గుడివాడ రూరల్: మల్లాయిపాలెంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. ట్యాంకర్ల ద్వారా గత వారం రోజుల నుంచి మల్లాయిపాలెం గ్రామ పంచాయతీకి తాగునీటి కోసం గ్రామస్థులకు అందరికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ సాబెరుల్లాబేగ్, కార్యదర్శి రామ్మోహన్‌రావు సహకారంతో తాగునీటిని ప్రజలకు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా గంగానమ్మ జాతర

గుడివాడ రూరల్: మండలంలో శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో గంగానమ్మ జాతరను వాడ వాడలా జరుపుకున్నారు. శ్రావణ ఆదివారం గంగానమ్మఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. బొమ్ములూరు తదితర గ్రామాలలో అమ్మవారిని ఊరేగిస్తూ ఉత్సవాలు నిర్వహించారు.

ఆరు తాగునీటి రిజర్వాయర్ల నిర్మాణం

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 13, 14 ఆర్థిక సంఘ నిధులతో ఆరు రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాలుగో వార్డులోని సర్కారుతోటలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, ఈ రిజర్వాయరు నాలుగు వార్డుల్లోని ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు బత్తిన దాసు, నారగాని ఆంజనేయప్రసాద్, చలమలశెట్టి లక్ష్మీమాధురి, కొట్టె వెంకట్రావు, అన్నపూర్ణమ్మ, నాయకులు ఇలియాస్‌బాషా, పివళ్ల కాంతారావు, బసవ పూర్ణచంద్రరావు, ఉమా, రమేష్, కుంచేనాని తదితరులు పాల్గొన్నారు.



4వ వార్డులో ట్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో ఎమ్మెల్సీ అర్జునుడు, చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

ముగిసిన గంగానమ్మ ప్రతిష్ఠా మహోత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్: భక్తులు వేప మండలు పట్టుకుని పూనకాలతో నృత్యం చేస్తుండగా మేళ తాళాల మధ్య నవీన్ మిట్టల్ కాలనీలో ఆదివారం గంగానమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచ్ జొన్నలగడ్డ పాండురంగారావు, టీడీపీ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, మత్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతుందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరికేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒకొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్టు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్రప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త



ఆరు నెలల వయస్సు తోట

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క బారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో పెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిన్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించా. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు

పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్లు దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించకపోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వ రరెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు

ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21,69,108లను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

ఆంధ్రజ్యోతి
17
కైకలూరు
కృష్ణా ● సోమవారం 21 ఆగస్టు, 2017
కైకలూరు । మండవల్లి । ముదినేపల్లి । కలిదిండి

భారీ వర్షాలతో ఆక్వా రైతుల ఆందోళన

కలిదిండి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వాతావరణంలో పలుమార్పులు సంభవించడంతో మూడురోజులుగా భారీ వర్షాలు కురవడంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ కొరత ఏర్పడి వనామి రొయ్యలు, చేపలు మృత్యువాత పడే ప్రమాదం ఉండడంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 25 వేల ఎకరాల్లో చేపల సాగు, 10 వేల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. భారీ వర్షాలు కురియడంతో చెరువుల్లో ఆక్సిజన్ కొరత ఏర్పడి రొయ్యలు నీటిలో తేలియాడుతూ మృత్యువాత పడడంతో హడావుడిగా రొయ్యలు పట్టుబడి చేస్తున్నారు. చేపలు ముట్టెలు పైకెత్తుతున్నాయి. దీంతో కొంతమంది రైతులు పట్టుబడికి రాకుండానే చిన్నసైజ్ రొయ్యలు, చేపలను హడావిడిగా పట్టుబడి చేస్తున్నారు. వేలాది ఎకరాల్లో లక్షలాది రూపాయల పెట్టుబడితో వనామి సాగు చేస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో ఆక్వా రైతులకు కంటిమీద కునుకు ఉండడంలేదు. రేయింబవళ్లు చెరువుల వద్దే ఉంటూ ఏరియేటర్లు ఉపయోగిస్తున్నారు. ఉదయాన్నే చిరుజల్లులు, మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురియడంతో చెరువుల్లో ఆక్సిజన్ కొరత ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలతో మందులను కొనుగోలు చేసి చెరువుల్లో పిచికారి చేస్తున్నారు. రొయ్యలు కౌంట్‌కు రాకుండానే పట్టుబడి చేయడంతో పెట్టుబడులు కూడా రావడంలేదని వాపోతున్నారు. ఈ ఏడాది అధిక దిగుబడులు వస్తాయని ఆశించిన ఆక్వా రైతులకు అకాల వర్షాలు నిరాశ కలిగిస్తున్నాయి.


వనామి రొయ్యలను పట్టుబడి చేసి ప్యాకింగ్ చేస్తున్న రైతులు


చెరువుల్లో ఏర్పాటు చేసిన ఏరియేటర్లు

వైభవంగా గంగానమ్మ జాతర


గంగానమ్మ కుంభోత్సవానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి, సీఐ రవికుమార్



గంగానమ్మను దర్శించుకుంటున్న భక్తులు

కైకలూరు: గంగానమ్మ జాతర మహోత్సవాలను అత్యంత వైభవోపేతంగా జరిగాయి. శ్రావణ మాస మహోత్సవాల్లో అమ్మవారి సంబరాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శ్రావణమాసం ఆఖరిరోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కుబడులను చెల్లించుకున్నారు. తీన్‌మార్ డప్పులు, మేళతాళాల మధ్యన ఊరేగింపుగా భక్తులు తరలివచ్చి, అమ్మవారికి వేడి, చలి నైవేద్యాలను సమర్పించారు. అమ్మవారికి నైవేద్యాన్ని వివిధ రకాల పిండి వంటలతో కుంభోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దూలం నాగేశ్వరరావు, కైకలూరు సీఐ వి.రవికుమార్, జట్టి శ్యామ్ కుమార్, తెలగంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పూల రామచంద్ర రావు, నిమ్మల సాయి తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యుడు తులసీపూర్ణ అమ్మవారికి విశేష పూజలను చేశారు. సభ్యులు కోటి పాండు, జి. నరసింహారావు, పి. వెంకటేశ్వరరావు, అంజి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

కోరిన కోర్కెలను తీర్చే గంగానమ్మ

కైకలూరు: కోరిన కోర్కెలను తీర్చే గంగానమ్మ ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం కైకలూరు మండలం పందిరిపల్లిగూడెంలో గంగానమ్మ సంబరాలను నిర్వహించారు. తీన్‌మార్ డప్పులు, విచిత్ర వేషధారణలో, భారీ బాణాసంచా, వివిధ అమ్మవార్ల వేషధారణలో చేసిన నృత్యం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. వీధి వీధిన అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి భక్తులు మొక్కుబడులను చెల్లించుకున్నారు. గ్రామస్థులతో పాటు కొల్లేరు అభివృద్ధి సంఘ ప్రధాన కార్యదర్శి బలే ఏసురాజు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ సుబ్బరాజు తదితర ప్రముఖులు సంబరాల్లో పాల్గొన్నారు.


పందిరిపల్లిగూడెంలో వివిధ వేషధారణలో నృత్యం చేస్తున్న భక్తులు

ఘన నివాళి

ముదినేపల్లి : ముదినేపల్లి మండలం చేవూరు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నేత పోలవరపు కృష్ణమూర్తికి ఆదివారం ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు ఘనంగా నివాళులర్పించారు. చేవూరు గ్రామంలోని ఆయన ఇంటివద్ద జరిగిన సంస్మరణ కార్యక్రమంలో స్వర్గీయ కృష్ణమూర్తి చిత్రపటానికి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి విఠల్, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షుడు చలసాని జగన్‌మోహన్‌రావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పాతూరి సీతారామాంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు పాతూరి రంగారావు, బొమ్మినంపాడు నీటి సంఘం అధ్యక్షుడు ఇంటి రామచంద్రరావు, సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, చేవూరి నీటి సంఘం అధ్యక్షుడు మేలిమి చిట్టిబాబు, బీజేపీ నాయకుడు పసుపులేటి నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వర్గీయ కృష్ణమూర్తి టీడీపీకి రెండు దశాబ్దాలపాటు విశేష సేవలందించారని పేర్కొన్నారు.

ఘన సన్మానం



కృష్ణా జిల్లాలో ఉత్తమ పంచాయతీరాజ్ ఏఈగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డును అందుకున్న ముదినేపల్లి మండల ఏఈ రమేష్‌ను మండల పరిషత్ పాలకవర్గం శనివారం ఘనంగా సన్మానించింది. ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, ఎంపీడీవో మణికుమార్ తదితరులు ఆయనను అభినందించి సత్కరించారు. **- ముదినేపల్లి**

పైడమ్మ దేవస్థానానికి పోటెత్తిన భక్తులు

పెడన: పైడమ్మ దేవస్థానంకు ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి రోజు కావడం, అమ్మవారు స్వర్ణ కిరీట అలంకరణలో దర్శనమిస్తుండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కాపుల వీధికి చెందిన భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహించారు.

మొక్కలను పెంచండి.. పర్యావరణాన్ని రక్షించండి


పెనుమాకలంకలో మొక్కలను నాటుతున్న గుడివాడ డీఎల్‌పీవో విక్టర్‌బాబు

మండవల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాల్సిన బాధ్యత ఉందని, నేటి తరం మొక్కలను పెంచితేనే భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమని గుడివాడ డివిజన్ డీఎల్‌పీవో విక్టర్‌బాబు పేర్కొన్నారు. మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామంలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ మొక్కలను నాటాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధతో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. మొక్కల పెంపకంపై విద్యార్థి దశ నుండే ఆసక్తి చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండవల్లి ఈవోపీఆర్‌డీ నగేష్, పంచాయతీ కార్యదర్శి దేవమణి, పెనుమాకలంక గ్రామ ప్రముఖుడు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ పోస్టాఫీస్ ద్వారా సేవలను పొందండి

కైకలూరు: తపాలాశాఖ గ్రామీణ డాక్‌సేవా ఉద్యోగుల నిరవధిక సమ్మె జరుగుతున్నందున గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు దగ్గరలోని సబ్ పోస్టాఫీస్ ద్వారా సేవలను పొందాలని తపాలాశాఖ పోస్టల్ అధికారి ఎల్. దేవానంద్ తెలిపారు. 16వ తేదీ నుంచి గ్రామీణ డాక్ సేవా ఉద్యోగులు చేపట్టిన సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్రాంచ్ పోస్టాఫీసులు పనిచేయడం లేదని, గుడివాడ, కైకలూరు, నూజివీడు పరిసర ప్రాంత ప్రజలు పోస్టల ద్వారా నిర్వహించుకునే లావాదేవీలు దగ్గరలోని సబ్‌పోస్టాఫీస్‌ల్లో జరుపుకోవాలన్నారు. ప్రజలకు రావలసిన ఉత్తరాలు, రిజిష్టర్, స్పీడ్ పోస్టు, మనియాడర్లు తదితర వాటి కోసం దగ్గరలోని ఉన్న సబ్‌పోస్టాఫీస్ నుంచి తీసుకోవాలని కోరారు. ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నప్పటికీ సేవలు ఆగకుండా సబ్‌పోస్టాఫీస్ ద్వారా అందిస్తామని గమనించి సహకరించాలన్నారు.

స్వామివారికి పొంగళ్ల నివేదన

ముదినేపల్లి : సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లో ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామికి అభిషేకాలు, విశేష పూజలను నిర్వహించారు. మహిళలు, పాలు పొంగళ్లు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. పుట్టలో పాలుపోసి భక్తులు నాగేంద్రుడికి పూజలు జరిపారు. దేవస్థానం చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, సభ్యులు, సిబ్బంది భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


పాలు పొంగళ్లు నిర్వహిస్తున్న మహిళలు

కుంగిన రోడ్డు

ముదినేపల్లి : సింగరాయపాలెం - భీమవరం స్టేట్ హైవేలో ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెం గ్రామ సమీపంలో పెదగొన్నూరు నీటి కెనాల్ వద్ద రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా తయారైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. ఆ కల్వర్టు వద్ద చానల్‌లో అడుగు భాగం నుంచి పైపులైన్ వేయడంతో రోడ్డు కుంగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. గత పదిరోజులుగా ఈ ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం రాత్రుళ్ల ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.


సింగరాయపాలెం - కోరుకొల్లు ప్రధాన రహదారిలో పెదగొన్నూరు నీటి ఛానల్ వద్ద కుంగిన రోడ్డు

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు 23 నుంచి

కూచిపూడి : వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23, 24 తేదీల్లో మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.ఆనందరావు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. 23న మొవ్వ ఇండియన్ బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, విజయ బ్యాంక్, కూచిపూడి ఎస్‌బీఐ, సప్తగిరి, పెదముత్తేవి, కోసూరు ఇండియన్ బ్యాంక్ గ్రామాల పరిధిలోని అభ్యర్థులకు, 24న కాజ, నిమ్మకూరు, భట్లపెనుమర్రు, పెదపూడి, నిడుమోలు, గ్రామాల్లోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చదువుకు దూరం..!

- నత్తమాంసం అమ్మకంలో బడి ఈడు పిల్లలు
- పట్టించుకోని తల్లిదండ్రులు
- బడిలో పేరు.. కాని వెళ్లరు

వీరంకిలాకు (పమిడిముక్కల): మండల కేంద్రమైన వీరంకిలాకు సెంటర్‌లో జోరుగా నత్తల మాంసాన్ని విక్రయిస్తున్నారు. స్థానిక చెంచులు, వారి పిల్లలు కాలువలు, పొలాల వెంట తిరిగి నత్తలు ఏరుకు వచ్చి వాటిని రాయితో పగలగొట్టి, నత్తమాంసాన్ని విక్రయిస్తున్నారు. కిలో రూ. 200లకు విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో పాటు ఉడుముల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వీరంకిలాకులో చెంచులకు చెందిన పిల్లలు తమ పెద్దలతో నత్తల అమ్మకంలో పాలుపంచుకొంటున్నారు. చేపలు పట్టి వాటిని విక్రయించి జీవించే పెద్దలు తమ పిల్లలను బడికి పంపాలనే ఆలోచన కొరవడింది. అనేక మంది బడిఈడు పిల్లలు నత్తలు, చేపలు పట్టుకొని అమ్మటంతో కాలం వెళ్లదీస్తున్నారు. వీళ్ల పేర్లు స్థానిక పాఠశాల్లో ఉంటుంది. కాని సక్రమంగా బడికి వెళ్లని పరిస్థితి . పెద్దల వెంట చేపలు పట్టుకోవటం, అమ్మే ప్రదేశంలో కాలం గడపం షరామామూలైంది. ఉపాధ్యాయులు ఎంత ప్రయత్నించినా వీరిలో మార్పురావటం లేదు. పండుగ వస్తే కొందరు పిల్లలు యాచన కూడా చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని పథకాలు అమలు చేస్తున్నా ఇలాంటి వారి జీవితాల్లో మార్పు రావటం లేదు.

దీనిపై ఉన్నతాధికారులు తగు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛంధ సంస్థలు, అధికారులు ముందుకు వచ్చి వారి జీవన విధానంలో మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.



వీరంకిలాకు వంతెనపై నత్తలు అమ్ముతున్న బడిఈడు పిల్లలు



వీరంకిలాకు ఆనంద ఆదివారంలో యువత ఆటలు

ఉత్సాహంగా ఆనంద ఆదివారం

గుర్రాలంక (పమిడిముక్కల): మండల కేంద్రమైన వీరంకిలాకు, గుర్రాలంకలో స్థానిక బాలగణేష్ సంఘ యువకులు ఆనంద ఆదివారాన్ని వేడుకగా జరుపుకొన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో కబడ్డీ, ఖోఖో పోటీలు జరిగాయి. ఉత్సాహంగా వీటిలో పాల్గొన్నారు. పాటలు, క్విజ్ తదితర ఆటలతో ఆదివారాన్ని ఎంజాయ్ చేశారు. వారంలో ఒక రోజు ఆట పాటలతో గడిపితే ఉత్సాహంగా ఉంటారని స్థానిక పంచాయతీ కార్యదర్శి మరిడయ్య తెలిపారు. బాలలు, యువకులు, ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



గుర్రాలంకలో కబడ్డీ ఆడుతున్న బాల గణేష్ సభ్యులు

వేడుకగా గంగానమ్మ జాతర

పమిడిముక్కల: మండలంలోని పలు గ్రామాల్లో గంగానమ్మ జాతరలు వేడుకగా జరుపుకొన్నారు. పమిడిముక్కలలోని గంగానమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకొన్నారు. వీరంకిలాకులో గంగానమ్మ జాతర నిర్వహించారు. మంటాడ, కపిలేశ్వరపురం, కృష్ణాపురం, మామిళ్ళపల్లి, అగినపర్రు, హనుమంతపురం, కూడేరు, అమీనాపురం, తాడంకి, ముళ్ళపూడి తదితర గ్రామాల్లో స్థానిక దేవాలయాల్లో పూజలు చేశారు.



బీమా సొమ్ము అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

చంద్రన్న బీమా అందజేత

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో జ్వరంతో మృతి చెందిన పాముల నాగరత్నం(56) మట్టి ఖర్చుల నిమిత్తం ఆదివారం చంద్రన్న బీమా కింద రూ. ఐదువేలను కుటుంబ సభ్యులకు సర్పంచ్ పాముల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. బీమామిత్ర విజయలక్ష్మి, లక్ష్మి, సోలే నాగరాజు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

ఘంటసాల : పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘోటకంలో ఉన్న కమ్యూనిటీ హాల్ వద్ద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

కుంగిన ఫ్లోరింగ్ - లేచిన నాపరాళ్లు

- ఐనపూరు జడ్పీ హైస్కూల్లో తరగతి గదుల దుస్థితి
- నాపరాళ్ల సందుల్లో విష పురుగులు
- భయపడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు

ఐనపూరు(పమిడిముక్కల): పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉంటే విద్య సక్రమంగా కొనసాగుతుంది. వసతులు సరిగా లేకుంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పాములు, తేళ్లు తరచూ క్లాసు రూముల్లోకి వస్తుంటే చదివేదెలా అంటూ విద్యార్థులు వాపోతున్నారు. ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వరండాలో ఫ్లోరింగ్‌కు వాడిన నాపరాళ్లు లేచిపోయాయి. వరండాలో ఫ్లోరింగ్ కుంగింది. నాపరాళ్లు దిగబడటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల్లో సైతం నాపరాళ్లు లేచిపోయి ఎగుడుదిగుడుగా మారాయి. దీంతో ఆయా రాళ్ల సందుల్లో పాములు,తేళ్లు చేరుతున్నాయి. హైస్కూల్ చుట్టూ మాగాణి పొలం ఉండటం వలన పాములు, విషపురుగులు రాళ్లకింద చేరుతున్నాయి. తరచూ వస్తున్న విషసర్పాలను చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు ఫ్లోరింగ్ చేసే పరిస్థితి కానరావటం లేదని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులు ఆడుకోనేందుకు అవసరమైన స్థలం కొరత ఉంది. దాతలు ఇచ్చిన 60 సెంట్ల స్థలం మెరక చేయలేదు. వేసవిలో ఈ ఆటస్థలాన్ని మెరక చేస్తే విద్యార్థులు ఆడుకొనేందుకు వీలుకలుగుతుంది. ఆటస్థలంలో నీరునిలిచి ఉంది. వచ్చే వేసవిలో అయినా మెరక చేసే పనిని పూర్తి చేస్తే విద్యార్థులకు ఉపయోగపడుతుంది. కుంగిపోయిన ఫ్లోరింగ్‌ను బాగుచేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులను కోరుతున్నారు.



దిగిపోయిన వరండా



లేచిన నాపరాళ్లు

భక్తులతో పోటెత్తిన సుబ్రహ్మణేశ్వరుని ఆలయం

మోపిదేవి : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రత్యేకత కావటంతో పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి దర్శనం కోసం బారులుతీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో ఎం.శారదాకుమారి ఆధ్వర్యంలో ఆలయ సహాయకులు మధుసూదనరావు, నాగమల్లేశ్వరరావులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



మొక్కలు నాటిన మెగా అభిమానులు

చల్లపల్లి : పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదిన వారోత్స వాల్లో భాగంగా మెగా అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చల్లపల్లి చిరంజీవి..పవన్ కళ్యాణ్ యువత ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిభా ప్రభుత్వ ఆసుపత్రిలో 62 మొక్కలు నాటారు. సర్పంచ్ కట్టా పద్మావతి, పిల్లల వైద్యులు డాక్టర్ సాంబశివరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. రాష్ట్ర చిరంజీవి యువత ప్రతినిధి సోమిశెట్టి శివనాగేశ్వరరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: పటేల్ ఎన్ఐఆర్ నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 40.00, వంగ 26.00, బెండ 16.00, పచ్చిమిర్చి 21.00, కాకర 12.00, బీర 14.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 45.00, దొండ 22.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 14.00, సొర 10/8.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్ల హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

మరుగు కరవు..!

● మరుగుదొడ్లకు నోచుకోని పంచాయతీ కార్యాలయాలు
● ఇబ్బందులు పడుతున్న అధికారులు, సిబ్బంది


మోపర్రు పంచాయతీ కార్యాలయం


కొర్నిపాడు పంచాయతీ కార్యాలయం

పెదపారుపూడి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ పేరుతో ప్రతి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాల ఏర్పాటుకు సన్నాహాలు చేసి పూర్తి కావాస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం మరుగుదొడ్లు లేక అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాల్లో మరుగుదొడ్లు నిర్మించుకొని ఆ తరువాత ప్రజలను చైతన్య పరిచి వారు మరుగుదొడ్లునిర్మించుకునేలా చేస్తే బాగుంటుందని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు. . మండలంలో 19 పంచాయతీ కార్యాలయాలు ఉండగా పది కార్యాలయాల్లో అసలు మరుగుదొడ్లు లేవని, మిగిలిన కార్యాలయాల్లో ఉన్న కొన్ని మరుగుదొడ్లను వాడకుండా నిరుపయోగంగా ఉంచారు. కొన్ని కార్యాలయాల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయాలు కూడా లేవు. జువ్వనపూడి, అప్పికట్ల, కొర్నిపాడు, రావులపాడు, మోపర్రు, మహేశ్వరపురం, జమీదింటకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేవు. భూషణగుళ్లలో పంచాయతీ భవనం లేకపోవడంతో బీసీ కమ్యూనిటీహాల్‌లోనే తాత్కాలికంగా విధులు నిర్వహించడంతో అక్కడ కూడా మరుగుదొడ్డి లేదు. నిత్యం వివిధ పనుల నిమిత్తం పంచాయతీ కార్యాలయానికి వచ్చినప్పుడు, పంచాయతీ కార్యాలయాల్లో సభలు, సమావేశాలు నిర్వహించినప్పుడు వార్డు సభ్యులు, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది కూడా నానా అవస్థలు పడుతున్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారే తప్ప కార్యాలయాల్లో మాత్రం నిర్మించకపోవడం శోచనీయం. పాములపాడు, నాగాపురం, వింజరంపాడులో మరుగుదొడ్లు ఉన్నా కనీస సౌకర్యాలు లేక వాడకం అంతంతమాత్రంగానే ఉంది. దీంతో జన్మభూమి, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు మహిళలు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్టోబర్ రెండు నాటికి అన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు పూర్తిచేసి మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా ప్రకటించాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంటే ప్రభుత్వ కార్యాలయాల్లోనే మరుగుదొడ్లు లేకపోవడం విస్మయం కలిగిస్తోందని ఆయా గ్రామస్థులు అంటున్నారు. ఇప్పటికైనా పైస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల ఏర్పాటుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

త్వరలో మరుగుదొడ్లు నిర్మిస్తాం



మరుగుదొడ్లు లేని పంచాయతీ కార్యాల యాల్లో మరుగుదొడ్లను త్వరలోనే పూర్తిచేస్తాం. కార్యదర్శులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం.

-యద్దనపూడి రామకృష్ణ, ఎంపీడీవో


పులవర్తి దళితవాడ రోడ్డు

పులవర్తి దళితవాడ రోడ్డు అధ్వానం

పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ శివారు పులవర్తి దళితవాడలో అంతర్గత రోడ్లు వర్షాలకు బురదకయ్యలుగా మారాయని, అధికారులుకాని, ప్రజాప్రతినిధులుకాని పట్టించుకోవడం లేదంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఆంధ్రజ్యోతితో గ్రామస్థులు మాట్లాడుతూ దళితవాడలో 20 నుంచి 25 అంతర్గత రోడ్లు ఉన్నాయని, అన్ని మట్టిరోడ్లేకావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షం పడితే రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారి నడవడానికి కూడా వీలులేకుండా పోతుందన్నారు. రోజువారిపనులు చేసుకోవడానికి కూడా ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉందన్నారు. ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన వైసీపీలో ఉన్నప్పుడు అధికారం లేకపోవడంతో నిధులు రావడంలేదని, అందుకే ఏం చేయలేకపోతున్నానంటూ దళితవాడ సందర్శించినప్పుడు చెప్పారని, ఇప్పుడు టీడీపీలోకి వచ్చి సుమారు సంవత్సరం గడుస్తున్నా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు దళితవాడలను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేయాలి

పెదపారుపూడి : దళితులను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని యలమర్రు గ్రామానికి చెందిన దళిత నాయకుడు కంభం డేవిడ్‌రాజు అన్నారు. మండలంలోని యలమర్రులో ఆయన నివాసంలో దళిత సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహిలచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు శుభ్రంగా ఉండరు, చదువుకోరంటూ మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యానించడం దళితులను అవమానపరచడమేనన్నారు. మంత్రిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే దళితులందరం పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరువోళ్ళ రాజేష్, కె జోజి, ఐనంపూడి నాని, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ జాతర

పెదపారుపూడి : మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ దేవత గంగానమ్మ జాతర ఆదివారం జరిగింది. మండలంలోని వెంట్రప్రగడ శివారు శివాపురంలో రైతులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో జరిగిన జాతరలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోతురాజు గెడను, గొర్రిపోతులను గ్రామ పుర వీధుల్లో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించి గంగానమ్మ వద్దకు వెళ్లి మొక్కు బడులు తీర్చుకున్నారు. వానపాములలో గ్రామ దేవత గంగానమ్మ జాతర వైభవంగా జరిగింది. గ్రామస్థులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సుబ్బయ్య, గోగినేని సాయిబాబు, కూచిపూడి సీతయ్య, కూచిపూడి సాయిబాబు, గొరిపర్తి శ్రీనివాస రావు, గొరిపర్తి లోకేష్, మండవ బోస్, కూచిపూడి శ్రీనివాసరావు, జాజుల గోవిందు, కూచిపూడి నాగేశ్వరరావు, మధు, మండవ హరిబాబు, కొల్లిపర్ల శ్రీనివాసరావు, కూనపరెడ్డి కొండలు, శ్రీధర్ పాల్గొన్నారు.

భట్లపెనుమర్రులో గంగానమ్మ జాతర

కూచిపూడి : శ్రావణమాసపు చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో గంగానమ్మ జాతరను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భట్లపెనుమర్రు, పెద ముత్తేవి, పెడసనగల్లు గ్రామాల్లో మేళతాళాలు, డప్పు విన్యాసాల నడుమ అమ్మవారిని గ్రామపురవీధుల్లో ఊరేగించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.


వెంట్రప్రగడ జాతరలో..


భట్లపెనుమర్రు జాతరలో..


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అనూప్ కుమార్

150 మందికి దంత పరీక్షలు

నిడుమోలు (కూచిపూడి): నిడుమోలులోని శ్రీ విజయ లేజర్ దంత వైద్యశాల ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉచిత దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నిడుమోలు, పరిసర గ్రామాలకు చెందిన 150 మందికి డాక్టర్ అనూప్ కుమార్, డాక్టర్ రవళిలు తమ సిబ్బందితో వైద్యసేవలు అందించారు. దంతాలను సంరక్షించుకునే విధానం, రోజుకు రెండు పర్యాయాలు పళ్లను పరిశుభ్రపర్చుకోవటం, దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రోగులకు వివరించారు.

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతుందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒక్కొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్టు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క బారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో పెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించా. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు

పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్ల దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించక పోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టీవి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు

ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21, 69,108లను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

25 వరకు గడువు పొడిగింపు

గుడివాడ టౌన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌస్‌ఫర్ ఆల్ పథకంలో ఎంపికైన లబ్ధిదారులు తమ వాటా కింద మున్సిపల్ కమిషనర్ పేరుమీద మూడు కేటగిరిలకు ఎంపిక చేసుకున్న లబ్ధిదారులు తమ డీడీలను ఈ నెల 25వ తేదీ వరకు ఇవ్వవచ్చని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కోరారు. ఇప్పటి వరకు 2500లకుపై లబ్దిదారులు వివిధ కేటగిరిల క్రింద డిడిలు ఇచ్చారని, ప్రజల అభ్యర్థన మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ అధికారులతో మాట్లాడి రిక్వెస్ట్ చేసి తుది గడువు 25 వరకు కోరినట్టు చైర్మన్ యలవర్తి చెప్పారు. లబ్దిదారులందరూ గడువులోపు డిడిలు మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక కౌంటర్‌లో అందచేయాలన్నారు.


గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

150 మందికి వైద్య పరీక్షలు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ సేవా భవన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గుడివాడకు చెందిన ప్రముఖ హార్ట్ స్పెషలిస్టు డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టర్ చెరుకూరి విష్ణువర్ధన్‌లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, లయన్స్ జిల్లా ఉపగవర్నర్ వై.పి.సి. ప్రసాద్, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, చాపరాల గాంధీ ప్రసాద్, జాస్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, చాపరాల రాజేశ్వరరావు, గంటా చంద్రశేఖర్, దేవిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్


రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

గుడివాడ టౌన్: స్థానిక రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్‌లోని మూడు ప్లాట్‌ఫారంలను శుభ్రం చేశారు. బయట కాంపౌండును కూడా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీఈఎన్ వరుణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం వల్ల పరిసరాల పరిశుభ్రత జరిగి రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతి వారు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యం దరిచేరదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ పొట్లూరి మోహన్‌గాంధీ, ఎస్ఎస్‌సి వర్క్స్ రత్నాకర్, మజ్దూర్ యూనియన్ కార్యదర్శి మురాల లక్ష్మణరావు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శర్మ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పోలుకొండలో గంగానమ్మ జాతర

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామంలో గంగానమ్మ ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా మహిళలు గ్రామంలో ఉన్న గంగానమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

బ్యాంక్, బీమా సేవలను సబ్ పోస్టాఫీసుల వద్ద పొందండి

గుడివాడ టౌన్: ఐ డాక్ సేవక్ ఉద్యోగులు నిరవధిక సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలు జరపవలసిన అన్ని సేవింగ్స్ బ్యాంక్, బీమా తదితర లావాదేవీలను దగ్గరలో ఉన్న సబ్ పోస్టాఫీసుల్లో జరుపుకోవాలని, గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ రిజిస్టర్, స్పీడ్‌పోస్టు, మనియార్డర్లు, వాల్యుపేయబుల్ సర్వీసులను కూడా సబ్ పోస్టాఫీసులో జరుపుకోవాలని తెలిపారు.


డ్యాన్సులు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉద్యోగులు


డ్యాన్స్ చేస్తున్న కమిషనర్, ఉద్యోగులు

ఉల్లాసంగా...ఉత్సాహంగా

గుడివాడ టౌన్: అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా హ్యాపీ సండే కార్యక్రమం ఆదివారం విద్యార్థుల డ్యాన్స్‌లు, పాటలు, అధికారుల నృత్యాలతో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ వారంపాటు విధులు నిర్వహించిన ఉద్యోగులు, పనులతో అలసట చెందిన కార్మికులు, చదువులో మునిగిపోయిన విద్యార్థులకు ఆదివారం హ్యాపీ సండే ఆనందంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిన మీదట ప్రతి ఆదివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కళాకారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని డ్యాన్స్‌లు, స్టెప్‌లతో ఉల్లాసంగా గడపడం అభినందనీయమన్నారు. ప్రతి ఆదివారం ఎజికె మున్సిపల్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు అలరించాయి.


చిన్నారుల డ్యాన్స్‌లు

రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించకుంటే ఆందోళన

గుడివాడ టౌన్ : కత్తిపూడి - పామర్రు జాతీయ రహదారిపై పట్టణంలోని పామర్రు రోడ్డులో ఉన్న భీమవరం రైల్వేగేట్, బందరు రైల్వేగేట్‌పై ఫ్లై ఓవర్‌లు నిర్మించకపోతే సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్.సి.పి. రెడ్డి, సీఐటీయూ నేత లక్ష్మణరావులు హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోజుకు అటు ఇటు 56 రైళ్ళ రాకపోకల వల్ల గేటు వేస్తే అరగంట వరకు గేటు తీసే పరిస్థితి లేదని, దీంతో ట్రాఫిక్ జామై సకాలంలో ఉద్యోగులు, కార్మికులు విధులకు వెళ్ళలేక పోతున్నారన్నారు. విద్యార్థులు పాఠశాలలకు, ప్రయాణికులు గమ్య స్థానాలకు వెళ్ళడానికి చాలా ఆలస్యం జరుగుతోందన్నారు. ఎంపీ కొనకళ్ళ నారాయణరావు గుడివాడ వచ్చినప్పుడల్లా త్వరలోనే ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడతామని చెప్తారని, 8 ఏళ్ళుగా ఇదేమాట చెబుతున్నప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా స్పందించడం లేదన్నారు. వ్యవసాయ పరికరాలు తయారు చేసే ఆటోనగర్ గుడివాడలో ఉన్నందున రవాణా చేయడానికి కూడా మాటిమాటికి గేట్లు మూస్తున్నారన్నారు. తక్షణం ఫ్లై ఓవర్ నిర్మించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

గుడివాడ రాజేంద్రనగర్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షురాలు తుమ్మల రత్న అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలోని వికాస్‌రెయిన్‌బో స్కూల్‌లో సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలులో విద్యా సంస్థల అధినేతలపై జరిగిన దాడిని ఖండించారు. ఆసుపత్రిలో ఉన్న వారిని పరామర్శించడానికి వెళ్ళినవారిపై దాడి చేయడం నీచమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు గొల్లపూడి మోహన్‌రావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కన్వీనర్ రాము, జిల్లా డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, విద్యా సంస్థల ప్రముఖులు చోడవరపు విజయకుమార్, ఎం. శంకర్, కె. సాంబశివరావు, కె.పి. రామకృష్ణ, భానుశంకర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల రత్న

కూరగాయల ధరలు

టమోట	40
వంకాయ	24
బీర	12
బెండ	18
దొండ	22
కాకర	10
మిర్చి	20
క్యారెట్	44
బంగాళాదుంప	13
ఉల్లిపాయలు	21
గోరుచిక్కుడు	20
దోస	12
చిక్కుళ్ళు	22
చేమదుంప	25
క్యాబేజి	20
కంద	24
బీట్‌రూట్	22
కీరదోస	18
బీన్స్	58
కాప్సికం	48

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

నత్తనడకన ఎత్తిపోతల



ఎత్తిపోతల పథకం



కొత్త పైపులు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం



వృథాగా పడేసిన పాతపైపులు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని ధర్మవరప్పాడుతండా వద్ద ఉన్న ఎత్తిపోతల పునర్నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 250 ఎకరాల మెట్టపైరుకు నీరు అందించేందుకు 1993వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన పథకం కాలక్రమేణ శిథిలావస్థకు చేరింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయడంతో పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులలో భాగంగా పైప్‌లైన్ల ఏర్పాటు ఒక్కటే పూర్తయ్యాయి. ప్రధానమైన మోటార్లు, విద్యుత్ సరఫరా, తదితర పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఆరుమాసాలుగా సాగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పథకాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. పథకం కోసం గతంలో ఏర్పాటు చేసిన పైపులు నిర్లక్ష్యంగా ఊరిబయట పారేశారని, వాటిని ఒక చోట భద్రపరచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



నూతన మోటార్లు బిగించాల్సిన పంప్ హౌస్

మఠంలో ప్రత్యేక అన్నాభిషేకం



అన్నాభిషేకం అందుకున్న కాశీ విశ్వేశ్వరస్వామి

జగ్గయ్యపేట: శ్రావణమాస మాసశివరాత్రి సందర్భంగా పట్టణంలో రుద్రభూమి శివాలయం (మఠం)లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి అన్నాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా అభిషేకంలో పాల్గొన్నారు. దేవస్థానం అర్చకులు గట్టి సాయి కుమార్‌శర్మ ఆధ్వర్యంలో భక్తబృందం కార్యక్రమాలు జరిగాయి.

గోతులను పూడ్చండి



కె. అగ్రహారంలో రోడ్డుపై పడిన గోతులు

జగ్గయ్యపేటరూరల్ : కెఅగ్రహారం నుంచి ముక్త్యాల వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి అగ్రహారం గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని గోతులు పడ్డాయి. తక్షణమే ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి గోతులను పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మొక్కలు నాటిన బదిలీ ఉపాధ్యాయులు



పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని అన్నవరం గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఆ పాఠశాలకు చేసిన సేవలకు గుర్తుగా పాఠశాలలో మొక్కలు నాటారు. బదిలీపై వెళ్లిన హనుమంతురావు, భవాని శ్రీనివాసరావు మంగిలాల్, రాజశేఖర్‌లను హెచ్ఎం వీరరాఘవయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉషారాణి, రామవర్ధిని, రమాదేవి తదితరులు దుశ్శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.

దనంబోడుపై 'వనం-మనం'

వనం-మనం కార్యక్రమంలో భాగంగా దనంబోడు బొద్దరామువద్ద ఆదివారం శ్రీసత్యసాయి మానవతా ప్రగతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అబ్బాస్ ఆలీ, పి.పాండురంగారావు, నారాయణ, నరసింహరాజు, సుబ్రహ్మణ్యం, లాల్‌జాన్, మౌలాలి, బిక్షం, జీవరత్నం, సందీప్, పవన్ కుమార్‌లు పాల్గొన్నారు. - జగ్గయ్యపేట



'కొడాలి' అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

వత్సవాయి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు దుర్గంపూడి రాంబాబు డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు దయతో రెండుసార్లు గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన సంగతి మరచిపోయారని విమర్శించారు. ఆ ఎన్నికల సమయంలో ఆనాటి కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దొంగ అని, గుడివాడ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన సంఘటన మరచిపోయావా అన్నారు. రాజకీయ భిక్ష పెట్టినటువంటి చంద్రబాబునాయుడుపై కువిమర్శలు చేయడం తగునా అన్నారు. నిజాలు మాని అబద్ధాలతో కాలం గడపలేరని, తెలుగుదేశం పార్టీ విజయాన్ని కూడా అడ్డుకోలేరన్నారు.

గోతులమయంగా రోడ్డు

వత్సవాయి: తాళ్లూరు నుంచి పెనుగంచిప్రోలు వెళ్ల రహదారి గోతులమయంగా మారి రాళ్లు లేచిపోవడంతో వాహనదారులు ఆ రహదారిపై వెళ్లేందుకు పలు ఇబ్బందులు పడుతున్నారు. మధిర నుంచి పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానానికి నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగుతుంటాయి. సంవత్సరాలపాటు రహదారిని అభివృద్ధి చేయకపోవడంతో గోతులమయంగా మారి రాళ్లు లేచిపోయాయి. రైతులు తమ పంట పొలాలకు నీళ్లను పెట్టుకునేందుకు రోడ్డును పగులకొట్టి నీటిపైపులు వేయడంతో రోడ్డు అంతా ధ్వంసమయింది. రోడ్డును తవ్వేందుకు అధికారుల నుంచి అనుమతి తీసుకుని తిరిగి ఆ గోతులు పూడ్చేవిధంగా అనుమతి పొందాల్సి ఉంది. రైతులు ఎలాంటి అనుమతులు లేకుండా నీటిపైపుల కోసం రోడ్డను ధ్వంసం చేయడంతో రహదారిపై వెళ్లేందుకు వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు ఆ రహదారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు ఇష్టానుసారంగా తవ్వి ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ధ్వంసమైన రోడ్డును అభివృద్ధి చేసి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని ఆ రహదారి పరిధిలోని గ్రామస్థులు కోరుతున్నారు.

ముత్యాలమ్మకు పూజలు

చాట్రాయి: శ్రావణమాసం ఆఖరి ఆదివారం సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రజలు ముత్యాలమ్మకు పూజలు చేశారు. చాట్రాయి, చనుబండ, సూరంపాలెం, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం, జనార్దనవరం తదితర గ్రామాల్లో ప్రజలు డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నేడు

వత్సవాయి: వత్సవాయి మండల పరిషత్ కార్యాలయం నందు 21వ తేదీ సోమవారం 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీఎస్టీ, బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ రుణాల మంజూరు కొరకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఉదయం 10.30 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయచంద్ర తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలని ఆయన కోరారు.

రక్తదానంపై చైతన్యం తెచ్చిన ఘనత చిరంజీవిదే

జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.వి.వి.ఎల్ నాయుడు



రక్తదాన శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ నాయుడు, జేఆర్సీ కళాశాల ప్రతినిధులు రంగాపురం, సీఏ బదరీనారాయణ తదితరులు

జగ్గయ్యపేట: సినీ హీరోల జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించే సత్ సంప్రదాయాన్ని, రక్తదానంపై చైతన్యం తెచ్చిన ఘనత చిరంజీవికి, ఆయన అభిమానులకే దక్కుతుందని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీవీవీఎల్ నాయుడు ప్రశంసించారు. ఆదివారం స్థానిక జేఆర్సీ కళాశాల ఆవరణలో చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ జేఆర్సీ ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి సీఏ బదరీనారాయణ, డాక్టర్ అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నేత సయ్యద్ మౌలాలి అధ్యక్షతన జరిగిన సభలో సీఐ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల స్ఫూర్తిని రగిలించిన చిరంజీవిని అభినందించారు. జేఆర్సీ ఛైర్మన్ రంగాపురం మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలకు ముందుకు రావటం ముదావహమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సీఏ బదరీనారాయణ, డాక్టర్ ఎస్.ఆనిల్‌కుమార్, చిరంజీవి యువ నేతలు సయ్యద్ మౌలాలి, మోసిన్‌లు ప్రసంగించారు. రక్తదాన శిబిరంలో 120 మంది పాల్గొని రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు శిబిరంలో సేవలు అందించారు. కార్యక్రమంలో అభిమాన సంఘ నేతలు ఇ.కిశోర్, గోపీకృష్ణ, మస్తాన్, గోపి, ఉమా, శివ, గోపి, శివరామ్, శ్రీకాంత్, నర్సి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
జగ్గయ్యపేట
కృష్ణా ● సోమవారం 21 ఆగస్టు, 2017
జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	13.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	14.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	15.8.17 వరకు	08654 - 225666	9848824365

వైభవంగా గంగానమ్మకు బోనాలు

వత్సవాయి: వర్షాలు కురిసి పంటలు పండి అందరు బాగుండాలని మంగొల్లు గ్రామానికి చెందిన దళితవాడ వాసులు ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు చెల్లించారు. బోనాలు తలపై పెట్టుకుని మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించారు.

ఈ సందర్భంగా దళితవాడ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో వర్షాలు కురిసి పంటల దిగుబడి ఎక్కువగా ఇవ్వాలని, అందరు సంతోషంగా కాలం గడపాలని, ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పల్లెలోని ప్రతి ఒక్క కుటుంబం ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.


మంగొల్లులో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి బోనాలతో తరలివెళ్తున్న దళితవాడ వాసులు

చంద్రన్న బీమా చెక్ పంపిణీ


మృతుడి కుటుంబానికి చెక్ అందజేస్తున్న తాతయ్య

జగ్గయ్యపేట: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పట్టణంలో క్రిస్టియన్‌పేటకు చెందిన పరిటాల నరసయ్య కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన రూ.5 లక్షల పరిహారాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదివారం అందజేశారు. కార్మికుల కుటుంబాలలో చంద్రన్న బీమా ధీమాను కల్పిస్తోందని తాతయ్య చెప్పారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

కోటి లింగేశ్వరుడుకి విశేష పూజలు


ముక్త్యాల శ్రీకోటిలింగ హరిహర క్షేత్రంలో అమృతలింగేశ్వరస్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు - జగ్గయ్యపేట

రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందించండి

పెనుగంచిప్రోలు: నంధ్యాల ఉప ఎన్నికలను రద్దు చేయాలని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఎన్నికల కమిషన్‌ను కోరడాన్ని తెలుగుయువత జాతీయ నాయకుడు దుర్గంపూడి రాంబాబు ఆదివారం తప్పుబట్టారు. రఘువీరారెడ్డి డిమాండ్ ఆడలేక మద్దల డోలు ఉన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తెలుగు జాతిని రెండు రాష్ట్రాలుగా చీల్చి మూడు సంవత్సరాల క్రితం జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో డిపాజిట్లు రాని విషయాన్ని రఘువీరారెడ్డి, మరచిపోయారా అని దుర్గంపూడి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నాడు అగ్ర నాయకులుగా ఉన్న జేసీ దివాకర్‌రెడ్డి, రాయపాటి సాంబశివరావు లాంటి నాయకులు చంద్రబాబు నాయకత్వంలో టీడీపీలో చేరి ఎంపీలుగా గెలిచిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రఘువీరారెడ్డి రాష్ట్ర అభివృద్ధికి నిత్యం కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు.

ఘనంగా ఆనందసూర్య జన్మదినోత్సవం

జగ్గయ్యపేట: ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ నేతలు నియోజకవర్గంలో పలు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్బీఎస్ నేతలు గండికోట గోపాలకృష్ణమూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే భరద్వాజ్, ఆర్బీఎస్ మహిళా విభాగం పశ్చిమకృష్ణా అధ్యక్షురాలు రాచూరి విజయలక్ష్మి, అనపర్తి పద్మా, గండికోట గోపాల్, దుర్భాకుల హరి, రాజీవ్ తేజశ్రీ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు 'ముక్కెర' బహూకరణ



గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని ఖాజా గ్రామానికి చెందిన బోళ్ల శ్రీనివాసరెడ్డి అను భక్తుడు తిరుపతమ్మకు 9.6 గ్రాముల బంగారంతో చేసిన ముక్కెరను కానుకగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి, స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. -పెనుగంచిప్రోలు

నెలాఖరులోపు కశ్యప పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

జగ్గయ్యపేట: బ్రాహ్మణ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దివ్యాంగులకు కశ్యప పథకం కింద కొత్తగా పింఛన్లు పొందుటకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉందని జగ్గయ్యపేట నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ములుగు వాణిశ్రీ చెప్పారు. కుల, ఆదాయ, వయస్సు, ఏ పింఛన్ కావాలో ఆ పింఛన్ అర్హతకు సంబందించిన ధ్రువీకరణ పత్రాలను ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

నంద్యాల ప్రచారంలో ఉదయభాను

నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఆదివారం మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల 17వ వార్డులో జిల్లా నేత ఇంటూరి చిన్నా తదితరులు పాల్గొన్నారు. -జగ్గయ్యపేట

ఘన నివాళి

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను పెనుగంచిప్రోలులో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగండ్ల నాగేశ్వరరావు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నరెడ్ల కిషోర్, రంగిశెట్టి దుర్గాప్రసాద్, యర్రంశెట్టి నాగబాబు, తదితరులు పాల్గొన్నారు. - పెనుగంచిప్రోలు



రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 24, వంగ (గుండ్రం)24, బెండ 19, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 15, బీర 12, క్యాబేజి --, క్యారెట్ 47, దొండ 17, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 19, దోస 11, సొర 6/5, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 25, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ 24, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌లతో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒకొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొంద వచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్లు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్ర ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క భారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో ఫెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించాం. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు

పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్లు దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్‌లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించకపోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వ రరెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు

ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21,69,108లను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి

● **కంచికచర్ల..**

పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	19 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	19 వరకు	275238	9848824365




ఇళ్లపై హైటెన్షన్ విద్యుత్ వైర్లు..... నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం

యమపాశాలు

నందిగామరూరల్ : పలు గ్రామాల్లోని కాలనీ ల్లో ఇళ్లపై విద్యుత్ వైర్లు యమ పాశాల్లాగా తయారయ్యాయి. మాగల్లు, కమ్మవారిపాలెం గ్రామాల్లోని కాలనీల్లో పలు చోట్ల ఇళ్లపై హైపర్ టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడంతో కాలనీ ప్రజలు బెంబేలెత్తు తున్నారు. ఎంతో కాలంగా కాలనీలో సమస్యలు పరి ష్కారం కావడం లేదు. మాగల్లు రాఘవయ్య కాలనీ లో ఐదు సంవత్సరాల కిందట మూడు ఎకరాల్లో 108 మందికి ఇళ్లు కట్టుకున్నారు. ఇళ్లపై విద్యుత్ తీగలు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ వాసుల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. విద్యుత్ సమస్య విషయమై గ్రామసభలు, మీ కోసంలో అర్జీలు దాఖ లు చేసుకున్నా ఫలితం లేదు. త్రీఫేజ్ కరెంట్‌తీగలు మూడు అడుగుల ఎత్తులో ఉన్నాయి. పలుచోట్ల ఇళ్లను ఆనుకొని ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చినుకుపడితే ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆయా గ్రామాల కాలనీలలో ప్రమా దకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని, ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో విద్యుదాఘాతానికి గురై మృ త్యు వాత పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా కాలనీలలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు స్తంభాలు తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



మా గోడు పట్టలేదు

కాలనీలో ఇళ్ల పై హైటెన్షన్ వైర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. చినుకుపడితే కరెంటు షాక్‌కు గురువుతున్నాం. తీగలను తొలగించాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం.

- పాతగాని మరియమ్మ, మాగల్లు



ప్రాణాలరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం

ఇళ్లపై కరెంట్ తీగలు ఉండటంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. ఐదేళ్ల క్రితం కాలనీలో ఇళ్లు కట్టుకునేందుకు వేసిన పునాదులు బేస్ మట్టం దశలోనే ఆగిపోయాయి. విద్యుత్‌తీగలు ఉండటంతో నిర్మాణాలు జరగడం లేదు. **-దేసుపోగు పెద్ద లక్ష్మయ్య**



సమస్య పరిష్కారం కావడం లేదు

సమస్యను జాతీయ లోక అదాలత్‌లో ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ నిధులతోనే విద్యుత్ లైన్‌లు మార్చడం సాధ్యమని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. **-కొమ్మినేని రవిశంకర్**

ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది



కాలనీలో సుమారు 15 మందికి పైగా ఇళ్ల నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ఇళ్లపై విద్యుత్ తీగలు ఉండటంతో కాలనీ వాసులకు ఇళ్లు కట్టుకునేందుకు ఇబ్బందిగా మారింది. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలి.**-వి. భద్రకాళి, ఎంపీపీ**

ప్రభుత్వ నిధులతోనే తొలగింపు



పలు గ్రామాల్లో కాలనీలపై విద్యుత్ తీగలు ఉన్నాయి. తీగలు, స్తంభాలను తొలగించాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. విద్యుత్ శాఖ ద్వారా పనులను మాత్రమే చేస్తాం.

- బ్రహ్మానందం, ట్రాన్స్‌కో ఏఈ, నందిగామరూరల్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మిలీనియం మార్చ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ, ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1 నుంచి చేపట్టే మిలీనియం మార్చ్ వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదివారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానన్నారు.



పోటీ పరీక్షల మెటీరియల్ అందజేస్తున్న సీఐ పి.వి.రమణ

క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయి

నందిగామ : సంక్షేమ హాస్టల్ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నందిగామ సీఐ పి.వి.రమణ కోరారు. ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్‌తోపాటు క్రికెట్, వాలీబాల్ కిట్‌లను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్స్‌లో చదివి ఎంతో మంది ఐఏఎస్, ఐసీఎస్‌లు అయ్యారని, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎస్సైలు తులసి రామకృష్ణ, ఏసోబు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కల పంపిణీ

నందిగామ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వాసవీ క్లబ్ సభ్యులు కోరారు. క్లబ్ అధ్యక్షుడు జల్లా రవి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని చందమామపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటాలని కోరారు. ప్రతి ఇంటికి ఒక మొక్క అందజేశారు. క్లబ్ జోన్ చైర్మన్ దుడ్డు నాగేశ్వరరావు, కోశాధికారి పి వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.



మొక్కలను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నందిగామరూరల్ : తొర్రగుడిపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని ఏటిపట్టు గ్రామాల్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నందిగామ రూరల్ ట్రాన్స్ కో ఏఈ వి.వి.బ్రహ్మానందరావు చెప్పారు. విద్యుత్ స్తం భాలు, తీగల మరమ్మతుల నిమిత్తం సరఫరాను ఆపివేస్తున్నట్లు ఆయన చెప్పారు.



ఆలయంలో పూజలు చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ఆలయాల్లో బ్రాహ్మణ సంఘం నేతల పూజలు

నందిగామ: బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి ఆనందసూర్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఆదివారం స్థానిక మరిడీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు ఈమని సూర్యనారాయణ, ఎన్ ప్రకాష్, పి సుబ్బారావు, విజయలక్ష్మి, రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	40	40	ఉల్లిపాయలు	23	21
వంగ	24	26	గోరు చిక్కుళ్లు	20	20
బెండ	16	16	దోస	12	12
పచ్చిమిర్చి	21	21	సొరకాయ	8	10
బజ్జీ మిర్చి	20	23	అరటికాయ	8	8
కాకర	10	11	చామ దుంప	26	25
బీర	14	14	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	18	17	కంద	24	26
క్యాబేజి	20	20	బీట్‌రూట్	22	22
క్యారెట్	45	45	కీరదోస	18	18
దొండ	22	22	బీన్స్	58	58
బంగాళ దుంప	14	14	కాప్సికం	48	44
			చిలకడ దుంప	22	25



బీజేపీలో చేరుతున్న ఝాన్సీలక్ష్మి

న్యాయవాది ఝాన్సీలక్ష్మీ బీజేపీలో చేరిక

నందిగామ : ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై దేశ వ్యాప్తంగా పెద్ద యెత్తున బీజేపీలో చేరుతున్నారని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుశీల అన్నారు. ప్రముఖ న్యాయవాది ఝాన్సీలక్ష్మి ఆదివారం బీజేపీలో చేరారు. బీజేపీ నాయకులు పి నరసింహారావు, ముక్కపాటి నరసింహారావు, ఎం రమణ, ఎస్‌కె సైదా, చేకూరి మోహన్ దాస్, ముక్తాంబ, సుభాని, బాషా గోనెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జయంతిలో వనం-మనం

వీరులపాడు : మండలంలోని జయంతి గ్రామంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు శీలం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆదివారం పర్యా వరణం కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగు తుందన్నారు. జయంతి నుంచి ఎర్రుపాలెం రహదారిలో మొక్కలు నాటామన్నారు. గ్రామానికి చెం దిన ఖాజా సత్యనారాయణతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

విదేశీ పక్షులొచ్చాయి!

కంచికచర్ల : కంచికచర్ల చెరువుకు విదేశీపక్షులు వచ్చాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల చెరువుకు నీళ్లు వచ్చాయి. సగానికి పైగా చెరువు నిండింది. ఆదివారం 20 దాకా పెలికాన్ పక్షులు వచ్చా యి. చెరువులో చేపలు కూడా ఉం డటంతో సందడి చేస్తున్నాయి.



బంగారు నల్లపూసల గొలుసును ఆలయ కమిటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరావుకు అందజేస్తున్న దాత

సత్యమ్మకు నల్లపూసల గొలుసు

నందిగామరూరల్ : అంబారుపేట గ్రామంలో వేంచేసియున్న సత్యమ్మ అమ్మవారికి ప్రవాసాంధ్రుడు బంగారు నల్లపూసల గొలుసును సమర్పించారు. శ్రావణ మాస మహోత్సవాలను పురస్కరించుకుని గోకరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు పంచుమర్తి సంగమేశ్వరరావు, స్వప్న దంపతులు ఏడు గ్రాముల బంగారు నల్లపూసల గొలుసును సమర్పించారు. ఆలయ ఈవో వి. భూపాల్, ఆలయ కమిటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరావుకు గొలుసును అంద జేశారు. ఆలయ అర్చకుడు నందిగామ సుబ్బారావు పూజ చేసి అమ్మ వారికి అలంకరించారు. దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ కామసాని శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.



కృష్ణయ్య కుటుంబానికి సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ నాయకుని కుటుంబానికి పరామర్శ

నందిగామరూరల్ : మండలంలోని గోళ్లమూడికి చెందిన తెలుగుదేశం నాయకుడు పారేపల్లి కృష్ణయ్య (50) గుండెపోటుతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని టీడీపీ నాయకులు బత్తిన రవి, అమరేష్ కోటేష్, సూర్యదేవర సూర్యనారాయణలు పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు, బీమా మిత్ర సభ్యులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు

చంద్రన్న బీమా సొమ్ము అందజేత

కంచికచర్లరూరల్ : ప్రమాద సంఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమా పథకం అండగా ఉంటుందని ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణ వెంకట శివపార్వతి అన్నారు. కంచికచర్ల మండలం గండేపల్లిలో చెరువులో పడి మృతి చెందిన మందా భాస్కరరావు కుటుంబ సభ్యులకు ఆదివారం చంద్రన్న బీమా కింద తక్షణ సాయంగా ఐదు వేల రూపాయల నగదును ఎంపీటీసీ సభ్యురాలు అందచేశారు. టీడీపీ నాయకులు కృష్ణశ్రీను, గ్రామపార్టీ అధ్యక్షుడు బొక్కా దేవానందం, చంద్రన్నబీమా సభ్యురాలు పుల్లమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ భవనం శిథిలం

- బిక్కుబిక్కుమంటూ విధులు
- కొత్త భవనం నిర్మించాలి

కంచికచర్ల : స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. శ్లాబు కారుతుం డటంతో కార్యాలయం నీటి మడుగును తలపి స్తోంది. మూడు దశాబ్దాల క్రితం ఈ భవనాన్ని నిర్మించారు. ఇంతకు ముందు పంచాయతీరాజ్ సబ్ డివిజన్, ప్రాజెక్టు సబ్ డివిజన్‌గా ఒక వెలుగు వెలిగిన ఈ భవనంలో ప్రస్తుతం కంచికచర్ల, వీరులపాడు మండలాల ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయం నడుస్తున్నది. ఈ భవనం దెబ్బతిని శ్లాబు పెచ్చులూడుతున్నది. ఇనుప చువ్వలు బయటపడుతున్నాయి. శ్లాబు నుంచి వర్షం నీళ్లు ధారగా పడుతున్నాయి. బీరువాల్లో భద్రం చేసిన కొన్ని ఫైళ్లు తప్పితే మిగతా పాత రికార్డులు మొత్తం పనికి రాకుండా పోయాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముం చుకొస్తుందేమోనని ఈభవనంలో విధులు నిర్వర్తిం చేందుకు ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగక ముందే ఉన్నతాధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేయాలి. లేదా శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మిం చాల్సిందిగా పలువురు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన ఆర్‌డబ్ల్యుఎస్ భవనం (ఇన్‌సెట్లో పెచ్చులూడిన శ్లాబు)

మెగా రక్తదాన శిబిరం రేపు

కంచికచర్లరూరల్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (సీఏఎన్‌ఏ) ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ మంగళవారం కంచికచర్లలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు చిరంజీవి సేవా సమతి సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో శిబిరం ఏర్పాటు చేసినట్టు చెప్పారు.



శైవక్షేత్రాల్లో విశేష పూజలు

నందిగామరూరల్ : మండలంలోని శైవక్షేత్రాలు ఆదివారం శివనామ సంకీర్తనతో మార్మోగాయి. మాస శివరాత్రిని పురస్క రించుకొని మండలంలోని కూడలి సంగమేశ్వరస్వామి, గోళ్లమూడి శంభులింగేశ్వరస్వామి, దాములూరు రామలింగేశ్వరస్వామి, పల్లగిరి కోటిలింగేశ్వరస్వామి ఆలయాలలో అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

తిరుపతమ్మకు 'ముక్కెర' బహూకరణ



గుంటూరు జిల్లా మంగళగిరి మండలంలోని ఖాజా గ్రామానికి చెందిన బోళ్ల శ్రీనివాసరెడ్డి అను భక్తుడు తిరుపతమ్మకు 9.6 గ్రాముల బంగారంతో చేసిన ముక్కెరను కానుకగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి, స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదా లను ఆలయ అధికారులు అందజేశారు. **-పెనుగంచిప్రోలు**

యువమోర్చా కార్యవర్గ సభ్యుడిగా కృష్ణారెడ్డి

వీరులపాడు : భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా జయంతి గ్రామానికి చెందిన చిదిరాల వెంకట కృష్ణారెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి నియమించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి ఆదివారం కృష్ణారెడ్డికి నియా మకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యువతను పార్టీలోకి తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజలకు అందించడ మే కాకుండా పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. తన యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రఘు, తిరుమలేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



కుమార స్వామి నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న కృష్ణారెడ్డి



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బోస్ డ్రైవింగ్ స్కూల్‌లో గుండె వైద్యశిబిరం

నందిగామరూరల్ : మునగచర్ల పర్వతనేని సుభాష్‌చంద్రబోస్ డ్రైవింగ్ స్కూలులో ఆదివారం ఉచిత గుండె మెగా వైద్యశిబిరం జరి గింది. లయన్స్ క్లబ్ వాణిజ్య మండలి, వాసవీ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరంలో విజయవాడ ప్రవీణ్ కార్డియాక్ సెంటర్ వైద్యులు విశ్వనాథన్, పాండురంగారావు, నవతా ట్రాన్స్‌పోర్టు వైద్యులు సుబ్రహ్మణం 184 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. వీరిలో 92 మందికి ఉచితంగా ఎకో, షుగర్ పరీక్షలు చేసి మం దులు ఉచితంగా అందజేశారు. 12 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, పబ్బతి రామ్మోహనరావు, మారం సత్యనారాయణ, వాణిజ్య మండలి అధ్యక్షుడు నకిరికంటి విశ్వేశ్వరరావు, ఎంఎస్ ప్రకాశరావు, గాజుల రాజేశ్వరరావు, వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ మారం అమరయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు మారం సత్యావతి, వైభవ్ క్లబ్ అధ్యక్షుడు ఎం రమేష్, డ్రైవింగ్ స్కూలు ఇన్‌చార్జి వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి

● **కంచికచర్ల..**

పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	19 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	19 వరకు	275238	9848824365




ఇళ్లపై హైటెన్షన్ విద్యుత్ వైర్లు..... నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం

యమపాశాలు

నందిగామరూరల్ : పలు గ్రామాల్లోని కాలనీ ల్లో ఇళ్లపై విద్యుత్ వైర్లు యమ పాశాల్లాగా తయారయ్యాయి. మాగల్లు, కమ్మవారిపాలెం గ్రామాల్లోని కాలనీల్లో పలు చోట్ల ఇళ్లపై హైపర్ టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడంతో కాలనీ ప్రజలు బెంబేలెత్తు తున్నారు. ఎంతో కాలంగా కాలనీలో సమస్యలు పరి ష్కారం కావడం లేదు. మాగల్లు రాఘవయ్య కాలనీ లో ఐదు సంవత్సరాల కిందట మూడు ఎకరాల్లో 108 మందికి ఇళ్లు కట్టుకున్నారు. ఇళ్లపై విద్యుత్ తీగలు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ వాసుల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. విద్యుత్ సమస్య విషయమై గ్రామసభలు, మీ కోసంలో అర్జీలు దాఖ లు చేసుకున్నా ఫలితం లేదు. త్రీఫేజ్ కరెంట్‌తీగలు మూడు అడుగుల ఎత్తులో ఉన్నాయి. పలుచోట్ల ఇళ్లను ఆనుకొని ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. చినుకుపడితే ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆయా గ్రామాల కాలనీలలో ప్రమా దకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని, ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో విద్యుదాఘాతానికి గురై మృ త్యు వాత పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా కాలనీలలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు స్తంభాలు తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



మా గోడు పట్టలేదు

కాలనీలో ఇళ్ల పై హైటెన్షన్ వైర్లు తక్కువ ఎత్తులో ఉన్నాయి. చినుకుపడితే కరెంటు షాక్‌కు గురువుతున్నాం. తీగలను తొలగించాలని అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం.

- పాతగాని మరియమ్మ, మాగల్లు



ప్రాణాలరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం

ఇళ్లపై కరెంట్ తీగలు ఉండటంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. ఐదేళ్ల క్రితం కాలనీలో ఇళ్లు కట్టుకునేందుకు వేసిన పునాదులు బేస్ మట్టం దశలోనే ఆగిపోయాయి. విద్యుత్‌తీగలు ఉండటంతో నిర్మాణాలు జరగడం లేదు. **-దేసుపోగు పెద్ద లక్ష్మయ్య**



సమస్య పరిష్కారం కావడం లేదు

సమస్యను జాతీయ లోక అదాలత్‌లో ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ నిధులతోనే విద్యుత్ లైన్‌లు మార్చడం సాధ్యమని ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు. **-కొమ్మినేని రవిశంకర్**

ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది



కాలనీలో సుమారు 15 మందికి పైగా ఇళ్ల నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ఇళ్లపై విద్యుత్ తీగలు ఉండటంతో కాలనీ వాసులకు ఇళ్లు కట్టుకునేందుకు ఇబ్బందిగా మారింది. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలి.**-వి. భద్రకాళి, ఎంపీపీ**

ప్రభుత్వ నిధులతోనే తొలగింపు



పలు గ్రామాల్లో కాలనీలపై విద్యుత్ తీగలు ఉన్నాయి. తీగలు, స్తంభాలను తొలగించాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. విద్యుత్ శాఖ ద్వారా పనులను మాత్రమే చేస్తాం.

- బ్రహ్మనందం, ట్రాన్స్‌కో ఏఈ, నందిగామరూరల్

ఇంటింటికి మొక్కల పంపిణీ

నందిగామ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వాసవీ క్లబ్ సభ్యులు కోరారు. క్లబ్ అధ్యక్షుడు జల్లా రవి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని చందమామపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటాలని కోరారు. ప్రతి ఇంటికి ఒక మొక్క అందజేశారు. క్లబ్ జోన్ చైర్మన్ దుడ్డు నాగేశ్వరరావు, కోశాధికారి పి వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.



మొక్కలను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	40	40	ఉల్లిపాయలు	23	21
వంగ	24	26	గోరు చిక్కుళ్లు	20	20
బెండ	16	16	దోస	12	12
పచ్చిమిర్చి	21	21	సొరకాయ	8	10
బజ్జీ మిర్చి	20	23	అరటికాయ	8	8
కాకర	10	11	చామ దుంప	26	25
బీర	14	14	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	18	17	కంద	24	26
క్యాబేజి	20	20	బీట్‌రూట్	22	22
క్యారెట్	45	45	కీరదోస	18	18
దొండ	22	22	బీన్స్	58	58
బంగాళ దుంప	14	14	కాప్సికం	48	44
			చిలకడ దుంప	22	25

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నందిగామరూరల్ : తొర్రగుడిపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని ఏటిపట్టు గ్రామాల్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నందిగామ రూరల్ ట్రాన్స్ కో ఏఈ వి.వి.బ్రహ్మానందరావు చెప్పారు. విద్యుత్ స్తం భాలు, తీగల మరమ్మతుల నిమిత్తం సరఫరాను ఆపివేస్తున్నట్లు ఆయన చెప్పారు.



ఆలయంలో పూజలు చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ఆలయాల్లో బ్రాహ్మణ సంఘం నేతల పూజలు

నందిగామ: బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి ఆనందసూర్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఆదివారం స్థానిక మరిడీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు ఈమని సూర్యనారాయణ, ఎన్ ప్రకాష్, పి సుబ్బారావు, విజయలక్ష్మి, రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మిలీనియం మార్చ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ, ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1 నుంచి చేపట్టే మిలీనియం మార్చ్ వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదివారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానన్నారు.



పోటీ పరీక్షల మెటీరియల్ అందజేస్తున్న సీఐ పి.వి.రమణ

క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయి

నందిగామ : సంక్షేమ హాస్టల్ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నందిగామ సీఐ పి.వి.రమణ కోరారు. ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్‌తోపాటు క్రికెట్, వాలీబాల్ కిట్‌లను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్స్‌లో చదివి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారని, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎస్సైలు తులసి రామకృష్ణ, ఏసోబు పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న ఝాన్సీలక్ష్మి

న్యాయవాది ఝాన్సీలక్ష్మీ బీజేపీలో చేరిక

నందిగామ : ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై దేశ వ్యాప్తంగా పెద్ద యెత్తున బీజేపీలో చేరుతున్నారని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుశీల అన్నారు. ప్రముఖ న్యాయవాది ఝాన్సీలక్ష్మి ఆదివారం బీజేపీలో చేరారు. బీజేపీ నాయకులు పి నరసింహారావు, ముక్కపాటి నరసింహారావు, ఎం రమణ, ఎస్‌కె సైదా, చేకూరి మోహన్ దాస్, ముక్తాంబ, సుభాని, బాషా గోనెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతుందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒకొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొంద వచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్టు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క బారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయోఫెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించా. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు
పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్ళ దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించక పోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు
ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21,69,108ను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

ఆంధ్రజ్యోతి 17

జగ్గయ్యపేట

కృష్ణా ● సోమవారం 21 ఆగస్టు, 2017

జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

సినిమాలు

కమల	:	జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	:	లై
సాయికృప	:	నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	:	రూ. 30,150 (24 క్యారెట్లు-10గ్రా)
	:	రూ. 27,738 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	:	రూ.40,500 (కేజీ)

నత్తనడకన ఎత్తిపోతల



ఎత్తిపోతల పథకం



కొత్త పైపులు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం



వృథాగా పడేసిన పాతపైపులు

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని ధర్మవరప్పాడుతండా వద్ద ఉన్న ఎత్తిపోతల పునర్నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 250 ఎకరాల మెట్టపైరుకు నీరు అందించేందుకు 1993వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన పథకం కాలక్రమేణ శిథిలావస్థకు చేరింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయడంతో పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులలో భాగంగా పైప్‌లైన్‌ల ఏర్పాటు ఒక్కటే పూర్తయ్యాయి. ప్రధానమైన మోటార్లు, విద్యుత్ సరఫరా, తదతర పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఆరుమాసాలుగా సాగడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పథకాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు. పథకం కోసం గతంలో ఏర్పాటు చేసిన పైప్‌లు నిర్లక్ష్యంగా ఊరిబయట పారేశారని, వాటిని ఒక చోట భద్రపరచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



నూతన మోటార్లు బిగించాల్సిన పంప్ హౌస్

మఠంలో ప్రత్యేక అన్నాభిషేకం



అన్నాభిషేకం అందుకున్న కాశీ విశ్వేశ్వరస్వామి

జగ్గయ్యపేట: శ్రావణమాస మాసశివరాత్రి సందర్భంగా పట్టణంలో రుద్రభూమి శివాలయం (మఠం)లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి అన్నాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా అభిషేకంలో పాల్గొన్నారు. దేవస్థానం అర్చకులు గట్టి సాయి కుమార్‌శర్మ ఆధ్వర్యంలో భక్తబృందం కార్యక్రమాలు జరిగాయి.

గోతులను పూడ్చండి



కె. అగ్రహారంలో రోడ్డుపై పడిన గోతులు

జగ్గయ్యపేటరూరల్ : కెఅగ్రహారం నుంచి ముక్త్యాల వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి అగ్రహారం గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిని గోతులు పడ్డాయి. తక్షణమే ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి గోతులను పూడ్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మొక్కలు నాటిన బదిలీ ఉపాధ్యాయులు



పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని అన్నవరం గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఆ పాఠశాలకు చేసిన సేవలకు గుర్తుగా పాఠశాలలో మొక్కలు నాటారు. బదిలీపై వెళ్లిన హనుమంతురావు, భవాని శ్రీనివాసరావు మంగిలాల్, రాజశేఖర్‌లను హెచ్‌ఎం వీరరాఘవయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉషారాణి, రామవర్ధిని, రమాదేవి తదితరులు దుశ్శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు.

దనంబోడుపై 'వనం-మనం'

వనం-మనం కార్యక్రమంలో భాగంగా దనంబోడు బౌద్ధరామంవద్ద ఆదివారం శ్రీసత్యసాయి మానవతా ప్రగతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అబ్బాస్ ఆలీ, పి.పాండురంగారావు, నారాయణ, నరసింహరాజు, సుబ్రహ్మణ్యం, లాల్‌జాన్, మౌలాలి, బిక్షం, జీవరత్నం, సందీప్, పవన్ కుమార్‌లు పాల్గొన్నారు. **- జగ్గయ్యపేట**



'కొడాలి' అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

వత్సవాయి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు దుర్గంపూడి రాంబాబు డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు దయతో రెండుసార్లు గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన సంగతి మరచిపోయారని విమర్శించారు. ఆ ఎన్నికల సమయంలో ఆనాటి కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దొంగ అని, గుడివాడ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన సంఘటన మరచిపోయావా అన్నారు. రాజకీయ భిక్ష పెట్టినటువంటి చంద్రబాబునాయుడుపై కువిమర్శలు చేయడం తగునా అన్నారు. నిజాలు మాని అబద్దాలతో కాలం గడపలేరని, తెలుగుదేశం పార్టీ విజయాన్ని కూడా అడ్డుకోలేరన్నారు.

గోతులమయంగా రోడ్డు

వత్సవాయి: తాళ్లూరు నుంచి పెనుగంచిప్రోలు వెళ్లు రహదారి గోతులమయంగా మారి రాళ్లు లేచిపోవడంతో వాహనదారులు ఆ రహదారిపై వెళ్లేందుకు పలు ఇబ్బందులు పడుతున్నారు. మధిర నుంచి పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానానికి నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగుతుంటాయి. సంవత్సరాలపాటు రహదారిని అభివృద్ధి చేయకపోవడంతో గోతులమయంగా మారి రాళ్లు లేచిపోయాయి. రైతులు తమ పంట పొలాలకు నీళ్లను పెట్టుకునేందుకు రోడ్డును పగులకొట్టి నీటిపైపులు వేయడంతో రోడ్డు అంతా ధ్వంసమయింది. రోడ్డును తవ్వేందుకు అధికారుల నుంచి అనుమతి తీసుకుని తిరిగి ఆ గోతులు పూడ్చేవిధంగా అనుమతి పొందాల్సి ఉంది. రైతులు ఎలాంటి అనుమతులు లేకుండా నీటిపైపుల కోసం రోడ్లను ధ్వంసం చేయడంతో రహదారిపై వెళ్లేందుకు వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఆ రహదారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు ఇష్టానుసారంగా తవ్వి ధ్వంసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ధ్వంసమైన రోడ్డును అభివృద్ధి చేసి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అ రహదారి పరిధిలోని గ్రామస్థులు కోరుతున్నారు.

ముత్యాలమ్మకు పూజలు

చాట్రాయి: శ్రావణమాసం ఆఖరి ఆదివారం సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రజలు ముత్యాలమ్మకు పూజలు చేశారు. చాట్రాయి, చనుబండ, సూరంపాలెం, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం, జనార్ధనవరం తదితర గ్రామాల్లో ప్రజలు డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నేడు

వత్సవాయి: వత్సవాయి మండల పరిషత్ కార్యాలయం నందు 21వ తేదీ సోమవారం 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ కాపు కార్పొరేషన్ రుణాల మంజూరు కొరకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు ఉదయం 10.30 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయచంద్ర తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు సంబంధిత ఒరిజనల్ సర్టిపికెట్స్ తీసుకురావాలని ఆయన కోరారు.

రక్తదానంపై చైతన్యం తెచ్చిన ఘనత చిరంజీవిదే

జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.వి.వి.ఎల్ నాయుడు



రక్తదాన శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ నాయుడు, జేఆర్సీ కళాశాల ప్రతినిధులు రంగాపురం, సీఏ బదరీనారాయణ తదితరులు

జగ్గయ్యపేట: సినీ హీరోల జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించే సత్ సంప్రదాయాన్ని, రక్తదానంపై చైతన్యం తెచ్చిన ఘనత చిరంజీవికి, ఆయన అభిమానులకే దక్కుతుందని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీవీవీఎల్ నాయుడు ప్రశంసించారు. ఆదివారం స్థానిక జేఆర్సీ కళాశాల ఆవరణలో చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ జేఆర్సీ చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి సీఏ బదరీనారాయణ, డాక్టర్ అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నేత సయ్యద్ మౌలాలి అధ్యక్షతన జరిగిన సభలో సీఐ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల స్ఫూర్తిని రగిలించిన చిరంజీవిని అభినందించారు. జేఆర్సీ చైర్మన్ రంగాపురం మాట్లాడుతూ విద్యార్థులు సేవా కార్యక్రమాలకు ముందుకు రావటం ముదావహమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సీఏ బదరీనారాయణ, డాక్టర్ ఎన్.అనిల్‌కుమార్, చిరంజీవి యువ నేతలు సయ్యద్ మౌలాలి, మోసిన్‌లు ప్రసంగించారు. రక్తదాన శిబిరంలో 120 మంది పాల్గొని రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు శిబిరంలో సేవలు అందించారు. కార్యక్రమంలో అభిమాన సంఘ నేతలు ఇ.కిశోర్, గోపికృష్ణ, మస్తాన్, గోపి, ఉమా, శివ, గోపి, శివరామ్, శ్రీకాంత్, నర్సి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 20వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 20వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -ఆనందోబ్రహ్మ
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా



లబ్ధిదారునికి ట్రాక్టర్ తాళాలను అందజేస్తున్న నూతక్కి వేణు

సబ్సిడీపై ట్రాక్టర్ అందజేత

నూజివీడు రూరల్: రాష్ట్రప్రభుత్వం రైతులకు చేయూతగా నిలిచేందుకు సబ్సిడీద్వారా ట్రాక్టర్‌లను అందజేస్తోందని టీడీపీ నాయకుడు నూతక్కివేణుగోపాలరావు అన్నారు. సబ్సిడీపై బత్తులవారిగూడెం గ్రామానికి చెందిన దొండపాటి దాసుకు ట్రాక్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తులవారిగూడెం గ్రామ ఉపసర్పంచ్ ముసునూరు రాజాబాబు, కొలుసు ఆంజనేయులు, మండలటీడీపీ కార్యదర్శి సింగవరపు మురళీకిషోర్, వెంకటాయపాలెం గ్రామసర్పంచ్ బాణావతుగోప్యా తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సర్పంచ్, ఎస్సై తదితరులు

మొక్కలు నాటిన సర్పంచ్, ఎస్సై

ముసునూరు: ముసునూరు ఎస్సీకాలనీలోవున్న అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో ఆదివారం సర్పంచ్‌రేగులగోపాలకృష్ణ, ఎస్సై కె.శివనారాయణలు మొక్కలు నాటారు. అంగన్‌వాడీప్రహరీపక్కన పశువులను కట్టివేసి అపరిశుభ్రతవాతావరణాన్ని నెలకొల్పు తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుమేరకు ఎస్సై తన సిబ్బందితో అంగన్‌వాడీకేంద్రం పరిసరప్రాంతంలో పశువులను కట్టివేస్తున్న పశుపోషకులతో మాట్లాడి పశువులను తొలగించి ఆస్థలాన్ని శుభ్రం చేయించారు. అనంతరం సర్పంచ్ రేగులగోపాలకృష్ణతో కలిసి ఎస్సై మొక్కలను స్థలంలో నాటారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బందికి అంగన్‌వాడీకేంద్ర పరిసరప్రాంతాన్ని శుభ్రంగా ఉంచు కునేవిధంగా ఎప్పటికప్పుడు చూసుకోవాలని వారు సూచించారు.



ప్రైవేట్ పాఠశాలల కార్యవర్గం ఎన్నిక

నూజివీడు టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్‌పాఠశాలల నూజివీడుడివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నూజివీడు సాయి ప్రణీత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యవర్గ అధ్యక్షుడిగా త్రివిధపాఠశాల కరస్పాండెంట్ సబ్బినేని శ్రీనివాసరావు, కార్యదర్శిగా సాయిప్రణీత, పాఠశాల కరస్పాండెంట్ కె.అనురాధ, కోశాధికారిగా ముసునూరు భారతివిద్యాలయం కరస్పాండెంట్ శౌరిలు ఎన్నిక అయ్యారు. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మండలాల నుంచి వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు వీరిని ఎన్నుకోగా ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ మేడా మోహన్‌రావు, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ అవస్థలు?

- 33 ఏళ్లుగా అభివృద్ధికి నోచని జడ్పీ రహదారి
- గోగులంపాడు -ముక్కొల్లుపాడు రోడ్డుతో నరకయాతన
- పూర్తిగా గుంతల మయం ● ముళ్ల చెట్లతో మూసుకుపోయిన రోడ్డు
- ప్రభుత్వాలు మారుతున్నా తప్పని అవస్థలు ● ప్రజల గగ్గోలు

(ముసునూరు)

మండలంలోని గోగులంపాడు -ముక్కొల్లుపాడు జడ్పీరహదారి ఎన్నోఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారింది. దీంతో పాటు ఇరుపక్కలా ముళ్లకంచెలు పెరుకుపోవడంతో వాహనదారులు, ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోగులంపాడు ఆర్‌అండ్‌బీ రహదారినుంచి నూజివీడుమండలం ముక్కొల్లుపాడు ఆర్‌అండ్‌బీ రహదారి వరకు ఐదున్నర కిలోమీటర్ల పొడవునవున్న ఈ జడ్పీరహదారి 33 సంవత్సరాలక్రితం అభివృద్ధి చేశారు. 1982వ సంవత్సరంలో జడ్పీరహదారిగా మారిన ఈ రహదారిలో రెండువంతెనల నిర్మించారు. 1984లో జడ్పీ చైర్మన్ సుంకరసత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో మెటల్‌వేసి రహదారిని అభివృద్ధి చేశారు. అప్పటినుంచి ఈ రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో మరింత అధ్వానంగా మారడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రెండు విడతలుగా జడ్పీ, ఎమ్మెల్యేనిధులు రూ.10లక్షలతో గోగులంపాడు ఆర్‌అండ్ బీరహదారి నుంచి కిలోమీటన్నర పొడవున కొత్తూరువరకు రహదారి అభివృద్ధి జరిగింది. మిగిలిన నాలుగుకిలోమీటర్ల రహదారి మాత్రం ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేదు. రెండుమండలాల లింకురహదారిలో కొండవాగు, పొలిమేరవాగు, కొత్తూరువాగులు ఉండగా వర్షాకాలంలో ఈ వాగులు పొంగిపొర్లడంతో రెండు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోగులంపాడు, ముక్కొల్లుపాడు గ్రామాల రైతులు సుమారు 500 ఎకరాల్లో వాణిజ్యపంటలువేస్తుండటంతో వారిపంటలను మార్కెట్‌కు తరలించేందుకు ఈ రహదారిలో పడుతున్న బాధలు వర్ణనాతీతం. ప్రభుత్వాలు మారుతున్నా ఈ రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎటువంటి చర్యలుతీసుకోవడం లేదని రెండుమం డలాల ప్రజలు వాపోతున్నారు. ఇటీవల జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మండల పర్యటనలో భాగంగా ఈ రహదారిని పరిశీలించగా, ఈరహ దారిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేయాలని, నిధుల ప్రతిపాదనల నివేదికను ఆమెకు అందజేసినా ఇప్పటివరకు నిధులు కేటాయించలేదని గ్రామ స్థులు, నాయకులు అంటున్నారు.



ఇరువైపులా ముళ్ళకంచె పేరుకు పోయిన గోగులంపాడు - ముక్కొల్లుపాడు రహదారి

రహదారిపై నడిచే పరిస్థితి లేదు



మండవ బ్రహ్మేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, గోగులంపాడు

ఈ రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి 33 సంవత్సరాలు అయింది. దీంతో రహదారిలో నడిచేపరిస్థితి లేదు. 500 ఎకరాల్లో రైతులు వెళ్ళేందుకు ఈ రహదారి ప్రధానమైంది. తమపంటలను ఈ రహదారిగుండా మార్కెట్‌కు తీసుకువెళ్ళేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా పట్టించుకోవడం లేదు



పిల్లి లోకరాజు, చింతలవల్లి రైతు

రహదారి గోతులమయంగా మారడంతో పాటు ఇరుపక్కలా కంచెపొదలు పెర గడంతో ప్రయాణం నరకయాతనగా మారుతోంది. నూజివీడు మండలం ముక్కొ ల్లుపాడు వెళ్ళేందుకు దగ్గర రహదారి కావడంతో వాహనదారులు ఈ రహదారి గుండానే వెళ్ళటంతో పాటు రైతులు తమ పంటపొలాలకు అధికసంఖ్యలో వెళతా రు. ప్రభుత్వాలు మారుతున్నా రహదారి అభివృద్ధిమాత్రం నోచుకోవడం లేదు.

వాగులపై వంతెనలు నిర్మించండి



పటాపంచెల శ్రీనివాసరావు, కొత్తూరు

ఈ రహదారిలో మూడువాగులు ఉన్నాయి. వర్షం పడినప్పుడల్లా ఈ వాగులగుండా నీటిప్రవాహం వెళుతుండటంతో రైతులు పండించిన పంటలను బయటకుతెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ మూడువాగుల పై వంతెనలు నిర్మించి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలి.

నృత్యాలు, పాటలతో అనాథ పిల్లల సందడి

స్నేహారైడ్స్ వసతిగృహంలో ఉత్సాహంగా ఆనంద ఆదివారం

నూజివీడు టౌన్: పట్టణంలోని స్నేహారైడ్స్ అనాథ పిల్లల వసతిగృహంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఆనంద ఆదివార కార్యక్రమం పిల్లలు, పెద్దలు జోకులతో, నృత్యాలతో, పాటలతో ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. సినిమాపాటలకు స్నేహారైడ్స్ సంస్థపిల్లలు చేసిన నృత్యాలు అదరగొట్టాయి. ఈ సందర్భంగా కిలికిలి పాటకు స్నేహిత బృందం డ్యాన్స్ వీక్షకులను సైతంస్టెప్పులు వేయించింది. ఈ కార్యక్రమంలో మాటూరిప్రసాద్, యిరవశంకర్‌రావు, రిటైర్డ్ ఎంఈవో గోవిందరావు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్నేహారైడ్స్ అధినేత నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో

నూజివీడుమండలంలోని పలుగ్రామాల్లో ఆనంద ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జంగంగూడెం గ్రామంలో జరిగిన ఆనంద ఆదివారం కార్యక్రమంలో ఎంపీపీ తొమ్మండ్రుశ్రీనివాసరావు, మండల విద్యాశాఖఅధికారి ఆర్.ఎస్.వి ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ యాకోబు, ఎస్.ఎంసీ ఛైర్మన్ రాంబాబు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన యోగావిన్యాసాలు, సినిమాపాటలకు నృత్యాలు, డైలాగులు, కర్రసాము, వివిధ విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



కిలికిలిఅంటూ స్టెప్పులు వేస్తున్న స్నేహాబృందం

చంద్రన్నబీమా సహాయం అందజేత

చాట్రాయి: మండలంలోని చనుబండలో ఇటీవల షేక్‌రాంబాబు మృతిచెందగా చంద్రన్నబీమాపథకం కింద అంత్యక్రియల ఖర్చు రూ.5వేలు, భార్య తిరుపతమ్మకు ఆదివారం మండల టీడీపీమాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరసాశ్రీనివాసరావు, తేనేటివేణు, కిరణ్, నక్కారాము తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు బీమా సొమ్ము అందజేస్తున్న మోరంపూడి

ఇంటర్వ్యూ

లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులతో జాప్యం

గృహనిర్మాణ శాఖ ఏఈ సత్యనారాయణరాజు



(నూజివీడు రూరల్)

ప్రశ్న: ఎన్టీఆర్, పీఎం ఏవై పథకంలో ఎన్నిగృహాలకు రుణాలు మంజూరు అయ్యాయి?

జ: పీఎంఏవై ద్వారా 516 గృహాలకు, ఎన్టీఆర్‌గృహనిర్మాణ పథకంలో 649 గృహాలకు అనుమతులు వచ్చాయి.

ప్రశ్న: ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టకపోవడానికికారణాలు ఏమిటి?

జ: లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ఇళ్ళనిర్మాణానికి ముందుకు వెళ్ళలేకపోతున్నారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో కూడా జాప్యం జరుగుతోంది. పొజిషన్ సర్టిఫికెట్లు తహసీల్దార్ కార్యాలయంలో తీసుకుని గృహనిర్మాణశాఖ అధికారులకు అప్పగించాలి.

ప్రశ్న: లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం ఏమైనా ఉందా?

జ:జన్మభూమికమిటీలు సిఫార్సుచేసిన లబ్ధిదారులనే ఎంపిక చేస్తున్నాం.

ప్రశ్న: బిల్లులచెల్లింపులో జాప్యం జరగటానికి కారణం?

జ:ఎంపీసీకి (నేషనల్ పేమెంట్ కార్పొ రేషన్)కు ఆధార్‌అనుసంధానం కాకపోవడం వల్ల జాప్యం జరుగుతోంది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చెల్లింపులు జరగటం లేదు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 19	పచ్చిమిర్చి - రూ.29	కంద - రూ.28
బెండ - రూ.17	బంగాళదుంప - రూ.18	క్యారెట్ - రూ.28
బీర - రూ.13	చామదుంప - రూ.29	దొండ - రూ.24
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.24	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.40	దోస - రూ.19	చిక్కుడు - రూ.24
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

22, 23 తేదీల్లో ఇంటర్వ్యూలు

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిమండల పరిధిలో కన్వర్జెన్సీరుణాలు కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఈనెల 22, 23 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆగిరిపల్లి ఎంపీడీవో గౌసియాబేగం చెప్పారు.

చెరువులకు జలకళ


నీటితో కళకళలాడుతున్న ముసునూరు నగరాలా చెరువు

- వర్షాలకు చెరువుల్లోకి చేరుతున్న వరదనీరు
- నీటితో కళకళ లాడుతున్న గుడిపాడు, గుళ్ళపూడి, వలసపల్లి చెరువులు

ముసునూరు: అల్పపీడనప్రభావంతో గత మూడురోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలుగ్రామాల్లోవున్న చెరువులు వర్షపునీటితో కళకళలాడుతున్నాయి. శనివారం ఉదయం నుంచి కురుస్తున్నవర్షానికి చెరువుల్లోకి వరదనీరు చేరుతోంది. నీరు-చెట్టు పథకంలో చెరువులుపూడికతీత పనులను చేపట్టి అభివృద్ధి చేయడంతో వర్షానికి నీరుచేరి చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. ముసునూరులోని నగరాలా చెరువులో వరదనీరు చేరడంతో ఇప్పటికే సగానికి పైగా చెరువు నిండింది. మరికొన్నిచెరువుల్లో ఒకమోస్తారు నీరుచేరింది. గుళ్ళపూడి పాటిబండ్ల శ్రీరామయ్య సప్లైచానల్ ద్వారానీరుప్రవాహం వేగంగా రావడంతో గుడిపాడు, గుళ్ళపూడి, వలసపల్లి తదితర గ్రామాల్లోని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. అలాగే బలివే, వెంకటాపురం, తమ్మిలేరువద్ద నిర్మించిన చెక్‌డ్యామ్‌వల్ల వేల్పుచర్ల సప్లైచానల్‌ద్వారా నీరువెళ్ళటంతో వేల్పుచర్లలోని పలుచెరువులకు నీరు చేరుతోంది. మరికొన్నిగ్రామాల్లో ఒకమోస్తారు వర్షం కురవడంతో చెరువుల్లోకి నీరుచేరిన పరిస్థితి కూడా నెలకొంది. ఇదేవిధంగా మరో మూడురోజులపాటు విస్తారంగా వర్షాలుకురిస్తే మండలంలోని చెరువులు పూర్తిస్థాయిలో నీటితో నిండేఅవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ట్రిపుల్‌ఐటీ విద్యార్థుల స్వచ్ఛభారత్

నూజివీడు టౌన్: నూజివీడుట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్‌క్వార్టర్స్, బ్యాంకు, హాస్పిటల్ పరిసరప్రాంతాల్లో చెత్తతొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని నూజివీడుట్రిపుల్‌ఐటీ క్యాంపస్ డైరెక్టర్ వి.విదాసు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్‌అసిస్టెంట్ జి.శ్యామ్‌బాబు, ఉద్యానవనఅభివృద్ధికి 50 గులాబిమొక్కలను అందజేయగా, ఎస్.ఆర్‌కె చిన్నబాబు, కిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

చాట్రాయి: వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, విగ్రహాల ఏర్పాటుకు తగిన అనుమతులు తీసుకోవాలని ఎఎస్సై పి.వి కృష్ణారావు ప్రజలను కోరారు. చాట్రాయి సెంటర్లో వినాయకచవితి ఉత్సవాల నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎఎస్సై మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాటుకు స్థానిక కమిటీలు, తప్పనిసరిగా పోలీస్‌అనుమతి తీసుకోవాలని, మైకుపర్మిషన్ డీఎస్పీ నుంచి పొందాలని, నిమజ్జనం గురించి పోలీస్‌స్టేషన్‌కు తగిన సమాచారమిస్తే అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా వినాయక నవరాత్రులను జరుపుకోవాలని ఏఎస్సై కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, గ్రామప్రముఖులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పనుల పరిశీలన

నూజివీడు రూరల్: స్వచ్ఛభారత్‌లో భాగంగా మండలంలోని అన్నవరం గ్రామంలో మరుగుదొడ్లనిర్మాణాన్ని అట్లూరిరమేష్‌ఛారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరిరమేష్, అన్నవరం గ్రామసర్పంచ్ వీరమాచినేని సత్యనారాయణలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అట్లూరిరమేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో భాగంగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపుమేరకునియోజకవర్గంలోని నాలుగుమండలాల్లో 1300 మరుగుదొడ్లనిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదాల ప్రసాద్, అట్లూరిశ్రీను, నీటిసంఘం అధ్యక్షులు దున్నపోతుల సత్యనారాయణ, ట్రస్ట్‌కార్యదర్శి మోరంపూడి జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న హరినాథ్, పుల్లారావు తదితరులు

ఫారెస్ట్ -4 నోటిఫికేషన్ రద్దు చేయాలి

విస్సన్నపేట: పేదలు ఎన్నోఏళ్ళుగా సాగుచేసుకుంటున్న అటవీభూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కుట్రపన్నుతోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీసంఘం జిల్లాకమిటీ ప్రభుత్వాన్ని విమర్శించింది. ఆదివారం విస్సన్నపేట లిబరేషన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీసంఘం జిల్లాకమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి డి.హరినాథ్, వ్యవసాయకూలీసంఘం జిల్లాకార్యదర్శి దుర్గంపుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విస్సన్నపేట, ముసునూరు, చాట్రాయి మండలాల్లో ఎన్నోఏళ్ళుగా పేదలు సాగుచేసుకుంటున్న అటవీభూమిని ప్రభుత్వం స్వాధీనంచేసుకునేందుకు 4నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థకు వేలాది ఎకరాలు కట్టబెట్టేప్రభుత్వం పేదలు సాగుచేసుకుంటున్న భూములను లాక్కునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ప్రభుత్వం 4నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అటవీభూముల డినోటిఫై చేయాలనే విధానాన్ని చంద్రబాబుప్రభుత్వం కుట్రపూరితంగా అమలు చేస్తోందని దీనిమూలంగా అణగారిన వర్గాలవారే నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ నోటిఫికేషన్‌ను రద్దుచేసిపేదవారు సాగుచేసుకుంటున్న భూముల జోలికి వెళ్ళకుండా ఖాళీగావున్న అటవీభూములను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్‌నాయకులు, వ్యవసాయ కూలీసంఘం నాయకులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన బీఎస్ఎన్ఎల్ సిగ్నల్స్

నాలుగు రోజులుగా ఈదర గ్రామంలో అవస్థలు

ఆగిరిపల్లి: మండలపరిధిలోని ఈదరగ్రామంలో గత నాలుగురోజులుగాబీఎస్ఎన్ఎల్ సెల్‌సిగ్నల్స్ నిలిచిపోయి వినియోగదారులు అవస్థలకు గురవుతున్నారు. ఈదర పరిసరగ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సిమ్‌వాడకం దారులకు సిగ్నల్స్ అందకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇక్కడ సెల్‌సిగ్నెల్ అంతరాయంపై స్థానిక బీఎస్ఎన్ఎల్ అధికారులకు, నూజివీడు బీఎస్ఎన్ఎల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తానుస్వయంగా ఫిర్యాదు చేసినప్పటికి ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప సెల్‌సిగ్నెల్స్ వచ్చేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈదర గ్రామానికి చెందిన నీలం సునీల్‌దేవ్‌కుమార్ చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి వెంటనే సిగ్నల్స్ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

అమిత్‌షా సభలకు మైనార్టీలు తరలిరావాలి

విస్సన్నపేట: బీజేపీ జాతీయఅధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్రపర్యటన సందర్భంగా మైనార్టీ వర్గాలు తరలి రావాలని జిల్లామైనార్టీమోర్చా అధ్యక్షుడు ఎస్‌కె బాజీబాబా విజ్ఞప్తి చేశారు. ఈనెల 28,29,30 తేదీల్లో రాష్ట్రంలో అమిత్‌షా పర్యటన జరుగుతుందన్నారు. 28వ తేదీన గన్నవరం విమానాశ్రయం వద్దనుంచి విజయవాడలోని రాష్ట్రపార్టీ కార్యాలయంవరకు పెద్దఎత్తున ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీమోర్చా కార్యకర్తలు, నాయకులు, ముస్లిమ్‌మైనార్టీలు అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బాజీబాబు పిలుపునిచ్చారు.

ముత్యాలమ్మకు పూజలు

చాట్రాయి: శ్రావణమాసం ఆఖరిఆదివారం సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రజలు ముత్యాలమ్మకు పూజలు చేశారు. చాట్రాయి, చనుబండ, సూరంపాలెం, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం, జనార్ధనవరం తదితర గ్రామాల్లో ప్రజలు డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్ళి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

తహసీల్దార్, ఎస్సైలకు అభినందన

ముసునూరు: ఉత్తమసేవాపతకాలను అందుకున్న ముసునూరు మండల తహసీల్దార్ కె.బీసీతారామ్, ఎస్సై కె.శివనారాయణకు ముసునూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకర్లతో జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు వై.ఎస్.ఆర్ చౌదరి, మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మాదాలవీరవెంకయ్య, సీనియర్‌కాంగ్రెస్‌నాయకులు వలసపల్లి రామచంద్రప్రసాద్, మాజీసొసైటీ అధ్యక్షులు దేవినేనివీరభద్రరావు తదితరులు తహసీల్దార్, ఎస్సైలకు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధిలో అత్యంత ఉత్తమసేవలను అందించి మరిన్ని అవార్డులను పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

నూజివీడు టౌన్: మాజీప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని నూజివీడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ఆర్‌పేటలోని రాజీవ్‌విగ్రహానికి, రాజీవ్‌సర్కిల్లోని ఆయన చిత్రపటానికి పీసీసీ కార్యదర్శులు బి.డిరవికుమార్, పాతూరి రవిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను , సాంకేతికరంగంలో ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించారు. నేటియువతరం రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి పరిమిసాగర్‌కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నే నాగేశ్వరరావు, పాలడుగునాగభరత్, యార్లగడ్డ ఆంజనేయులు, యువజనకాంగ్రెస్‌నాయకులు గోళ్ళపవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో

విస్సన్నపేట: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీజయంతి కార్యక్రమం ఆదివారం విస్సన్నపేటలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో రాజీవ్‌గాంధీవిగ్రహానికి పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జి. రాంబాబు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా అందరికి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రెడ్డినటరాజు, జిల్లాకాంగ్రెస్‌కార్యదర్శి ఎల్.వి వెంకట్రావు, మండలకాంగ్రెస్‌పార్టీ మాజీఅధ్యక్షుడు గోళ్ళవెంకటగుర్నాధరావు, మాజీసర్పంచ్ కుక్కడపుప్రసాదరావు, మాజీఎంపీటీసీ సభ్యుడు పెండెం నాగేశ్వరరావు, తోటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అబ్బుర పరుస్తున్న కంద మొక్క



తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో తాడికొండ దుర్గారావు ఇంటి ఆవరణలో కందమొక్క సుమారు పది అడుగుల ఎత్తు పెరిగి అబ్బుర పరుస్తోంది. ఐదు నెలల క్రితం కంద దుంపను నాటటంతో ఏపుగా పెరుగుతు వస్తోందని, ఎలాంటి ఎరువులు వేయకుండానే మొక్క చాలా బలంగా పెరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కందమొక్క సహజంగా మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతందని ఉద్యానశాఖ ఎంపీఈవో శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల వద్ద పెరిగే మొక్క నీడలో ఉంటే సూర్యరశ్మి కోసం ఎత్తుగా పెరుగుతుందని అన్నారు. ఏది ఏమైనా ఈ కంద మొక్క చూపరులను అబ్బురపరుస్తోంది.



నిల్వ ఉంచిన కొబ్బరి కాయలు (ఇన్‌సెట్లో నరేకేస్తున్న తోట)

ధర లేక కొబ్బరి రైతు విలవిల

కలిదిండి : కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కొబ్బరి తోటలు సాగు చేస్తున్న రైతులు అల్లాడుతున్నారు. దాళ్వా పంట లేకపోయినప్పటికీ కొబ్బరిపై ఆదాయం వస్తుండడంతో మండలంలో ప్రతి చెరువు, పొలంగట్లపై కొబ్బరి చెట్లను పెంచుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరికాయ ధర రూ.మూడుకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయలు చెట్టు నుంచి తీసి పోగు పెట్టడానికి కాయకు రూ. రెండు ఖర్చవుతుందని వాపోతున్నారు. కొంతమంది రైతులు కొబ్బరి చెట్లను నరికి కుప్పలు తెప్పలుగా పడేస్తున్నారు. చేపల చెరువులపై ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్‌లతో తొలగిస్తున్నారు. కొంతమంది రైతులు కాయలను నూనెకు ఉపయోగించుకుంటున్నారు. దేవాలయాల వద్ద ఒకొక్క కాయ రూ. 15 నుంచి రూ. 20 అమ్ముతున్నారు. దళారులంతా సిండికేట్‌గా ఏర్పడి కాయలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొబ్బరికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు.



గూడూరు సెంటర్‌లో భవన శిథిలాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

చురుగ్గా రహదారి విస్తరణ పనులు

గూడూరు : గూడూరులోని ప్రధాన సెంటర్‌లో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని నాలుగులైన్ల రహదారిగా విస్తరిస్తున్న నేపథ్యంలో గూడూరు ప్రధాన సెంటర్‌లో సుమారు 75కు పైగా నివాస, వ్యాపార దుకాణ సముదాయాలను తొలగించాల్సి వచ్చింది. అయితే భవన యజమానులు నష్టపరిహారం చెల్లించే విషయంలో కోర్టును ఆశ్రయించారు. కానూరు, పోరంకి ప్రాంతాల్లో ఇచ్చే నష్టపరిహారం తమకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేయడంతో పనులు పెండింగ్‌లో పెట్టారు. పది రోజుల క్రితం రెవెన్యూ, హైవే అధికారులు బాధిత కుటుంబాలతో చర్చలు జరిపి ముందు నిర్ణయించిన నష్టపరిహార సొమ్మును వారి ఖాతాలలో జమ చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో విస్తరణ పనులు వేగవంతమయ్యాయి.

విరగబూసిన తైవాన్ జామ

● మొదటిగా మోపిదేవిలో సాగు

మోపిదేవి : మెట్ట, వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలో ప్రయోగాత్మకంగా జామ సాగు చేస్తున్నారు. మోపిదేవికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు గద్దె రఘురామారావు, ఆయన కుమారుడు శరత్‌చంద్రలు ఎనిమిది ఎకరాల్లో మోపిదేవివార్పు వద్ద కృష్ణానది ఒడ్డున సాగు చేపట్టారు. జంగారెడ్డిగూడెం నుంచి క్లోనింగ్ చేసిన తైవాన్ రకపు జామ మొక్కలను తీసుకువచ్చి మూడు దఫాలుగా నాటారు. రెండు సంవత్సరాల క్రితం రెండు విడతల్లో ఐదు ఎకరాలు, ఇటీవల ఆరు నెలల ముందు మూడు ఎకరాల్లో జామ సాగు ప్రారంభించారు. నాటిన ఆరు నెలలకే పంట కాపు ఏర్పడగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాదని రైతు చెబుతున్నాడు. సంవత్సరకాలం గడిచిన తర్వాత వచ్చిన కాపును యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాల వయస్సున్న ఐదు ఎకరాల తోటలో ఎకరాకు 15 టన్నులు దిగుబడి సాధించినట్లు రైతులు తెలిపారు. జామతోటలో నులిపురుగు తెగుళ్ల ద్వారా పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా ఎర్రనేలలో జామ సాగు చేస్తుంటారని, ప్రయోగాత్మకంగా జిల్లాలోనే ప్ర ప్రథమంగా మోపిదేవిలో సాగు ప్రారంభించి ఆశించిన దిగుబడులు సాధిస్తున్నట్లు రఘురామారావు తెలిపారు.



ఆరు నెలల వయస్సు తోట



పూత, పిందెల్లో తోట



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త

రీసెర్చ్ శాస్త్రవేత్త పరిశోధన

బెంగుళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్టు డా.ఎం.శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం మోపిదేవివార్పు వద్ద సాగు చేస్తున్న జామతోటను పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తోటను పరిశీలించారు. ప్రస్తుతం తోట పూత, పిందె, దశలో ఉంది. ఆరు నెలల వయస్సు తోటను పరిశీలించారు. ఆరు నెలల వయస్సులోని పూత వచ్చి పంట ఏర్పడుతుందని, నాణ్యమైన దిగుబడి రాదన్నారు. మొక్క భారీ ఎత్తున పెరగకుండా పూర్తిస్థాయిలోనే చివర్లు ఎప్పటికప్పుడు కత్తించుకోవాలన్నారు. నులిపురుగు నివారణకై మొక్కలు నాటే సమయంలోనే జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. మొక్కతో వచ్చిన ప్లాస్టిక్ సంచిని తొలగించి వేర్లు వేడినీటితో శుభ్రం చేయటం ద్వారా వాటిని అంటుకుని ఉన్న తెగుళ్లను వ్యాప్తి చేసే బ్యాక్టీరియా చని పోతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించి బయో ఫెస్టిసైడ్స్, బయో ఫెర్టిలైజర్స్‌పై దృష్టి సారించాలన్నారు. వేప నూనె, ట్రైకో డర్మా, సూడోమోనాస్, పాసిలో మైసిస్ వంటి పదార్థాలను వాడటం ద్వారా నులిపురుగులు నివారించవచ్చన్నారు. విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ తైవాన్ రకపు పంటలకు ఆశించిన రేటు లభిస్తుందన్నారు.

ఎకరాకు పెట్టుబడి రూ.లక్ష



మోపిదేవి వార్పు వద్ద ఎనిమిది ఎకరాల్లో తైవాన్ రకపు జామను సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఎకరానికి 15 టన్నుల వరకు దిగుబడి సాధించాం. పంటను విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి పట్టణాలకు ట్రే ప్యాకింగ్ ద్వారా పంపుతాం. ప్రస్తుతం టన్నుకు రూ.40 వేల వరకు మార్కెట్‌లో ధర పలుకుతుంది.

- గద్దె రఘురామారావు, రైతు

బుడమేరు నిర్వాసితులకు
పరిహారం ఇవ్వండి

నందివాడ : భూసేకరణ చేసిన రైతులకు ప్రభుత్వం తక్షణం పరిహారం అందించాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుట్టగుంట పంచాయతీ కార్యాలయంలో ఉంగుటూరు, నందివాడ, పెదపారుపూడి, కంకిపాడు మండలాలకు చెందిన బుడమేరు నిర్వాసితుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం కాకుండా పాత నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిహారం రూ. 52 కోట్లు ఐదేళ్లు దాటినా ఇప్పటి వరకు రైతులకు చెల్లించలేదన్నారు. కాంట్రాక్టర్‌లకు మాత్రం చేసిన పనికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందని, ఇది చాలా దారుణమన్నారు. తక్షణ పరిహారం అందించక పోతే దశల వారీగా పోరాటం చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ నెల 21న ఎంఆర్వో, పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన, 22 నుంచి 27 వరకు గ్రామ సమావేశాలు, 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి గుడివాడ డివిజన్ రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణారెడ్డి, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కరరావు, ఎలుకపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు, రైతులు వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ, రంగారావు, కొల్లి అజయ్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, వల్లూరుపాలెం పంచాయతీలకు
ఇసుక సీనరేజి నిధులు 50 : 50

ఎమ్మెల్యే కల్పన

తోట్లవల్లూరు : 2012 సంవత్సరంలో ఆర్‌ఎస్ నెం 445లో వల్లూరుపాలెం ఇసుక క్వారీకి జరిగిన వేలం ద్వారా వచ్చిన సీనరేజీ నిధులు రూ. 2,21,69,108లను తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీలకు చెరిసగం పంపిణీ చేస్తు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన చెప్పారు. మండలంలోని పాములలంకలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్పన మాట్లాడుతూ 445 సర్వే నెంబరుపై వివాదం ఏర్పడటంతో వల్లూరుపాలెం మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు హైకోర్టులో కేసు వేశారని, అప్పటి నుంచి ఈ నిధులు పెండింగ్‌లో ఉండి పోయాయని తెలిపారు. తోట్లవల్లూరు పంచాయతీకి నిధులు మొత్తం రావాలని తోట్లవల్లూరు గ్రామస్థులు కూడా హైకోర్టుకి వెళ్లారని తెలిపారు. అయితే తోట్లవల్లూరు, వల్లూరుపాలెం రెండు గ్రామపంచాయతీలకు ఈ నిధులు చెరిసగం ఇవ్వాలని హైకోర్టు ఇటీవల ఆర్డర్ ఇచ్చిందన్నారు.

నేడు రొయ్యూరు క్వారీ ప్రారంభం

మండలంలోని రొయ్యూరులో ఉచిత ఇసుక క్వారీని సోమవారం ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కల్పన చెప్పారు. ఉచిత ఇసుక 50వేల క్యూబిక్ మీటర్లు తవ్వేందుకు మైనింగ్ అనుమతులు వచ్చాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ జి భద్రు, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, బండి శ్రీమన్నారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, తోట్లవల్లూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు(రాజా) తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - పిదా
శ్రీకృష్ణ - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

పంట పొలాలను తొక్కేస్తున్నారు!


పంటపై నడుస్తున్న లైన్ వాకర్స్

- గెయిల్ పైపులైన్ వాకర్లపై రైతుల ఆగ్రహం
- కలెక్టర్, ప్రజాప్రతినిధులు స్పందించాలని వినతి

(ఎ.కొండూరు)

దేశానికి వెన్నుముక రైతన్న అని తరచూ ప్రభుత్వాలు, అధికారులు చేసే ప్రకటనలకు భిన్నంగా హెచ్‌పీసీఎల్ గెయిల్ సంస్థ రైతుల జీవితాలతో ఆడకుంటోందని రైతులు భగ్గుమంటున్నారు. హెచ్‌పీసీఎల్, గెయిల్ పైపులైన్లపై పనిచేసే లైన్‌వాకర్లు రాత్రులు, పగలు రైతులు సాగుచేస్తున్న పంటపొలాలను తొక్కుకుంటూ వెళుతూ పంటను నాశనం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం తూర్పు మాధవరం, కుమ్మరికుంట్ల, చీమలపాడు, రామచంద్రాపురం గ్రామాల గుండా హెచ్‌పీసీఎల్ గెయిల్ పైపులైన్లను ఏర్పాటు చేశారు. అప్పట్లో రైతులకు భూసేకరణ కాదు భూ వినియోగం అని చెప్పి నష్టపరిహారం కూడా మార్కెట్‌ధరలో 10శాతం అందించి వందలసంఖ్యలోనే పరిహారం ఇచ్చారు. పైపు ఏర్పాటు చేసిన తరువాత పంట సాగుచేసుకోవచ్చని, ఎటువంటి నష్టం జరగదని, అప్పట్లో రైతులకు తెలిపి పైప్‌లైన్ ఏర్పాటుచేశారు. ప్రస్తుతం రైతులు మామిడితోటలు నరికి పంటభూములుగా మారుస్తున్న సమయంలో రైతులు పత్తి, మిర్చి, మొక్కజొన్నలాంటి విలువైన పంటలు సాగుచేస్తుంటే లైన్ వాకర్స్ అర్థరాత్రులు, పగళ్ళు అంతా పైరులపై నుంచి తొక్కుకుంటూ వెళుతున్నారని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా మిర్చిపై వెళ్ళడం ద్వారా ఒక్కో మొక్క రూపాయి చొప్పున కొనుగోలుచేసిన రైతులు వీరి నడకదారి వలన నష్టపోతున్నారు. లైన్‌వాకర్లను పొలం గట్లపై నుంచి వెళ్ళమంటే పొలాలు తొక్కుకుంటూనే వెళతామని , భూములు కొనుగోలు చేశామని సమాధాన లిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ గానీ, ప్రజాప్రతినిధులు స్పందించి తమ పంటపొలాలకు నష్టం లేకుండా చూడాలని లైన్ వాకర్లను పంటలు నష్టం లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.


నృత్యాలతో అలరిస్తున్న విద్యార్థినులు

కోలాహలంగా హ్యాపీ సండే

తిరువూరు: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌లు బాలబాలికలకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పలు నృత్య రూపకాలు ప్రదర్శించారు.


బహుమతులు అందిస్తున్న కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్


బురదమయంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు

రాజుపేటలో రహదారులు అధ్వానం

(తిరువూరు)

పట్టణంలోని రాజుపేట 20వ వార్డులో అంతర్గత రహదారులు పూర్తి అధ్వానంగా మారాయి. ఈ ప్రాంతంలోని మండల పరిషత్ పాఠశాలకు వెళ్ళే రోడ్డు పూర్తి బురదమయంగా మారడంతో విద్యార్థులు ఈరోడ్డుపై పాఠశాలకు వెళ్లేందుకు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఇదే ప్రాంతంలో తాగునీరు సరఫరా చేసే పంపు బురద గుంటలో దర్శనమిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతం మరింత అపరిశుభ్రంగా మారింది. రోడ్డు పూర్తి బురద మయంగా మారడంతో ఈ ప్రాంత వాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారులు అభివృద్ధి చేస్తున్న మున్సిపల్ అధికారులు రాజుపేట ప్రాంతంలోని 20వ వార్డులో రోడ్ల అభివృద్ధి పట్ల వివక్షత చూపుతున్నారని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజుపేటలోని ఈ పాఠశాలలో ఎన్నికల సందర్భంలో పోలింగ్ నిర్వహిస్తుంటారు. మునిసిపల్ అధికారులు స్పందించి ఈప్రాంతంలో అంతర్గత రహదారులు అభివృద్ధి చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.


మురుగు గుంటలో తాగునీటి పంపు

భక్తి పాటల రికార్డింగ్

తిరువూరు: స్థానిక బైపాస్‌రోడ్డులోని ఒక ప్రైవేటు కాలేజీలో ఆదివారం భక్తిపాటల రికార్డింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కళాకారులు ఎస్.ఎన్.బి.చారి, పాతకొట్టు మధుసూదనరెడ్డి(ధర్మరాజు)తేజస్వీ తదితరులు భక్తిగీతాలు ఆలపించగా చోటేబాబు, నాంచారయ్య,సుధాకర్ తదితరుల సంగీత సారధ్యంలో భక్తి పాటలు రికార్డింగ్ చేశారు.

నోట్ పుస్తకాలు అందజేత

తిరువూరు: పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. ఆదివారం ఐడియాస్ స్వచ్ఛందసంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 200 మంది పేద విద్యార్థులకు సంస్థ అధ్యక్షుడు స్వర్గం పుల్లారావు, డా.శ్రీనివాసబహదూర్, మత్తే రామచంద్రరావులు విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో అవ్వారి శౌరి, లక్ష్మి, పర్వతం రామారావు, జమలమ్మ, మధు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో చిన్నారులు

తిరువూరు: వినాయకచవితి పురస్కరించుకొని మట్టి విగ్రహాలు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పలు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న ప్రచారానికి చిన్నారులు స్పందిస్తున్నారు. ఆదివారం జన్మభూమి రోడ్డులో తాళ్ళూరి శివమణి, సింహాద్రి, అనే ఇద్దరు విద్యార్థులు బంకమట్టితో వినాయక ప్రతిమలు తయారు చేశారు. వినాయకచవితి సందర్భంగా తాము ఇంట్లో మట్టి విగ్రహాలు పెట్టి పూజలు చేస్తామని, పర్యావరణ పరిరక్షణలో తాము భాగస్వాములం అవుతామని చిన్నారులు పేర్కొనటం విశేషం.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 22నుంచి

ఎ.కొండూరు: ఈనెల 22 నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఏ.ఎన్.వి నాంచారావు తెలిపారు. ఈనెల 22న ఎస్సీ, మైనార్టీలకు, 23న ఎస్టీలకు, 24న బీసీ, కాపులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఆయా గ్రామాల పరిధిలోని బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీఓ నాంచారావు కోరారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

ఎ.కొండూరు: శ్రావణమాసం ఆదివారంతో ముగియడంతో మండలంలోని పలు గ్రామాలలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండలంలోని రామచంద్రాపురం, కోమటికుంట, కుమ్మరికుంట్ల, రేపూడి, మారేపల్లి గ్రామాలతోపాటు ఇతర గ్రామాలలో శ్రావణమాసం ఆదివారంతో ముగియడంతో ఆఖరిరోజున ముత్యాలమ్మ పర్వదినాన్ని జరుపుకున్నారు. ముత్యాలమ్మ తల్లిదగ్గర కోళ్ళను బలి ఇచ్చారు.


విద్యార్థులకు కరపత్రాలు అందిస్తున్న గంగాధర్, రాంప్రదీప్

సమాజాన్ని సోషల్‌మీడియా చైతన్యపర్చాలి

తిరువూరు: సోషల్ మీడియా సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు వినియోగించాలని సోషల్ మీడియా ఫర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎల్.గంగాధర్ అన్నారు. ఆదివారం స్థానిక నాగార్జున జూనియర్ కాలేజీలో సోషల్‌మీడియా ఫర్ సొసైటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థుల్ని ఆత్మహత్యలకు పురిగొల్పే బ్లూవెల్ గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోరాదని, వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో ఎక్కువగా పొందుపర్చరాదని ఆయన సూచించారు. అనంతరం సోషల్‌మీడియా ఫర్ సొసైటీ ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.రాంప్రదీప్ కాలేజీ ప్రిన్సిపాల్ కె.శేషగిరిరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.